ప్రజాశక్తి

శనివారం 1 జూలై 2023

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

మృత్యు కుహరాలు.. సెజ్ పరిశ్రమలు

కెజిహెచ్‌లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

◆ నిత్యం ప్రమాదాలు ◆ కార్మికుల భద్రత పట్టని యాజమాన్యాలు

◆ చోద్యం చూస్తున్న ప్రభుత్వం

◆ తాజాగా సాహితీ ఫార్మా పేలుడులో ఇద్దరు మృతి, ఐదుగురికి గాయాలు

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి

జిల్లాలోని సెజ్ పరిశ్రమలు మృత్యుకుహరాలుగా మారాయి. తరుచూ ఏదో ఒక పరిశ్రమలో, ఏదో ఒక కారణంతో ప్రమాదం చోటుచేసుకుంటోంది. ఈ ప్రమాదాల్లో కార్మికులు మృతిచెందడం, గాయాలపాలవ్వడం పరిపాటిగా వుంది. తాజాగా శుక్రవారం ఉదయం అచ్యుతాపురం సెజ్‌లోని సాహితీ ఫార్మా యూనిట్-1లో రియాక్టర్ పేలిన ఘటనలో ఇద్దరు కార్మికులు మృతిచెందారు. ఐదుగురికి గాయాలయ్యాయి. వీరిలో నలుగురు పరిస్థితి విషమంగా వుంది. అభిజిత్, సీడ్స్ పరిశ్రమల్లో జరిగిన ప్రమాదాల ఘటనలు మరువక ముందే సాహితీలో ఈ భారీ ప్రమాదం జరిగింది. ప్రమాదాలు జరగకుండా తగిన రక్షణ చర్యలు యాజమాన్యాలు తీసుకోని ఫలితంగా కార్మికులు బలవుతున్నారు. ప్రమాదం జరిగిన కంపెనీల్లో యాజమాన్య లోపాలు, నిర్లక్ష్యం కొట్టిచ్చినట్లు కనబడుతున్నా వారిపై కేసు పెట్టడంలేదు. మరోసారి ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు తీసుకొనేలా చర్యలు వుండడంలేదు. ఇటీవల పరవాడ ఫార్మాలోని లారస్ ల్యాబ్ మూడో యూనిట్, ఆరో బ్లాకులో జరిగిన ప్రమాదంలో ఐదుగురు కార్మికులు మృతిచెందారు. ఇక్కడ మిగతా 2లో..

సాహితీ ఫార్మా ప్రమాదంపై సమగ్ర విచారణ జరపండి

సిపిఎం, సిఐటియు డిమాండ్

అనకాపల్లి : సాహితీ ఫార్మాలో రియాక్టర్ పేలిన ఘటనలో మృతిచెందిన వారి కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం ఇవ్వాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సిపిఎం, సిఐటియు అనకాపల్లి జిల్లా కమిటీలు డిమాండ్ చేశాయి. ఘటనా స్థలాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం, సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.శంకరరావు, జి.కోటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రాము, నాయకులు దేముడునాయుడు, సోమునాయుడు శుక్రవారం మిగతా 2లో..

మాట్లాడుతున్న లోకనాథం

విశాఖలో జరిగిన నిరసన ప్రదర్శనలో రామకృష్ణ, గంగారావు, తదితరులు

విద్యుత్ భారాలపై భగ్గు

వామపక్షాల ఆధ్వర్యంలో ఎక్కడికక్కడ ఆందోళనలు

విద్యుత్ భారాలపై విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో శుక్రవారం పలుచోట్ల ఆందోళనలు జరిగాయి. విశాఖ నగరంలోని సీతమ్మధారలోగల ఎపిఇపిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనకాపల్లి నెహ్రూ చౌక్ జంక్షన్ అంబేద్కర్ విగ్రహం వద్ద తలపెట్టిన నిరసన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం మాట్లాడారు. నర్సీపట్నం, రావికమతం, కశింకోట, కె.కోటపాడు, మునగపాక, పరవాడ, రాంబిల్లి, చోడవరం విద్యుత్ సబ్ స్టేషన్ల వద్ద ఆందోళనలు జరిగాయి. విద్యుత్ భారాలపై ఆందోళనకారులు పెద్ద పెట్టున నినదించారు.

(వార్తలు 8వ పేజీలో)

రైతు బజార్లలో రూ.50కే కిలో టమాటా

▶ వార్త 2లో..

ఫిషింగ్ హార్బర్ ఆధునికీకరణ పేరిట అన్యాయం

▶ వార్త 2లో..

ఇంజినీరింగ్ పబ్లిక్ వర్క్సులో విభాగాలు విలీనం

▶ వార్త 2లో..

జివిఎంసి స్థాయీ సంఘంలో..

అన్ని అంశాలూ ఆమోదం

వివరాలు వెల్లడిస్తున్న హరి వెంకట కుమారి

ప్రజాశక్తి - **ఎంవిపి.కాలనీ :** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సమావేశం శుక్రవారం స్టాండింగ్ కమిటీ ఛైర్‌పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి అధ్యక్షతన జివిఎంసి స్థాయీ సంఘం సమావేశ మందిరంలో జరిగింది. అజెండాలో 28 అంశాలు, 1 టేబుల్ అంశం వెరసి 29 అంశాలు పొందుపరచగా అన్నీ ఆమోదం పొందాయి. ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి రూ.516.54 లక్షల పనులకు ఆమోదం తెలిపారు. ప్రజా ఆరోగ్య విభాగం, రెవెన్యూ విభాగం, యుసిడి విభాగాలకు సంబంధించిన పనులకూ ఆమోదం లభించింది. ఈ సమావేశంలో స్థాయీ సంఘం సభ్యులతో పాటు ఎగ్జామినర్ అఫ్ అకౌంట్స్ వాసుదేవ రెడ్డి, డిసి (రెవెన్యూ) ఫణిరాం, సిఎంఒహెచ్ డాక్టర్ నరేష్ కుమార్, కార్యదర్శి నల్లనయ్య, జోనల్ కమిషనర్లు విజయలక్ష్మి, శివప్రసాద్, ఆర్‌జివి కృష్ణ, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు ఎ.శ్రీనివాసరావు, ఎం.శ్రీనివాసరావు, రమణమూర్తి, మత్స్య రాజు తదితరులు పాల్గొన్నారు.

భూ కబ్జాలు రికార్డు అవుతున్నాయా ?

గెడ్డ కబ్జా ప్రదేశాల్లో రాత్రి వేళల్లో పనులు - ప్రభుత్వ భూములు, గెడ్డలపై నివేదికలకు చెల్లుచీటి ! నోటిమాటలతో సరిపెడుతున్న రెవెన్యూ

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

ఒక ప్రాంతంలో ప్రభుత్వ భూమి, గెడ్డ, చెరువు కబ్జాకు గురైతే వాటిపై తగిన నివేదికలు, రికార్డుల్లో వివరాలను పొందుపరచడంలో జివిఎంసి, రెవెన్యూ విఫలమవుతున్నాయి. ఫలితంగా ఎండాడ, సాగర్‌నగర్ ప్రాంతాల్లో గతంలో కబ్జా చేసిన వారే మళ్లీ మళ్లీ కబ్జాలకు పాల్పడుతూ షాపింగ్ కాంప్లెక్స్‌లు, వాణిజ్య సముదాయాలను నిర్మాణం చేస్తూ ముందుకెళ్తున్నారు. గతంలో వీటిపై ఫిర్యాదులు అందినప్పుడు మాత్రమే రెవెన్యూ అధికారులు పర్యటనలు చేశారు. ప్రభుత్వ భూమి, గెడ్డ, ప్రజోపయోగ స్థలాలు కబ్జా జరిగినట్లు వీరి సర్వేలో తేలినా రికార్డుల్లో పొందుపరచకుండా తాత్సారం చేశారు.. నేటికీ చేస్తున్నారు. కేవలం నోటిమాటలతో పై అధికారులకు సమాచారం ఇచ్చి రియల్టర్లను బుజ్జగిస్తూ పబ్బం గడుపుకుంటున్నారు. ఫలితంగా ఒక ఏడాది, రెండేళ్ల తర్వాత మరళా అదే రియల్టర్లు అవే భూములపై ముందుకెళుతూ భూ కబ్జాలకు పాల్పడుతున్నారు. సాగర్‌నగర్‌లోని 61 సర్వే నెంబరులో సుమారు 67 సెంట్ల గెడ్డను కబ్జా చేసి కొంత తానుకొనుక్కున్న భూమిని కలుపుకుని ఓ వ్యక్తి పూర్తిగా పెన్సింగ్ వేసేశాడు. గెడ్డను కప్పేసిన విషయం చుట్టుపక్కల అందరికీ తెలియడంతో ఇటీవల కాలంలో పగలు కాకుండా రాత్రివేళల్లో ప్రొక్లెయిన్‌లతో పనులు ఇక్కడ చేపడుతున్నారు. తాజాగా మధురవాడ జివిఎంసి జోనల్, రెవెన్యూ సర్వేలో కూడా ఈ విషయాలు వెల్లడయ్యాయి.

గెడ్డ స్థలంలో సాగుతున్న పనులు

సముద్రంలోకి వెళ్లే వ్యర్థాలకు దారి మూసేశారు ?

జేమ్స్ స్కూల్ పక్క నుంచి సముద్రంలోకి పోయే వ్యర్థాల గెడ్డపైనే ఈ పెన్సింగ్ అంతా మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

మృత్యు కుహరాలు.. సెజ్ పరిశ్రమలు

ఔషధ పౌడర్ శుద్ధికి ఉపయోగించే టోలిన్ లీకై స్థిర విద్యుత్ ఉత్పత్తి జరగడంతో వ్యాపించిన మంటల్లో కార్మికులు మరణించారు. పైపులైన్ నిర్వహణ సక్రమంగా లేదని ప్రమాదంపై పరిశ్రమల శాఖ అధికారులు నిర్వహించిన విచారణలో గుర్తించారు. అచ్యుతాపురం సెజ్‌లోని జిఎంఎఫ్‌సి ల్యాబ్‌లో రియాక్టర్ పేలిన ఘటనలో ఒకరు మృతిచెందారు. నలుగురు గాయపడ్డారు. హెచ్‌డిపిఇ పైప్‌లైన్ ద్వారా మిథనాల్‌ను రియాక్టర్‌లోకి పంపిస్తున్నప్పుడు ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు గుర్తించారు. గతంలో నక్కపల్లి హెటిరో డ్రగ్స్‌లో రియాక్టర్ పేలి ఒకరు చనిపోగా, నలుగురు గాయపడ్డారు. ఫార్మాసిటీలోని సాయినార్ కంపెనీలో జరిగిన ప్రమాదంలో ముగ్గురు కార్మికులు మృతిచెందారు. స్మైల్ ఎక్స్ కంపెనీలో ఇద్దరు కార్మికులు మృతిచెందగా, ఒకరు గాయపడ్డారు. బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీలో సీడ్స్ కంపెనీలో 2022 జూన్ 3న, ఆగస్టు 2న విష వాయువులు లీకైన ఘటనలో 539 మంది అస్వస్థతకు గురై ఆస్పత్రి పాలయ్యారు. ఫార్మా, ఇతర కంపెనీల్లో ప్రమాదాల నియంత్రణకు చర్యలు చేపట్టకపోవడంలో అవి అలానే కొనసాగుతున్నాయి. కార్మికుల భద్రత, రక్షణ చర్యలు తీసుకోవడంలో యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. పరిశ్రమల శాఖ తనిఖీల్లో ఈ లోపాలు బయటపడుతున్నా సరిచేయలేకపోవడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. పరిశ్రమల్లో సేఫ్టీ ఆడిట్ నిర్వహించి లోపాలను సరిచేయనంతకాలం ఈ ప్రమాదాలకు ముగింపు వుండేలాలేదు. కార్మికుల ప్రాణాలపై శ్రద్ధ తీసుకొని భద్రతకు యాజమాన్యాలు ప్రాధాన్యత ఇవ్వాలి.

సాహితీ ఫార్మా ప్రమాదంపై సమగ్ర విచారణ జరపండి

సందర్శించారు. ఈ సందర్భంగా లోకనాథం, కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. శుక్రవారం సాహితీ పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో కార్మికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పరుగులు తీశారన్నారు. ఉదయం 11.30 గంటలకు రియాక్టర్ పేలితే సాయంత్రం 5 గంటలైనా మంటలు అదుపులోకి రాకపోవడంతో చుట్టుపక్కల ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారన్నారు. ఈ ఘటనకు సంబంధించిన విషయాలను కంపెనీ యాజమాన్యం గోప్యంగా ఉంచిందని, షిఫ్టులో ఎంత మంది కార్మికులు పనిచేస్తున్నారన్న వివరాలనూ సరిగా వెల్లడించలేదని అన్నారు. అచ్యుతాపురం, పరవాడ సెజ్‌ల్లో తరుచూ ఫార్మా కంపెనీల్లో ప్రమాదాలు జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం వాటిని నివారించే చర్యలు చేపట్టకపోవడం దుర్మార్గమన్నారు. ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాల్సిన ప్రభుత్వ యంత్రాంగం యాజమాన్యాలతో కుమ్మక్కై నిమ్మకు నీరెత్తున్నట్లు వ్యవహరిస్తోందన్నారు. ప్రభుత్వాలు ప్రైవేట్ కంపెనీలకు ఇబ్బడి ముబ్బడిగా రాయితీలు ఇచ్చి యాజమాన్యాలను ప్రోత్సహిస్తున్నాయి తప్ప పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల భద్రతా విషయాలను పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. ఫార్మా కంపెనీల్లో ప్రమాదాలు జరినప్పుడు మంత్రులు హడావుడి చేసి చేతులు దులుపుకుంటున్నారు తప్ప శాశ్వత నివారణా చర్యలు చేపట్టడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్, కాలుష్య నియంత్రణ మండలి, లేబర్ డిపార్టుమెంట్‌లు పూర్తిగా నిర్వీర్యమయ్యాయన్నారు. భద్రతా ప్రమాణాలపై పర్యవేక్షణ కొరవడిందని తెలిపారు. కార్మిక చట్టాలను అమలు చేయకుండా కంపెనీ యజమానులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొమ్ముకాస్తున్నాయని అన్నారు. యాజమాన్యాలు లాభాలపై చూపిన దృష్టి కార్మికుల భద్రతపై చూపడం లేదని అన్నారు.

భూ కబ్జాలు రికార్డు అవుతున్నాయా ?

ఉంది. ఈ గెడ్డ ప్రయాణం చేసే 58 నుంచి 63 సర్వే నెంబర్లు, అలాగే 122, 124 సర్వే నెంబర్లలోగల భూమి అంతా ప్రభుత్వ భూమే. జివిఎంసి ఆధీనంలో ఉండాల్సినదంతా జివిఎంసి, రెవెన్యూ సకాలంలో స్పందించి రికార్డుల్లో పొందుపరచనందున కబ్జాదారుల ఇష్టారాజ్యంగా మారిపోయింది. ఈ కబ్జాతో సముద్రంలోకి వెళ్లాల్సిన వ్యర్థ జలాల దారిని మూసేసినట్టయింది. ఎకో-వైజాగ్, పర్యావరణ హిత విశాఖ అంటూ జివిఎంసి అధికారులు నిత్యం మాటలు వల్లెవేయడం మినహాయిస్తే ఆచరణలో నగరం నడిబొడ్డున జరుగుతున్న కబ్జాలపై సరైన చర్యలు తీసుకోవడం లేదు. రెవెన్యూ, సర్వేయర్లను భూ కబ్జాలు పలుమార్లు జరుగుతున్న విషయంపై 'ప్రజాశక్తి' ప్రశ్నించగా గతంలో సర్వేయరు, ఆర్ఐ వేరు, తాము వేరు అంటూ సర్వే సరిపెడుతున్నారు. రుషికొండలో వైసిపి నాయకుడు చెన్నా దాసు భూ కబ్జాలకు ఆకాశమే హద్దుగా మారింది. రూ.వందల కోట్ల విలువైన భూములన్నీ గుప్పెట పెట్టుకున్నాడు. రెవెన్యూ డివిజనల్ అధికారులు చోద్యం చూస్తూ చర్యలకు ఎగనామం పెట్టారు.

రెవెన్యూలో అధికారి మారితే అంతే...

నివేదికలు, రికార్డుల్లో ఒక్కసారి నమోదైతే ఏ అధికారి, సిబ్బంది మండల రెవెన్యూ కార్యాలయానికి వచ్చినా, ఇక్కడ నుంచి వెళ్లినా ఆ రికార్డులను చూసి కార్యాచరణలోకి దిగేందుకు ఆస్కారముంటుంది. కానీ అలా చేయకుండా ఫిర్యాదులు వచ్చినప్పుడు క్షేత్రస్థాయిలోకి వచ్చి సర్వేలు చేసి రికార్డుల్లో కాకుండా ఆ భూమి వివరాలపై అది ప్రభుత్వానిదేనంటూ నోటిమాటలతో తేల్చేసి అక్కడికి వదిలేస్తున్నారు. కానీ కబ్జాదారులు ముందడుగు వేయకుండా శాశ్వత చర్యలు తీసుకునేలాగ రికార్డుల్లో ఉంటే కొత్తగా ఏ అధికారి వచ్చినా ఆ నివేదికల ప్రకారం యాక్షన్ తీసుకునే అవకాశం ఉంటుంది. అలాంటి ప్రక్రియ రెవెన్యూ, జివిఎంసి సిబ్బంది చేయడం లేదు. ఎండాడలోని సర్వే నెంబరు 1లో అనేక ఆక్రమణలు కొనసాగుతూనే ఉన్నాయి. సర్వే నెంబరు 95లో మరో ఆక్రమణకు కొంతమంది తెరతీశారు. ఇక్కడ రోడ్డు మీద స్థలమే తాజాగా కబ్జాకు గురౌతోంది. హయగ్రీవా కొండ కూడా దీని పక్కనే ఉంది. ఈ హయగ్రీవా ప్రాజెక్టు పూర్తయి 80 అడుగుల రహదారి వస్తే ఈ కబ్జాకోర్ల పంటపండినట్టే. రెవెన్యూ, జివిఎంసి ఇప్పటికైనా మీనమేషాలు లెక్కించడం మానేసి ప్రజా ఆస్తులను కాపాడాలంటూ ఎండాడ, సాగర్‌నగర్‌లో ప్రజలు కోరుతున్నారు.

ఫిషింగ్ హార్బర్ ఆధునికీకరణ పేరిట అన్యాయం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఫిషింగ్ హార్బర్ ఆధునికీకరణ పేరుతో మత్యకారులను ఇబ్బంది పెట్టే విధంగా వ్యవహరిస్తూ పోర్ట్ అథారిటీ మత్స్యకారులకు అన్యాయం చేస్తున్నా మత్స్య శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు, ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ స్పందించకపోవడం శోచనీయమని మత్స్యకారుల సంఘం నాయకులు అన్నారు. వైశాఖి డాల్ఫిన్ బోట్ ఆపరేటర్స్ అసోసియేషన్, ఎపి మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఫిషింగ్ హార్బర్‌లోని యూనియన్ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోటు బెర్త్ ఫీజులు పూర్తిగా చెల్లిస్తేనే బోటు లైసెన్స్‌ను రెన్యువల్ చేస్తామని విశాఖ పోర్టు అథారిటీ, మత్స్య శాఖ చెప్పడం అన్యాయమన్నారు. రొయ్యల రేట్లు గత ఏడాది రూ.500 ఉంటే, నేడు రూ.380 నుంచి రూ.350కే రొయ్యల కంపెనీలు కొనడం అన్యాయమని మండిపడ్డారు. మత్స్యకారులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల తీవ్ర వివక్షకు గురవుతున్నారని వాపోయారు. బోటు బెర్త్ ఫీజు రూ.200 ఉండేదని, ఈ ప్రభుత్వం వచ్చాక ఒక బోటు బెర్త్ ఫీజు రూ.650కు పెంచిందని తెలిపారు. దీనికి జిఎస్‌టి, సర్వీసు ట్యాక్సు అదనమన్నారు. ఆక్వా కల్చర్, చెరువుల రొయ్యిలు రేట్లు తగ్గిస్తే, ఆగమేఘాల మీద మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు రొయ్యిల కంపెనీలతో సంప్రదింపులు జరిపి గిట్టుబాటు ధర కల్పించారని గుర్తు చేశారు. మరి ఫిషింగ్ హార్బర్‌లో దొరికిన రొయ్యిలకు ఎందుకు గిట్టుబాటు ధర కల్పించడం లేదో చెప్పాలన్నారు. ఫిషింగ్ హార్బర్ ఆధునికీకరణ పనుల విషయంపై కలెక్టర్ జాయింట్ కలెక్టర్, ఆర్‌డిఒ, మత్స్యశాఖ అధికారులతో పలు పర్యాయాలు చర్చలు జరిపి అనేక హామీలు ఇచ్చారని, అందులో ఏ ఒక్క హామీ కూడా నెరవేరలేదని అన్నారు. తక్షణమే ప్రభుత్వం సమస్యలను పరిష్కరించాలని, లేకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్రి చంద్రశేఖర్, వైశాఖి డాల్ఫిన్ బోట్ అవరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతపల్లి వీర్రాజు, వైస్ ప్రెసిడెంట్ ధోని నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

'పోలవరం పోరుకేక'కు విరాళాల సేకరణ

ప్రజాశక్తి - కలెక్టరేట్ : పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 20 నుంచి సాగుతున్న పోలవరం పోరుకేక మహా పాదయాత్రకు సిఐటియు జగదాంబ జోన్ కమిటీ ఆధ్వర్యంలో కెవిపి.చంద్రమౌళి నేతృత్వాన కెజిహెచ్ సూపరింటెండెంట్ ఆఫీస్ వద్ద శుక్రవారం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలవరం నిర్వాసితులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సిఐటియు సీనియర్ నాయకులు ఎం.సుబ్బారావు మాట్లాడుతూ మానవతా దృక్పథంతో, సోదరభావంతో మెలిగి విరాళాలు అందించడంతో పాటు పోలవరం నిర్వాసితులు చేస్తున్న పోరాటానికి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు అప్పలరాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కె.నరసింగరావు, యువజన సంఘం నాయకులు సంతోష్, హోటల్ కార్మిక సంఘం నాయకులు రామారావు, తదితరులు పాల్గొన్నారు. రూ.3700 విరాళంగా వచ్చింది.

విరాళాలు సేకరిస్తున్న నాయకులు

జర్నలిస్టు తులసికి రక్షణ కల్పించాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : 15 సంవత్సరాలుగా మీడియాలో పనిచేస్తూ ఎన్నో అవార్డులు పొందిన జర్నలిస్టు తులసి చందుపై బెదిరింపులు ఆపాలని, ఆమెకు రక్షణ కల్పించాలని భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షులు టి.శ్రీరామమూర్తి, జిల్లా అధ్యక్షులు వై.నూకరాజు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఆమెపై ఆర్ఎస్ఎస్, అల్లరి మూకలు చేస్తున్న ట్రోలింగ్ దాడులను ఖండించారు.

ఎపికి ప్రత్యేక హోదా ఇవ్వాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ : రాష్ట్ర విభజన సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలని ఆమ్‌ఆద్మీ పార్టీ రాష్ట్ర మహిళా కన్వీనర్ డాక్టర్ శీతల్ మదన్ డిమాండ్ చేశారు. శుక్రవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ఆ పార్టీ ఆధ్వర్యాన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విభజన హామీలన్నింటినీ నెరవేర్చాలన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయకుండా చూడాలని కోరారు.

ఇంజినీరింగ్ పబ్లిక్ వర్క్సులో కొన్ని విభాగాలు విలీనం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : జివిఎంసి ఇంజినీరింగ్ పబ్లిక్ వర్క్సులో కొన్ని విభాగాలను విలీనం చేస్తున్నట్లు జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విఎంఆర్‌డిఎ చిల్డ్రన్ ఎరీనా థియేటర్‌లో వార్డు సచివాలయ ఎమినిటీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జివిఎంసి ఇంజినీరింగ్ పబ్లిక్ వర్క్సులో జివిఎంసి విద్యుత్తు, మొక్కల విభాగం, గ్రీనరీ జంక్షన్ల అభివృద్ధి మొదలైనవి విలీనం చేసి ఆ బాధ్యతలను ఆయా సచివాలయ పరిధిలోని ఎమినిటీ కార్యదర్శులకు అప్పజెబుతున్నట్టు తెలిపారు. వార్డు సచివాలయ పరిధిలోని ఇమ్యూనిటీ కార్యదర్శులు ఇకపై ఆయా వార్డులోని రోడ్లు, వీధి దీపాల నిర్వహణ, మొక్కల సంరక్షణ, జంక్షన్ల అభివృద్ధి లాంటి విధులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రస్తుతం వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఆయా వార్డుల పరిధిలోని ప్రధాన గెడ్డలలోని వ్యర్థాల తొలగింపు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. వర్షపు నీటి నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాలు ముంపుకు గురి కాకుండా చూడాల్సిన బాధ్యత కార్యదర్శులదేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఇంజినీరు రవి కృష్ణంరాజు,

రైతు బజార్లలో రూ.50కే కిలో టమాటా

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఒకేసారి టమాటా ధర విపరీతంగా పెరగడం, కిలో రూ.100కు చేరడంతో పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నగరంలోని ఎంవిపి.కాలనీ, సీతమ్మధార, గోపాలపట్నం, కంచరపాలెం, పెందుర్తి, పెదవాల్తేరు, నరసింహానగర్, మర్రిపాలెం రైతు బజార్లలో సోమవారం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ రాయితీపై టమాటాలను కిలో రూ.50 చొప్పున వినియోగదారులకు అమ్మకాలు జరుపనున్నట్లు జాయింట్ కలెక్టర్ కె.విశ్వనాథన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మనిషికి ఒక్క కిలో టమాటా మాత్రమే ఇస్తారని, వినియోగదారులు తప్పకుండా ఆధార్ లేదా రేషన్ కార్డు కాఫీని కౌంటర్‌లో చూపించాలని పేర్కొన్నారు.

యూనిఫామ్ సివిల్ కోడ్ రాజ్యాంగ విరుద్ధం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : యూనిఫాం సివిల్ కోడ్ విషయంలో కేంద్ర ప్రభుత్వం తొందరపాటు పడుతోందని, ఇది రాజ్యాంగ విరుద్ధమని ముస్లింల జెఎసి నేత డాక్టర్ ఎస్.రెహమాన్ అన్నారు. విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఉత్తరాంధ్ర ముస్లింల సంక్షేమ సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జెఎసి సభ్యులు షేక్ బాజ్జీ, ఇబ్రహీం, ఎండి షరీఫ్, హైదర్ అలీ సింకా, రహమతుల్ల బేగ్, ఎస్‌కె.సలీం వల్లి పాల్గొన్నారు.

BEFORE THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
E.P.160/2019 in O.S 259/2018

Between:
Munakala Srinivas ...D.Hr
And
Pilaka Suryaveni Bhai & others ...J.Drs

AUCTION NOTICE

it is submitted that the D.Hr filed the E.P.No.160/2019 against the J.Drs 1 to 3 for recovery of decretal amount in O.S 259/2018 on file of the principal Senior Civil Judge at Visakhapatnam. The Honourable Court was directed to publish the Schedule mentioned property i.e.,the property is sought for sale in a public auction i.e., R.C.C slabbed building measuring an extent of 87.81 Sq yds. Or 73.41 Mts, bearing D.No.53-3-13, Assessment No.45302 covered by survey No.57 Situated at Dallivari Street Maddilapalem Village, Greater Visakha Municipal Corporation and bound by as follows :

East : R.C.C Slabbed house of Dalli Lakshmana.
West : Common Passage.
North : Tiled house of Dalli Bhulokha Reddy.
South : Tiled house of Gudla Sanyasi Reddy.

DHR Value is Rs 10,00,000/- (Ten Lakhs Rupees only) ameen value Rupees Proclaim and sell in publication on prajasakthi Telugu daily news paper next hearing date on 06.07.2023.

BERI THATHARAO
Advocate
D.No.HIG-11-113, Sagar Nagar ward No-8, Visakhapatnam-45, **Cell : 9059340430**

అటకెక్కిన 'అవంతి' హామీలు

- నాలుగేళ్లలో అమలు చేసినవి నామమాత్రం
- మాటల్లో తప్ప, చేతల్లో చేసి చూపని ముత్తంశెట్టి
- ఎమ్మెల్యే తీరుపై నియోజకవర్గ వాసుల రుసరుసలు

శాశ్వతంగా మూతబడిన చిట్టివలస జ్యూట్ మిల్లు

ప్రజాశక్తి -భీమునిపట్నం : సార్వత్రిక ఎన్నికలు మరికొద్దిరోజుల్లో జరగనుండగా, గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో అనేకంస్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అమలు చేయకపోవడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. అప్పటికే ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి హామీనివ్వడంతో అందరూ నమ్మేశారని, గెలిచాక మంత్రి పదవి కూడా దక్కడంతో అన్నీ అమలౌతాయని ఆనందపడ్డా, ముత్తంశెట్టి మాట నిలబెట్టుకోకపోవడంపై మండిపడుతున్నారు.

తెరుచుకోని చిట్టివలస జ్యూట్ మిల్లు

ఎన్నికల్లో విజయం సాధిస్తే చిట్టివలస జ్యూట్‌మిల్లును తెరిపిస్తానని ముత్తంశెట్టి హామీనివ్వడంతో, కార్మికులు, వారి కుటుంబాలు నమ్మి గంపగుత్తగా వైసిపికి ఓట్లేసి అవంతిని గెలిపించారు. ఆరువేలమంది కార్మికులు ప్రత్యక్షంగా, కొన్ని వేలకుటుంబాలు పరోక్షంగా ఉపాధి పొందుతున్న చారిత్రక చిట్టివలస జ్యూట్‌మిల్లును నాలుగేళ్లదాటినా తెరిపించడం మాట అటుంచితే సెటిల్మెంట్‌కు మొగ్గు చూపారని కార్మికులు ఆవేదన చెందుతున్నారు.

అటకెక్కిన ఆర్‌టిసి బస్సు కాంప్లెక్స్ హామీ..

తగరపువల స పట్టణంలో ఆర్టీసి బస్సు కాంప్లెక్స్, బస్ డిపో హామీ అటకెక్కిందనే చెప్పాలి. ఇక్కడ బస్ కాంప్లెక్స్ ఎంత అవసరమో తెలిసినా, నాలుగేళ్లదాటినా ఒక్కడుగైనా ముందుకు పడలేదు.అలాగే తగరపువలస, ఆనందపురంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఏర్పాటు చేస్తామన్న హామీ నేర వేరలేదుఆనందపురంలో స్థలం కేటాయించినా పనులు ప్రారంభం కాలేదు.

మాటల్లోనే పర్యాటకాభివృద్ధి

సహజ సిద్ధమైన వనరులు మెండుగా ఉన్న భీమిలిలో పర్యాటక అభివృద్ధి ఒక్కడుగు కూడా ముందుకు పడిన పాపాన పోలేదు. మూడేళ్లపాటు ఆ శాఖ మంత్రిగా పదవి వెలగబెట్టిన ముత్తంశెట్టి, భీమిలికి చేసిందేమీ లేదని స్థానికులు, పర్యాటకులు పెదవివిరుస్తున్నారు. చిల్లపేట పెద్దచెరువును, హైదరాబాద్ టాంక్‌బండ్ తరహాలో అభివద్ధి చేస్తామన్న హామీ గడప దాటలేదు. భీమిలి సాగరతీరం, అక్కడి పార్కులు, చారిత్రక డచ్ సమాధులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడేలా ఉన్నాయి.

ఇతర మండలాల్లోనూ ఇదే పరిస్థితి

భీమిలితోపాటు ఆనందపురం, పద్మనాభం మండలాల్లోనూ ముత్తంశెట్టి ఇచ్చిన హామీలు అలాగే ఉన్నాయి. ఆనందపురం మండలంలో కుసులవాడ, జగ్గమ్మ గెడ్డ రిజర్వాయర్ నిర్మాణ పనులు ఒక్కడుగు కూడా ముందుకు కదలలేదు. పద్మనాభం మండలంలో అల్లూరి జన్మస్థలం పాండ్రంగిలో అసంపూర్తి అల్లూరి పార్కు అలానే ఉంది. పాండ్రంగి వంతెన నిర్మాణం జరగలేదు. అనంత పద్మనాభస్వామి ఆలయానికి కొండపై ఘాట్‌రోడ్డు నిర్మాణం ఊసేలేదు. ఈ మండలంలో పలురోడ్డు నిర్మాణ పనులు పూర్తిస్థాయిలో జరగలేదు.

పంచగ్రామాల సమస్య అలానే ఉంది

సింహాచలం పంచ గ్రామాలు అడవివరం, వేపగుంట, చీమలాపల్లి, పురుషోత్తపురం, వెంకటాపురం భూసమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందాన ఉంది. బిఆర్‌టిఎస్ నిర్మాణం ఇపుడే ప్రారంభమైనా నిర్వాసితుల పరిహారం సమస్య పరిష్కారం కాలేదు. మధురవాడలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, 30పడకల ఆసుపత్రి హామీలన్నీ అమలుకు నోచుకోని జాబితాలో ఉన్నాయి.

పర్యాటకంగా అభివృద్ధి చేస్తామన్న చిల్లపేట పెద్ద చెరువు

ఆర్‌టిసి కాంప్లెక్స్‌కు కేటాయించిన స్థలం

పర్యావరణ హితంగా గిరి ప్రదక్షిణ

ప్రజాశక్తి- సీతమ్మధార : పర్యావరణ హితంగా సింహాద్రి అప్పన్న గిరి ప్రదక్షణను విజయవంతం చేద్దామని జివిఎంసి సిఎంహెచ్ఒ డాక్టర్ ఇఎన్‌వి నరేష్‌కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం సీతమ్మధార ప్రధాన రహదారిలో కూడలి వద్ద జివిఎంసి గ్రీన్ వాలంటీర్స్, సిఫా, గ్రీన్ క్లైమేట్ టీమ్, గ్రీన్ అంబాసిడర్స్, టెక్ మహీంద్రా స్మార్ట్ అకాడమీ, టెక్ మహీంద్రా ఫౌండేషన్ సంస్థల ప్రతినిధులు దాదాపు 500 మందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గిరిప్రదక్షణలో పాల్గొన్న భక్తులంతా సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వినయోగించవద్దన్నారు, ఆహారపదార్థాలను, ప్రసాదాలను రోడ్డుపైనా, పక్కలే పడవేయొద్దని సూచించారు.

విశాఖ ఎన్‌జిఒ ఫోరం అధ్యక్షురాలు డాక్టర్ శశిప్రభ మాట్లాడుతూ గిరిప్రదక్షణ పర్యావరణ హితంగా జరుపుకునేలా పలు విద్యాసంస్థల్లోని విద్యార్థులు భక్తులను చైతన్యవంతం చేయాలన్నారు.కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ సంస్థ కార్యదర్శి జెవి రత్నంపాల్గొన్నారు. ఏకో వైజాగ్, మిషన్ గ్రీన్, ఒక్కసారి వాడి వదిలేసే ప్లాస్టిక్ వాడొద్దు, ఆహార పదార్థాలు, దైవ ప్రసాదాలు రహదారి మీద వేయొద్దు, హరిత విశాఖ అందరి లక్ష్యం తదితర నినాదాలతో కూడిన ప్లకార్డులతో ప్రదర్శన, ర్యాలీ నిర్వహించారు.

న్యాయం చేయాలని వినతి

ప్రజాశక్తి-పద్మనాభం : దాదాపు ఏడు దశాబ్దాలుగా తమ సాగు, ఆధీనంలో ఉన్న భూమిని బలవంతంగా లాక్కొన్న వ్యక్తిపై తగు చర్యలు చేపట్టి తమకు న్యాయం చేయాలని మండలంలోని బర్లపేట గ్రామానికి చెందిన కొంతమంది రైతులు శుక్రవారం తహశీల్దార్ తాశీల్దార్ తోట శ్రీవల్లీకి ఫిర్యాదు చేశారు. మండలంలోని పాండ్రంగి పంచాయతీలో బర్లపేటలో సర్వే నెంబర్లు 42/1, 42/2లో దాదాపు పదెకరాల భూమిని సాగుచేస్తూ పూర్వీకుల నుంచి జీవనం సాగిస్తున్నామని, 1990వరకు రైతుల పేరిట ఉన్న భూమిని వేరే వ్యక్తి ప్రభుత్వం తనకు కేటాయించిందంటూ బలవంతంగా లాక్కొన్నాడన్నారు. పోలీసుల సాయంతో సాగులో ఉన్న రైతులను బలంగా ఖాళీ చేయించారన్నారు. దీనిపై పరిశీలన జరిపి, తమకు న్యాయం చేయాలని రైతులు బి శ్రీను,బి వెంటసతీష్. పి.రామకృష్ణ, బి.రాజు వేడుకున్నారు.

అనధికార నిర్మాణంపై చర్యలకు వినతి

ప్రజాశక్తి-పెందుర్తి : 97వ వార్డు చిన ముసిడివాడ మెయిన్ రోడ్డుకు ఆనుకొని సర్వే నంబర్123/4, 5లో రెండు రోజులుగా చేపడుతున్నఅనధికార నిర్మాణంపై చర్యలు చేపట్టాలని టిడిపి నేత గల్లా వెంకటరమణ కోరారు. ఈ మేరకు జివిఎంసి సిటీ ప్లానర్‌కు ఫిర్యాదు చేశారు. సమాచార హక్కు చట్టం ద్వారా ఈ అనధికార భవన నిర్మాణంపై సమాచారం కోరగా, ప్లాను ఇవ్వలేదని అధికారులు తెలిపారని, అంతేకాక భవనం వెనుక గెడ్డ కూడా ఉందన్నారు. కోట్లు విలువచేసే ప్రభుత్వ భూమిలో చేపడుతున్న అనధికార నిర్మాణంపై సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని వెంకటరమణ ఫిర్యాదులో కోరారు

సామూహిక సీమంతాలు

ప్రజాశక్తి- సీతమ్మధార : జివిఎంసి 36వ వార్డు సున్నపువీధి డౌన్, వినాయకగుడిలో దక్షిణ నియోజకవర్గ వైసిపి నేత సీతంరాజు సుధాకర్ సహకారంతో, 36వ వార్డు వైసిపి నేత అలమండ విజయ్ ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. 135 మంది గర్భిణులకు పసుపు, కుంకుమతోపాటు గాజులు, చీర, స్వీట్స్, పండ్లు, హార్లిక్స్ పాకెట్స్ అందించారు. వైసిపి నేతలు మాజీ కార్పొరేటర్ కొప్పులవెంకట్రావు, బొడ్డేటి కిరణ్, కొప్పుల భాస్కరరావు , ఓడూరు శ్రీను, వార్డ్ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ జమీల్, శత్రువు మదీనా, మాధవ్, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, వైసిపి నేతలు పాల్గొన్నారు.

నేడు రైతులకు శిక్షణ

ప్రజాశక్తి -భీమునిపట్నం : పద్మనాభం మండలం వైయస్ఆర్ క్రాంతిపథం కార్యాలయంలో భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల రైతులకు పలు వ్యవసాయ సంబంధిత అంశాలపై శనివారం శిక్షణ ఇవ్వనున్నట్లు వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బొడ్డేపల్లి విజయప్రసాద్ శుక్రవారం తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు అనుసరించి వ్యవసాయ విధానం, మెలకువలను రైతులకు వివరిస్తారన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని రైతులను కోరారు

శాకాంబరిగా దుర్గాలమ్మ

ప్రజాశక్తి -పిఎం పాలెం: చంద్రంపాలెం జాతర గట్టుపై ఉన్న దుర్గాలమ్మ ఆలయంలో అమ్మవారిని శుక్రవారం పలు రకాల కూరగాయలు, ఆకుకూరలతో శాకాంబరీదేవిగా ఆలయ అర్చకులు పట్నాల సుబ్బారావుశర్మ, హరిప్రసాద్ శర్మ, మూర్తిశర్మ, హరిచరణ్, హరిస్వామి అలంకరించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఆషాడం సారెను ఆలయ కమిటీ సభ్యులు, చంద్రంపాలెం గ్రామ పెద్దలు, గ్రామస్తులు, భక్తులు సమర్పించారు. శాకాంబరీ దేవి అవతారంలో ఉన్న అమ్మవారికి పలు రకాల కూరగాయలతో చేసిన కదంబం ప్రసాదం సమర్పించి తర్వాత భక్తులకు పంపిణీ చేశారు. పిఎం పాలెం సిఐ వై.రామకృష్ణ అమ్మవారిని దర్శించుకున్నారు.కార్యక్రమంలో జక్కం శ్రీధర్, మాలతి దంపతులు, సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు పిళ్లా కష్ణమూర్తి పాత్రుడు, ఆలయ కమిటీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు, ఉపాధ్యక్షులు పివిజి.అప్పారావు, సెక్రటరీ నాగోతి తాతారావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు, ఉప కోశాధికారి దుక్క వరం, ఆర్గనైజింగ్ సెక్రటరీ పీస రమణ పాల్గొన్నారు.

ఆదిశక్తి మానస దేవికి పూజలు

పెందుర్తి : నాలుగు వారాలుగా వివిధ అలంకారాలతో దర్శమిస్తున్న 92వ వార్డు పద్మనగర్ శివారు కొండపై వెలసి ఆదిశక్తి మానసదేవి శుక్రవారం శాకంబరిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుంచి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి పసుపు, కుంకుమలతో పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారనిఆలయ కమిటీ సభ్యురాలు నాగమణి తెలిపారు

ఆర్‌ఆర్‌ఆర్ సెంటరు ఏర్పాటు

ప్రజాశక్తి -గాజువాక.: గాజువాక జోన్, 72వ వార్డు ఈ సేవా కంద్రంలో రెడ్యూస్, రీసైకిల్, రీయూజ్ (ఆర్‌ఆర్‌ఆర్) సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు జెడ్‌సి ఈసేవా కేంద్రాన్ని పరిశీలించారు. ఇంట్లో పాడైపోయిన పరుపులు, ప్లాస్టిక్ బాటిల్స్, టైర్లు, ఇతర వప్లాస్టిక్ వస్తువులను కాలువల్లో పడేయకుండా ఆర్‌ఆర్‌ఆర్ సెంటరకు అప్పగిస్తే, ఆందమైన వస్తువులు, ఆటబొమ్మలు, సంచులు, బ్యాగులుగా తయారు చేస్తారు. ఈమేరకు పైలెట్ ప్రాజెక్టుగా గాజువాకలో ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

నేరాలు ఘోరాలు

ఉరేసుకుని యువకుడు మృతి

ప్రజాశక్తి - ఆరిలోవ : ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన సాగర్‌నగర్‌లో ఓ జ్యూస్ షాపులో శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. ఆరిలోవ పోలీసులు తెలిపిన వివరాలివి. శ్రీకాకుళం జిల్లా ఎచ్చర్ల ప్రాంతానికి చెందిన బానాల లక్ష్మణ్(19) ఆరు నెలల నుంచి సాగర్ నగర్‌లోని సిద్ధి వినాయక జ్యూస్ షాపులో పని చేస్తున్నాడు. జ్యూస్ షాపు యజమాని నగొండ్ల ఢీల్లీరావు ఇంటి వద్దే ఉంటూ లక్ష్మణ్ జ్యూస్ షాపులో పనిచేస్తుండేవాడు. మంగళవారం రాత్రి షాపు యజమాని ఢీల్లీరావు, లక్ష్మణ్ ఇద్దరూ పని ముగించుకొని ఇంటికి వెళ్ళిపోయారు. మరుసటి రోజు ఉదయం షాపు యజమాని ఢిల్లీరావు తన ఇంటి వద్ద లక్ష్మణ్, షాపు తళాలు కనిపించలేదు. దీనితో అనుమానం వచ్చిన షాపు యజమాని షాపు వద్దకు వచ్చి చూడగా షాపు తాళాలు తీసి ఉన్నాయి. షెట్టర్ తెరిచి చూసేసరికి లక్ష్మణ్ ఫ్యాన్‌కు ఉరేసుకొని కనిపించాడు. షాపు యజమాని ఢిల్లీరావు ఆరిలోవ పోలీసులకు ఫిర్యాదు చేసారు. ఆరిలోవ ఎస్‌ఐ అప్పారావు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కెజిహెచ్‌కు తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జనసేనలో చేరిక

ప్రజాశక్తి- నర్సీపట్నం టౌన్: జనంత కోసం జనసేన కార్యక్రమంలో భాగంగా నాతవరం మండలం తాళ్లపాలెం, ఊటమళ్ళ గ్రామానికి చెందిన ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన 30కుటుంబాలు నాతవరం మండల జనసేన పార్టీ అధ్యక్షులు వెలగల వెంకటరమణ, జంపా రమణ ఆధ్వర్యంలో జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇంచార్జ్ రాజాన వీర సూర్యచంద్ర సమక్షంలో శుక్రవారం ఆ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, మల్లాంటి శీను, బల్ల అశోక్, మారిశెట్టి రాజా, వేగిశెట్టి శ్రీను పాల్గొన్నారు.

ఎంపీ నిధులతో సోలార్ దీపాలు

ప్రజాశక్తి-కోటవురట్ల: మండలంలో రూ.15 లక్షలతో మూడు గ్రామాల్లో ఎంపీ నిధులతో పార్లమెంటు సభ్యురాలు సత్యవతి సోలార్ లైట్లు ఏర్పాటు చేసినట్లు జడ్పిటిసి సభ్యురాలు ఉమాదేవి తెలిపారు. కోటవురట్ల, కైలాసపట్నం, బోడపాలెం, గ్రామాలలో సుమారు 57 లైట్లు ఏర్పాటు చేశారు. అనంతరం జడ్పిటిసి సభ్యురాలు ఉమాదేవి విలేకరులతో మాట్లాడుతూ, జిల్లా పరిషత్ నిధులతో సుమారు 15 గ్రామాల్లో 30 లక్షలు ఖర్చుతో పారిశుధ్యం మెరుగు పరిచేందుకు ప్రతిపాదనలు రూపొందిస్తున్నామని తెలిపారు. ఇటీవల గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పర్యటించిన ఆమె పారిశుధ్యం సమస్య అధికంగా గుర్తించామని పరిష్కరించేందుకు నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు.

పశు వైద్యుడు నియామకం

ప్రజాశక్తి -గొలుగొండ: చోద్యం పశు వైద్య కేంద్రానికి పశు వైద్యులు రామ్ మోహన్‌రావు నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దూడలకు సకాలంలో నట్టల నివారణ మందులు వేయాలన్నారు. వైయస్సార్ పశుబీమాను నమోదు చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి సుర్ల ఆదినారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షులు పోతల సత్యనారాయణ, గొలుగొండ పశు వైద్య అధికారి లోకుల రమేష్, గోపాలమిత్ర గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

పారిశుధ్యం మెరుగుపరచండి

ప్రజాశక్తి-కోటవురట్ల: పారిశుధ్యం మెరుగు పరచండి అంటూ శుక్రవారం రాజుపేట శివారు రామన్నపాలెం గ్రామంలో జరిగిన గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే గొల్ల బాబురావుకు గ్రామస్తులు మొర పెట్టుకున్నారు. స్పందించిన ఎమ్మెల్యే అవసరమైతే రామన్నపాలెం దత్తత తీసుకుంటామని మౌలిక వసతుల కల్పనకు తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. కాలనీ ఇల్లు నిర్మాణాలు, రహదారి చేపట్టాలని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు ఉమాదేవి, వైస్ ఎంపీపీ దత్తుడు రాజు, ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు, డిప్యూటీ తహసిల్దార్ సోమశేఖర్, వైసిపి నాయకులు శ్రీపతి రాజు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అవగాహన

అవగాహన సదస్సులో జెడ్‌సి రాము

ప్రజాశక్తి -తగరపువలస : స్థానిక శారద పబ్లిక్ స్కూల్‌లో శుక్రవారం స్వచ్ఛ సర్వేక్షణ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. భీమిలి జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము స్వచ్ఛ సర్వేక్షణ్ ప్రాధాన్యతను వివరించారు. ప్లాస్టిక్ సంచుల వాడకం వల్ల పర్యావరణం దెబ్బతింటుందని, వాటి స్థానంలో గుడ్డ సంచులు వాడాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ పిఎ జ్యోతిర్మయి, కరస్పాండెంట్ ఎస్ఎ చంద్ర మౌళి, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు

ఎంఇఒను కలిసిన జిప్సా ప్రతినిధులు

ఎంఇఒను అభినందిస్తున్న జిప్సా ప్రతినిధులు

ప్రజాశక్తి -గాజువాక : గాజువాక ఎంఇఒ పి సునీతను గాజువాక ప్రయివేటు స్కూల్స్ అసోసియేషన్ జిప్సా) నేతలు శుక్రవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ప్రైవేట్ పాఠశాలల సమస్యలపై చర్చించారు. పాఠ్యపుస్తకాలు సకాలంలో అందించాలని, విద్యార్థుల ఆన్‌లైన్ ఎన్‌రోల్‌మెంట్, నర్సరీ, ఎల్‌కెజి, యుకెజి తరగతుల గుర్తింపు, రెన్యువల్స్ తదితర అంశాలపై ఆమెతో చర్చించారు. ఎంఇఒను కలసిన వారిలో జిప్సా అధ్యక్షుడు పాలవలస.భాస్కర రావు, కార్యదర్శి బి.శ్రీనివాస్, కోశాధికారి డి.శ్రీనివాస్, మురళి, సత్యనారాయణ, చంద్రమౌళి, ప్రసాద రావు ఉన్నారు.

బదిలీ హెచ్‌ఎమ్‌కు ఘన వీడ్కోలు

ప్రజాశక్తి -ఆనందపురం : బదిలీ అయిన మండలంలో బోయపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్‌ఎం వెంటకరావుకు శుక్రవారం ఘనవీడ్కోలు పలికారు. గంభీరం వైస్ ఎంపిపి బొట్టా ధనలక్ష్మి రామకృష్ణ, ఇతర నేతలు హెచ్‌ఎం సేవలను కొనియాడారు.కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి ఉప్పాడ సూరిబాబు, మాజీ ప్రెసిడెంట్ తెడ్లాపు గోవింద్, స్కూల్ సిబ్బంది విద్యార్థులు సత్కరించారు.

ఘనంగా కాంత కృష్ణమాచార్య జయంతి

ప్రజాశక్తి- సింహాచలం: సింహాద్రి అప్పన్న సంకీర్తన చార్యులు కాంత కృష్ణమాచార్య జయంతిని పురస్కరించుకొని సింహగిరిపై బేడా మండపం చుట్టూ ఉన్న కాంత కృష్ణమాచార్యవిగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

యశోదకు లీడర్‌షిప్ పురస్కారం

పురస్కారం స్వీకరిస్తున్న యశోద

ప్రజాశక్తి-పద్మనాభం : ఫ్యామిలీ ఆండ్ మెడికల్ లీవ్ యాక్ట్ సంస్థలో పని చేస్తున్న మండలంలోని కృష్ణాపురం గ్రామానికి చెందిన సురాల యశోదకు లీడర్‌సిప్ పురస్కారం దక్కించి, కార్పొరేట్ రియల్‌ఎస్టేట్, మౌలిక సౌకర్యాల కల్పనపై మంచి అవగాహనతో అధ్యయనం చేసి నైపుణ్యం కనబరచడంతో సంస్థ సిఇఒ ప్రఫుల్‌జోషి, డైరెక్టర్ వికాస్‌రాది గుర్తించి అవార్డు అందించారని యశోద తల్లిదండ్రులు సురాల సన్యాశినాయుడు.రమణి తెలిపి హర్షం వ్యక్తం చేశారు.

హామీల అమలుకు మీటరు రీడర్ల ధర్నా

ప్రజాశక్తి- సీతమ్మధార : ఎపి విద్యుత్ మీటర్ రీడర్స్‌కు పాదయాత్రలో ఇచ్చిన హామీల అమలు, ఇతర సమస్యలను పరిష్కరించి, వారిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం సీతమ్మధారలోని ఎపిఇపిడిసిఎల్ కార్యాలయం వద్ద రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఐదు జిల్లాల నుంచి వచ్చిన మీటర్ రీడర్స్ బైఠాయించి, ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి అసెంబ్లీ సమావేశంలోనే విద్యుత్ మీటర్లకు న్యాయం చేస్తానని పాదయాత్రలో హామీనిచ్చిన సిఎం జగన్, నాలుగున్నరేళ్లు గడుస్తున్నా ఆ ఊసెత్తడం లేదన్నారు.

మీటర్ రీడర్లులకు పని దినాల కుదింపు ఆలోచనను వెంటనే ఉపసంహరించుకోవాలని, పాత పద్ధతిలోనే యథావిధిగా 15 రోజులు బిల్డింగ్ అమలు చేయాలని, సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని, డోర్ లాక్ పేరుతో జీతాలు కోత విధించవద్దని, పీస్ రేటు రద్దు చేసి నెలవారీ జీతాలు చెల్లించాలని, అర్హత బట్టి విద్యుత్ సంస్థలో విలీనం చేయాలని డిమాండ్ చేసారు ఏళ్లు గడుస్తున్నా విద్యుత్ మీటర్ రీడర్ల సమస్యలపై ప్రభుత్వం ఇసుమంతైనా స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి శివారెడ్డి మాట్లాడుతూ మీటర్ రీడర్లపై వేధింపులు ఆపాలని,ఉద్యోగభద్రత కల్పించాలని జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. తక్షణమే వీరి సమస్యలపై స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మీటర్ రీడర్స్‌ను సమీకరించి 50 రోజుల్లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని చలో విజయవాడ ఆందోళన చేపడతామని హెచ్చరించారు. సిఎండికి వినతిపత్రాన్ని అందజేశారు. మీటర్ రీడర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎల్ రామకృష్ణ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెఎస్‌డిఎస్‌కె.రెడ్డి, ఇపిడిసిఎల్ పరిధిలోని ఐదు జిల్లాల నేతలు ఆర్ కుమారస్వామి,బి శ్రీనివాసరావు, డి క్రాంతికుమార్, పి నాగబాబు, మల్లేశ్వరరావు, యతిరెడ్డి పాల్గొన్నారు

ఎపిఇపిడిసిఎల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న మీటర్ రీడర్లు

అప్పలనాయుడు సేవలు అభినందనీయం

అప్పలనాయుడు దంపతులను సత్కరిస్తున్న ఉద్యోగులు

ప్రజాశక్తి- మాధవధార : నావెల్ డాక్‌యార్డ్‌లో ఛార్జ్‌మెన్‌గా ఉద్యోగ విరమణ చేసిన గుర్రు అప్పలనాయుడు, శ్రీవాణి దంపతులను వెపన్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథిగా డిప్యూటీ మేనేజర్ శ్యామానందజా మాట్లాడుతూ నిజాయితీ, నిబద్ధతతో అప్పల నాయుడు ఉద్యోగ బాధ్యతలను నిర్వహించారన్నారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు శ్రీవాణి దంపతులను సత్కరించి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఎన్‌సిఒ యూనియన్ మాజీ కార్యదర్శి పివి రమణ మాట్లాడుతూ. కార్మికుల హక్కుల కోసం యాజమాన్యాలతో అప్పలనాయుడు అనేక పోరాటాలు చేశారన్నారు. అలాగే ఒకవైపు ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే. స్థానిక సంఘాల్లో ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు.అసిస్టెంట్ మేనేజర్లు. పద్మశ్రీ, మంజిత్ సింగ్, సూపర్‌వైజర్. అసోసియేషన్ అధ్యక్షులు ఎం విశ్వేశ్వర రావు, అసిస్టెంట్ కార్యదర్శులు. పి రమేష్ పరమేష్ పాల్గొన్నారు.

మంగళపాలెం రైల్వే వంతెన విస్తరణకు వినతి

ప్రజాశక్తి -గాజువాక : మంగళపాలెం రైల్వే వంతెన విస్తరణ చేపట్టాలని వైసిపి జిల్లా ప్రధానకార్యదర్శి యలమంచిలి అప్పారావు ఆధ్వర్యంలో ఆపార్టీ నేతలు శుక్రవారం గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఇటు అగనంపూడి, నిర్వాసిత గ్రామాలైన మంగళపాలెం, జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎం కాలనీ, వెదుళ్ళ నరవ, గంగవరం తదితర గ్రామాల ప్రజలు రాకపోకలు జాతీయరహదారిని చేరుకునేందుకు గాజువాక, అనకాపల్లి వైపు వెళ్లేందుకు ఇదే దగ్గర దారి కావడంతో నిత్యం వందలాదిమంది ప్రయాణాలు సాగిస్తున్నారని, ఇరుకు వంతెనతో వారంతా అవస్థలు పడుతున్నారని వివరించారు. అంతేకాక వర్షం కురిస్తే అంతా బురదమయమై బైకిస్టులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎమ్మెల్యేను కలిసి విన్నవించిన వారిలో వైసిపి యువనేత యలమంచిలి కృష్ణప్రసాద్, బిసి సంఘం జిల్లా నేత ఏదూరి సోమునాయుడు, యలమంచిలి నరసింహారాజు, వెంకటరావు, కండిపల్లి చందు నాయుడు ఉన్నారు..

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న వైసిపి నేతలు

గౌరవంగా జీవించే హక్కు అందరిది

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి శేషమ్మ

ప్రజాశక్తి -గాజువాక: గౌరవంగా జీవించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా లీగల్ సెల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ టిఎం వెంకట శేషమ్మ అన్నారు. వాసవ ఆధ్వర్యంలో గాజువాక ఆటోనగర్లో శుక్రవారం, పరిశ్రమ యజమానులకు, కార్మికులకు లీగల్ అవేర్నెస్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పరిశ్రమల పనిచేస్తున్న కార్మికులకు ఉన్న హక్కులను, బాధ్యతలు వివరించారు. పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుడికి ఏదైనా ప్రమాదం జరిగినా ఏయే స్థాయిల్లో, ఏ విధంగా నష్టపరిహారం చెల్లించాలనే నిబంధనలను వివరించారు దానికి అనుగుణంగా పరిశ్రమ యజమాని నడుచుకోవాలని సూచించారు.కార్యక్రమంలో పరిశ్రమల జిల్లా మేనేజర్ కర్ణాకర్, వాసవ అధ్యక్షులు ప్రసాద్, పరిశ్రమ యజమానులు పాల్గొన్నారు..

పిల్లల ఆరోగ్యంపై అవగాహన

మాట్లాడుతున్న డాక్టర్ కోనేరు స్పందన

ప్రజాశక్తి -కరాస: జివిఎంసి 52వ వార్డు హష్మీ వనంలో భవనంలో పిల్లల ఆరోగ్యంపై శుక్రవారం సాయంత్రం అవగాహన సదస్సు నిర్వహించారు. వైద్య నిపుణురాలు డాక్టర్ కోనేరు స్పందన మాట్లాడుతూ, పిల్లల్లో అతి చిన్న వయసులో వచ్చే శారీరక రుగ్మతలు, రుతుక్రమ సమస్యలు, నీటి బుడగలు, శరీరంలో జరిగే శారీరక మార్పులు తదితర అంశాలపై వివరించారు. అనారోగ్య సమస్యలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అరుణ్‌జీ, విద్యార్థులు, తల్లిదండ్రులు, కూచిపూడి నృత్య కళాకారులు పద్మ, రాగిణి పాల్గొన్నారు.

54వ వార్డులో గడపగడపకూ..

బ్రోచర్లను అందజేస్తున్న కెకె.రాజు

ప్రజాశక్తి- సీతమ్మధార : జివిఎంసి 54వ వార్డు శివనగర్ , జ్యోతినగర్ ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె.కె రాజు, వార్డు కార్పొరేటర్ చల్లా రజిని,ఈశ్వరరావుతో గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటికి వెళ్ళి పభుత్వ సంక్షేమ పథకాలను వివరించి, సమస్యలను తెలుసుకున్నారు. రాష్ట్ర యాత కార్పొరేషన్ ఛైర్మన్ పిల్లి సుజాత, జెసిఎస్ మండల కన్వీనర్ అమర్ రెడ్డి, 54వవార్డు నాయకులు చిరంజీవి, అచ్చుతరావు, ప్రసాద్, శంకర్, రమణమ్మ, చల్లా వెంకటేష్, దిలీప్, రాంబాబు, రమేష్, శ్రీనివాస్, రాధాకృష్ణ, నాగరాజు, పోరన్న, దంతు, హరినాధ్, సంతోష్, పైడిరాజు,షేక్ బాబ్జి, బోగవల్లి గోవింద్, వెంకటేష్ పాల్గొన్నారు.

టిడిపి మ్యానిఫెస్టోపై విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - ఆరిలోవ : టిడిపి మహానాడులో అధినేత చంద్రబాబు ప్రకటించిన మినీ మెనిఫెస్టోపై వార్డుల వారీగా ఆ పార్టీ నేతలు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామక్రిష్ణబాబు ఆదేశాల మేరకు 9వ వార్డు టిడిపి ఇన్‌చార్జ్ బుడుమూరు గోవిందు ఆధ్వర్యంలో వినాయకనగర్, సింహగిరి కాలనీలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్ళి మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాల గురించి అవగాహన కల్పించారు. టిడిపి నాయకులు ఒమ్మి పోలారావు, బాదరు బాలరాజు, గెడ్డవలస వెంకటరావు, ఫణీంద్రనాయుడు, సియ్యాద్రి శ్రీను, రాయి అప్పాజీ పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి- సీతమ్మధార : 48వ వార్డు కొండవాలు ప్రాంతంలో విద్యుత్ సమస్యకు వార్డు కార్పొరేటర్, జివిఎంసిలో బిజెపి ఫ్లోర్ లీడర్ గంకల కవితి అప్పారావు చొరవతో పరిష్కారమైంది. వేసవిలో రేయింబవళ్లు కరెంట్‌కోతతో కొండవాలు ప్రాంత వాసుల ఇబ్బందులను గుర్తించిన కార్పొరేటర్ కవిత, 20రోజులు క్రితం మురళీనగర్ విద్యుత్ ఎఇ భాగ్యశాలిని కలిసి సమస్యను విన్నవించి, వినతిపత్రం అందించారు. దీంతో వార్డులోని ఆయా ప్రాంతాలను సందర్శించిన విద్యుత్ సిబ్బంది ట్రాన్స్‌ఫార్మర్ల కెపాసిటీ పెంచడం అవసరాన్ని ఎఇ దృష్టికి తీసుకెళ్లగా, కొత్తగా 100 కిలోవాట్స్ ట్రాన్స్‌ఫార్మర్లను మంజూరు చేయగా, శుక్రవారం వార్డు పరిధిలోని ఇందిరానగర్ -1, జై భారత్‌నగర్‌లో 48వ వార్డు కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు ఆధ్వర్యంలో బిగించారు. దీంతో ఎన్నోఏళ్లుగా లోవోల్టేజీ, పీక్ సీజనన్‌లో కరెంట్ కోత వంటి సమస్యలకు విముక్తి కలిగినట్టేనని కార్పొరేటర్ సుజాత అన్నారు. వెంటనే స్పందించిన ఎఇ భాగ్యశాలికి కార్పొరేటర్ కవిత కృతజ్ఞతలు తెలిపారు. కాగా కరెంట్ కష్టాలపై స్పందించిన కార్పొరేటర్‌కు స్థానికులు ధన్యవాదాలు తెలిపారు.

ఉపాధి హామీ పనులు పునరుద్ధరించాలని ధర్నా

ప్రజాశక్తి-అచ్యుతాపురం

మండలంలోని ఎర్రవరం గ్రామంలో ఉపాధి హామీ పనులను పునరుద్ధరించాలని కోరుతూ స్థానిక ఎంపిడిఒ కార్యాలయం ఎదుట కూలీలు ధర్నా నిర్వహించారు. ఎంపీడీవో విజయలక్ష్మికి వినతి పత్రాన్ని అందజేశారు. వీరికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ రాము మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ విఆర్‌పి అవకతవకలకు పాల్పడితే ఉపాధి కూలీలకు పనులు నిలిపివేయడం సరైన కారణం కాదని పేర్కొన్నారు. ఉపాధి పనులతోనే కూలీలు జీవనం సాగిస్తున్నారని, వెంటనే పనులు కల్పించి కూలీలకు న్యాయం చేయాలని రాము డిమాండ్ చేశారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించి నిలుపుదల చేసిన ఉపాధి పనులను వెంటనే ప్రారంభించాలని, గత ఆరువారాలుగా చేసిన పనులకు వెంటనే వేతనాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కె.సోమునాయుడు, ఉపాధి కూలీలు అప్పల నరసింహ, సింహాద్రి, లక్ష్మి, వరలమ్మ, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

ఎంపిడిఒ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న కూలీలు

మేయర్‌కు వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్ ప్రసన్నలక్ష్మి

అనకాపల్లి జోన్ సమస్యలపై మేయర్‌కు వినతి

ప్రజాశక్తి-అనకాపల్లి : జివిఎంసి అనకాపల్లి జోన్ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని గ్రేటర్ విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారికి 83వ వార్డు కార్పొరేటర్ జాజుల ప్రసన్న లక్ష్మి రమేష్ శుక్రవారం వినతిపత్రం అందజేశారు. అనకాపల్లి పట్టణ పరిధిలో ఉన్న అనేక సమస్యలను రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చొరవతో పరిష్కరించడం జరిగిందని తెలిపారు. అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలని మేయర్‌ను కోరారు. దీనిపై ఆమె సానుకూలంగా స్పందించి త్వరలో సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్టు వారు పేర్కొన్నారు.

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జెసి జాహ్నవి

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి

ప్రజాశక్తి -అనకాపల్లి : బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేస్తున్నట్టు జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎలిమినేషన్ ఆఫ్ చైల్డ్ లేబర్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో గత నెల రోజులుగా జరిపిన దాడుల్లో 15 కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. పట్టుబడిన యాజమాన్యాల చేత కనీస వేతనాల చట్టం ప్రకారం బాల కార్మికులకు నష్టపరిహారం ఇప్పించడం జరిగిందని చెప్పారు. పిల్లలను బడికి పంపాలని బాల కార్మికుల తల్లులకు అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీ ఎస్సీపిసిఆర్ మెంబర్ టి.ఆదిలక్ష్మి, కార్మిక శాఖ అధికారులు నరేంద్ర, పి సూర్యనారాయణ, బి.రామచంద్రరావు, ఐసిడిఎస్ పిడి అనంతలక్ష్మి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ టి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా స్టేజీలు ఏర్పాటు చేస్తే చర్యలు

ప్రజాశక్తి-పరవాడ : అనుమతి లేకుండా గ్రామాల్లో స్టేజ్‌లు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవని పరవాడ సిఐ పి.ఈశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. వ్యక్తిగత కార్యక్రమాలకు, పుట్టిన రోజు వేడుకలుకు, పెళ్లిళ్లకు, ఇతర కార్యక్రమాలలో డాన్స్ బేబీ డాన్స్, రెలారే రేల, సాంఘిక నాటకాల కోసం స్టేజ్, మైక్ అనుమతులు పోలీసులు ఇవ్వరని, కేవలం గ్రామ పండగలు, వేడుకలలకు మాత్రమే ఉన్నత అధికారులు ఆదేశాలు మేరకు స్టేజ్, మైక్ అనుమతులు ఇస్తామని పేర్కొన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా స్టేజ్, మైక్ ఏర్పాటు చేసిన వారిపైన, డాన్సర్స్‌పైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వారాడలో 'పొలం బడి'

ప్రజాశక్తి-కె.కోటపాడు : మండలంలోని వారాడ గ్రామంలో శుక్రవారం క్లస్టర్ పొలం బడి నిర్వహించారు. ఇందులో పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి బి.మోహన్‌రావు మాట్లాడుతూ వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తే రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. వరి పంటలో ఉత్తమ వ్యవసాయ పద్ధతులను వ్యవసాయ శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు వివరిస్తారని తెలిపారు. వేసవి దుక్కులు, నాణ్యమైన విత్తనం, మట్టి పరీక్షలు, నీటి పరీక్షలు రైతుల చేత శాస్త్రవేత్తలు చేయించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం ఏడి ఏ.శ్రీధర్, విఏవోలు విజేత, తులసీమణి, రిసోర్స్ పర్సన్ చిరంజీవి, మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్, స్థానిక రైతులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వ్యవసాయాధికారి మోహన్‌రావు

త్వరలో అందుబాటులోకి ఆటోనగర్

రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి అమర్‌నాథ్

చిన్నారులతో మాట్లాడుతున్న మంత్రి అమర్‌నాథ్

ప్రజాశక్తి-అనకాపల్లి

నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు ఇప్పటికే అనేక చర్యలు తీసుకున్నామని, కోడూరు చుట్టుపక్కల ప్రాంతాల యువతకు ఉపాధి కల్పించేందుకు ఇక్కడే ఆటోనగర్ ఏర్పాటు చేస్తున్నామని, త్వరలోనే ఇది అందుబాటులోకి రానుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు. మండలంలోని కొత్తకోడూరు, పాతకోడూరు, మర్రిపాలెం గ్రామాలలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంత్రి అమర్నాథ్ నిర్వహించారు. గ్రామంలో సుమారు రూ.40 లక్షలు నాడు నేడు నిధులతో అభివృద్ధి చేసిన పాఠశాలను, రూ.12 లక్షలతో నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని, కోడూరులో వాటర్ హెడ్ ట్యాంక్‌ను ప్రారంభించారు. స్థానికులు చెప్పిన సమస్యలను విని వాటికి పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనకాపల్లి నియోజకవర్గ అభివృద్ధిని గత ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందన్నారు. జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యా, వైద్య రంగాలతో పాటు ఈ ప్రాంతానికి పెద్ద ఎత్తున పరిశ్రమలను తీసుకువచ్చిందని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ గొర్లి సూరిబాబు, కోడూరు సర్పంచ్ సేనాపతి లక్ష్మి శ్రీనివాస్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్ఎఒబి నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

జాయింట్ కలెక్టర్ జాహ్నవి

ప్రజాశక్తి-అనకాపల్లి

జిల్లాలోని నావికా దళానికి చెందిన ఎన్ఎఒబి నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ జాహ్నవి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో నిర్వాసితుల సమస్యలపై ఆమె సంబంధిత అధికారులతో సమీక్షించారు. నావెల్ బేసిన్ ప్రాంతంలో ఉన్న మత్స్యకారుల బోట్లను రోడ్డు మార్గంలో దగ్గరలోని బీచ్ వద్దకు తరలించాలని సూచించారు. బంగారమ్మ పాలెం గేట్ బి ద్వారా ప్రవేశం కల్పించాలన్నారు. కొప్పుగొండపాలెం తదితర ఐదు గ్రామాల వారికి గ్రామంలో ఉన్న తమ భూములకు వెళ్లేందుకు నేవీ రోడ్డు ఇవ్వాలని, బదులుగా ఎస్.రాయవరం మండలంలో కొంత భూమిని నేవీకి ఇచ్చేందుకు పరిశీలించాలని కోరారు. నిర్వాసితులలో కుటుంబానికి ఒక ఉద్యోగం ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఏఎస్‌పి విజయభాస్కర్, ఆర్డీవో చిన్నికృష్ణ, మత్స్యశాఖ డిడి లక్ష్మణరావు, ఎల్ అండ్ టి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్, రాంబిల్లి తహశీల్దారు, ఎస్ఐ, వాడనర్సాపురం కొత్తపాలెం, కొప్పుగొండపాలెం గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

రేణుకకు ఘన సత్కారం

ప్రజాశక్తి-అచ్యుతాపురం

స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేసిన మండలంలోని చెట్టుబోయినపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుని బెల్లాం రేణుకను శుక్రవారం ఎంఇఒ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) అచ్యుతాపురం మండలశాఖ అధ్యక్షులు కె.మురళీకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఇఒలు సిఆర్‌కె.దేవరాయలు, రజనీదేవి చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత రేణుక మాట్లాడుతూ నేటికి 34 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసి, సంతృప్తికరంగా స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేస్తున్నట్లు తెలిపారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వత్సవాయి శ్రీలక్ష్మి మాట్లాడుతూ రేణుక చేసిన సేవ కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు జిఎస్.ప్రకాష్, కె.సుభాషిణిదేవి, మాత సూర్యలక్ష్మి, జాషువా, మహిమరావు, రమాదేవి, ఎస్.నూకరాజు పాల్గొన్నారు.

రేణుక దంపతులను సత్కరిస్తున్న ఎంఇఒలు, యుటిఎఫ్ నాయకులు

మాట్లాడుతున్న తహశీల్దారు ప్రకాష్‌రావు

సిసిఆర్‌సి కార్డుల మంజూరుపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి -మునగపాక రూరల్ : సిసిఆర్సి కార్డులు మంజూరుపై స్థానిక తహశీల్దారు కార్యాలయంలో శుక్రవారం అగ్రికల్చర్, వీఆర్వో, సచివాలయ కార్యదర్శులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు ప్రకాష్‌రావు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా జిరాయితి భూములు ఎక్కువగా ఉండటంతో 800 మంది కౌలు రైతులు ఉన్నారని, భూ యజమానికి కౌలు రైతులకు వారధిగా ఉండి సయోధ్య కుదరచాలని సూచించారు. భూ యజమాని స్థానికంగా లేకపోతే వీడియో కాల్ ద్వారానే సంభాషించి అభిప్రాయాన్ని సేకరించాలన్నారు. జగనన్న సురక్ష పథకంలో భాగంగా నేరుగా కౌలు రైతులను, భూ యజమానులు కలవవచ్చునని, ప్రభుత్వ నిబంధనలను అనుసరించి అర్హులైన వారికి కౌలు కార్డులు మంజూరు చేయాలని సూచించారు. కౌలు రైతులందరూ సీసీఆర్సీ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జోష్నా కుమారి, కౌలు రైతుల సంఘ ప్రతినిధులు వివి.శ్రీనివాసరావు, ఆళ్ల మహేశ్వరరావు, ఎస్.బ్రహ్మాజీ, రైతు స్వరాజ్య వేదిక నాయకులు బాలు గాడి, వీఆర్వోలు, అగ్రికల్చర్ సిబ్బంది, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

కేన్సర్ రోగికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-అనకాపల్లి : కేన్సర్ రోగికి వైద్య ఖర్చులు నిమిత్తం అనకాపల్లి ఎంపీ డాక్టర్ బివి.సత్యవతి ప్రధానమంత్రి సహాయ నిధి ద్వారా రూ.3లక్షలు మంజూరు చేయించారు. పరవాడ మండలం, దేశపత్రిపాలెం గ్రామానికి చెందిన రవికుమార్ సతీమణి జోగేశ్వరి కేన్సర్‌తో రెండు సంవత్సరాలుగా బాధపడుతోంది. వైద్య చికిత్స కోసం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో ఎంపీ సత్యవతిని ఆర్థిక సహాయం కొరకు అర్థించారు. దీనిపై సత్వరమే స్పందించిన ఎంపీ ప్రధానమంత్రి సహాయ నిధి ద్వారా రూ.3 లక్షలు మంజూరు చేయించారు. ఇందుకు సంబంధించి పత్రాన్ని శుక్రవారం ఎంపీ సత్యవతి విష్ణుమూర్తి దంపతుల చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఆర్థిక సాయం పత్రం అందజేస్తున్న ఎంపీ సత్యవతి

హత్యాయత్నానికి పాల్పడిన నలుగురికి ఏడేళ్ల జైలు

ప్రజాశక్తి- చోడవరం
ఓ మహిళపై హత్యాయత్నానికి పాల్పడిన నలుగురు మహిళలకు చోడవరం సీనియర్ సివిల్ జడ్జి ఎస్.అరుణశ్రీ ఏడేళ్ల జైలు శిక్ష, ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున జరిమానా విధించారు. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి... విశాఖ నగరం, కంచరపాలెం కప్పరాడ ప్రాంతానికి చెందిన గనిరెడ్డి కమల అనే వివాహితను అదే ప్రాంతానికి చెందిన కర్రి షర్మిల, మామిడి త్రివేణి, సరిపల్లి సరోజ, కొత్తపల్లి దుర్గాలు అరకు ప్రాంతానికి తీసుకువెళ్లి దూరంగా పొదల మాటున హత్య చేయడానికి ప్రయత్నించారు. కమల గట్టిగా కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు రావడంతో నిందితులు పరారయ్యారు. ఈ సంఘటన 2016 మే 8న జరిగింది. అప్పట్లో బాధితురాలు కమల ఫిర్యాదు మేరకు డుంబ్రిగుడ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది.

షర్మిల భర్త సోమేష్ బాధితురాలు గనిరెడ్డి కమలను వివాహం చేసుకుంటానని షర్మిలకు చెప్పాడు. దీంతో కమలపై పగపెంచుకున్న షర్మిల మరో ముగ్గురు మహిళల సహాయంతో కమలను హత్య చేయడానికి పథకం వేశారు. ఇందులో భాగంగా పార్వతీపురంలో ఉన్న కమల పుట్టింటికి తీసుకెళ్తామని చెప్పి కమలను ఆమె ఏడాదిన్నర కుమారుడిని నిందితులు నలుగురు అరకు తీసుకెళ్లి హత్యాయత్నానికి పాల్పడ్డారు. అప్పట్లో బాధితురాలు కమల ఫిర్యాదు మేరకు డుంబ్రిగుడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఈ కేసు చోడవరం సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో విచారణ జరిగింది. సాక్షాధారాలు రుజువు కావడంతో సీనియర్ సివిల్ జడ్జి అరుణశ్రీ నిందితులకు శుక్రవారం శిక్షణ ఖరారు చేశారు. బాధితరాలు తరపున ఈ కేసును ప్రభుత్వ న్యాయవాది వేచనపు వెంకట్రావు వాదించారు.

జగనన్న సురక్షపై అవగాహన

ప్రజాశక్తి- అనకాపల్లి : మండలం పిసినకాడ, సంపతి పురం గ్రామ సచివాలయాల్లో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమంపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఇందులో పాల్గొన్న ఎంపిపి గొర్లి సూరిబాబు మాట్లాడుతూ జగనన్న సురక్షను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఉప్పులురి నాగేష్, పల్లా శ్రీను, దాకారపు గోవింద, బోర ప్రసాద్, బి.రాము, ఓ.రమణ, శేఖర్, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

నక్కపల్లి : జగనన్న సురక్ష కార్యక్రమం పక్కాగా అమలు చేయాలని తహసీల్దార్ అంబేద్కర్, ఎంపీడీవో సీతారామరాజు, ఈఓపిఆర్‌డి వెంకటనారాయణ సూచించారు. మండలంలో వేంపాడు, డిఎల్ పురం, ఉద్దండపురం, కాగిత గ్రామాల్లో సచివాలయాలను శుక్రవారం సందర్శించారు. జగనన్న సురక్షపై సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో రివ్యూ నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి పక్కాగా సర్వే చేపట్టాలన్నారు. శనివారం వేంపాడు, కాగిత సచివాలయాల వద్ద లబ్ధిదారులకు ధ్రువ పత్రాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు.

కోటవురట్ల : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష ధ్రువపత్రాల పంపిణీకి అధికారులు సిద్ధమవుతున్నారు. ఇందులో భాగంగా శనివారం కోటవురట్ల, చౌడువాడ గ్రామాల్లో జగనన్న సురక్ష ధ్రువపత్రాలు పంపిణీ చేపట్టనున్నట్లు ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు తెలిపారు.

నేటి నుండి జగనన్న సురక్ష

పరవాడ : మండలంలో జగనన్న సురక్ష పథకాన్ని శనివారం ఎమ్మెల్యే అదీప్ రాజ్ ప్రారంభిస్తారని ఎంపీడీవో హేమ సుందర్ రావు తెలిపారు. మండలంలో ఏయే గ్రామాల్లో ఏయే తేదీలలో జగనన్న సురక్ష కార్యక్రమం జరుగుతుందో షెడ్యూలు పొందుపరిచామని, మండల అధికారులతో ఏర్పడిన రెండు టీమ్‌లు ఆయా రోజుల్లో పర్యటిస్తాయని చెప్పారు. ప్రారంభం కార్యక్రమంలో ఎంపిపి, జెడ్‌పిటిసి, జగనన్న సురక్ష ఇన్‌ఛార్జి, మండల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గృహ సారథులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

సురక్ష పేరుతో భ్రమలు కల్పిస్తున్న జగన్

ప్రజాశక్తి-అనకాపల్లి : జగనన్న సురక్ష పేరుతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి భ్రమలు కల్పిస్తున్నారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు ఆరోపించారు. స్థానిక విలేకరులతో శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎప్పుడో నాలుగు సంవత్సరాలు క్రితం రాష్ట్ర అసెంబ్లీలో మహిళల రక్షణ కోసం దిశా బిల్లు తీసుకువచ్చారని, ఆ బిల్లు ఇంతవరకూ చట్టం రూప దాల్చలేదని ఎద్దేవా చేశారు. అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఏదో ఒక కార్యక్రమం పేరుతో ప్రజాధనంతో పత్రికల్లో భారీ ప్రకటనలు ఇచ్చి ప్రచారం చేసుకోవడం తప్ప ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేదని పేర్కొన్నారు. ఇప్పటికే వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర ప్రజా వ్యతిరేకత ఉందని తెలిపారు. కార్యక్రమంలో గుడాల సత్యనారాయణ, విల్లూరి రమణబాబు, అండిబోయిన శేషు, పూడి త్రినాధరావు పాల్గొన్నారు.

మలేరియాపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-కశింకోట : మలేరియా వ్యతిరేక మాసోత్సవాలలో భాగంగా కశింకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం మలేరియాపై అవగాహన ర్యాలీ నిర్వహించి, స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారి వరహాలదొర మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై అవగాహన కల్గి ఉండాలని, మలేరియా రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉగ్గినపాలెం సర్పంచ్ కలగా గున్నయ్య నాయుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మలసాల కిషోర్, పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ యశోద, ఆరోగ్య విస్తరణాధికారి సత్యనారాయణ, మలేరియా ఫైలేరియా సబ్ యూనిట్ అధికారి ఐ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ముమ్మరంగా చెరుకు నాట్లు

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : మండలంలోని పలు గ్రామాల్లో చెరుకు నాట్లు ముమ్మరంగా చేస్తున్నారు. కొద్దిరోజులుగా వర్షాలు కురవడం, వాతావరణం చల్లబడడంతో బుచ్చయ్యపేట, దిబ్బిడి, కందిపూడి, రాజాం పెదపూడి తదితర గ్రామాల్లో చెరుకు నాట్లు నాటుతున్నారు. కొద్ది రోజుల క్రితం మడ్లను దుక్కులు దున్నించి చెరుకు నాట్లకు సిద్ధం చేసుకున్నారు.

చెరుకు నాట్లుకు సిద్ధం చేస్తున్న రైతు

సదరం ఉన్నా పింఛను ఇవ్వడం లేదు

వికలాంగుడైన డయాలసిస్ పేషెంట్ ఆవేదన

ప్రజాశక్తి - వడ్డాది
90 శాతం వికలాంగుడై, ప్రభుత్వ గుర్తింపు పొందిన సదరం సర్టిఫికెట్ ఉన్నా పింఛను మంజూరు కాలేదు. మరో పక్క కిడ్నీ వ్యాధితో బాధపడుతూ హాస్పిటల్లో డయాలసిస్ చేయించుకుంటున్నా ఆ పెన్షన్ కూడా మంజూరు చేయని పరిస్థితి నెలకొంది. బుచ్చయ్యపేట మండలం, వడ్డాది మేజర్ పంచాయతీకి చెందిన దొండా చంద్రమౌళి కొంతకాలం క్రితం షుగర్ వ్యాధితో బాధపడుతూ ఉండేవాడు. ఈ క్రమంలో కాలికి తగిలిన గాయం షుగర్ వ్యాధి వల్ల మానకపోవడంతో కాలును పూర్తిగా తొలగించారు. ఈ నేపథ్యంలో సదరం సర్టిఫికెట్‌కు దరఖాస్తు చేసుకుంటే పరీక్షించిన వైద్యులు 90శాతం వైకల్యం ఉన్నట్లు సదరం సర్టిఫికెట్ ఇచ్చారు. ఈ సర్టిఫికెట్ ఆధారంగా పింఛను కోసం పలు మార్లు దరఖాస్తు చేశారు. అయినా చంద్రమౌళికి పింఛను మంజూరు చేయలేదు. దీనిపై సంబంధిత అధికారులను అడిగితే ఇన్‌కం ట్యాక్స్ చెల్లిస్తున్నట్లు చూపిస్తుందని, కనుక పెన్షన్ మంజూరు కాలేదని తెలిపారు. ఇతనికి రైస్ కార్డు వున్నా పింఛను ఇవ్వడం లేదు. మరో వైపు చంద్రమౌళి కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఆసుపత్రిలో డయాలసిస్ చేయించుకుంటున్నారు. అయినా అటు వికలాంగ పింఛను, ఇటు కిడ్నీ వ్యాధి గ్రస్తుని పింఛను రెండూ మంజూరు చేయడం లేదు. జగనన్న సురక్ష కార్యక్రమంలోనైనా తనకు పింఛను మంజూరు చేసి ఆదుకోవాలని చంద్రమౌళి కోరుతున్నారు.

డయాలసిస్ చేయించుకుంటున్న చంద్రమౌళి

డైట్‌ను సందర్శించిన హైస్కూల్ విద్యార్థులు

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి గవరపాలెం ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థులు శుక్రవారం దాడి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (డైట్) కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆధునిక టెక్నాలజీ, ప్రాజెక్ట్స్, ల్యాబ్స్‌ను చూపించి సంబంధిత విభాగాధిపతులు వారి సందేహాలను నివృత్తి చేశారు. విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించి, ఆటలు ఆడించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ అందజేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ వైకుంఠరావు, గర్ల్స్ హైస్కూల్ హెచ్ఎం నీరజ, ఉపాధ్యాయులు లక్ష్మీ, రమాదేవి, గుణ, అకాడమిక్ కో ఆర్డినేటర్ కె.పార్వతి, ఎ.కృష్ణ నాగ్, బి. సుధీర్, బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎలక్ట్రిషియన్ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి- అనకాపల్లి : ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన పథకం ద్వారా నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (నేక్) ఆధ్వర్యాన అసోసియేట్ ఎలక్ట్రిషియన్ కోర్సులో ఉచిత శిక్షణ ఉపాధి కల్పనకు దరఖాస్తులు కోరుతున్నట్లు నేక్ సహాయ సంచాలకులు ఎస్‌వివిఎస్ రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి పాసై 15 నుండి 45 సంవత్సరాలు వయసు గల యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. శిక్షణ మాకవరపాలెంలో జరుగుతుందని, స్టైఫండ్ ఉచితంగా ఇస్తారని, రెసిడెన్షియల్ పద్ధతిలో శిక్షణ ఉంటుందని తెలిపారు. శిక్షణానంతరం నిర్మాణ రంగంలో ఉపాధి కల్పించడం జరుగుతుందని, శిక్షణకు ఎటువంటి రుసుము చెల్లించనవసరం లేదని చెప్పారు. ఆసక్తి గల అభ్యర్థులు 7780275922, 9394885164 నెంబర్లకు సంప్రదించాలని ఆయన కోరారు.

దళితుల శ్మశానానికి దారి కల్పించండి

ప్రజాశక్తి-కశింకోట : మండలం వెదురుపర్తి గ్రామంలో నేటికీ దళితుల శ్మశానికి దారి లేదని ఆ గ్రామానికి చెందిన దళితులు విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుల ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ముందుగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రేబాక మధుబాబు, ఎం.అప్పలరాజు మాట్లాడారు. అనంతరం స్థానికులు మాట్లాడుతూ శ్మశాన సమస్యను తెలియజేయగా, దానికి స్పందించిన కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో దుర్వాసనతో కూడిన మంచినీరు వస్తుందని ఓ మహిళ తెలిపారు. ఉపాధి హామీ పనులు కల్పించాలని స్థానికులు కోరారు. హాస్టల్ వెల్ఫేర్ అధికారి ఓ.నిర్మల, ఎఎస్ఐ కె.రమణమ్మ, వీఆర్వో డి.ఉదయ్ కుమార్, డి.ఆనందరావు, వెంకట్రావు, సన్యాసినాయుడుపాల్గొన్నారు.

తొలకరి పనుల్లో రైతులు నిమగ్నం

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : తొలకరి చినుకులు అడపా దడపా పడుతుండడంతో రైతులు వ్యవసాయ పనులలో నిమగ్నమయ్యారు. గత వారం రోజులుగా వాతావరణం చల్లబడి చిరుజల్లులు కురుస్తున్నాయి. దీంతో మండలంలోని బుచ్చయ్యపేట, దిబ్బిడి, రాజాం, సీతయ్యపేట, పెదపూడి, మల్లాం, తదితర గ్రామాల్లో రైతులు ఖరీఫ్ సాగులో భాగంగా వరి ఆకు మళ్లను సిద్ధం చేసుకుంటున్నారు. దుక్కులు దున్ని, పశువుల గత్తాన్ని చల్లి ఆకుమళ్లను సిద్ధం చేసుకుంటున్నారు. పలు గ్రామాలలో రైతులు చెరుకు నాట్లు ముమ్మరంగా వేస్తున్నారు.

వరి ఆకుమళ్లు దుక్కుతున్న రైతు

అధికారులకు ప్రజా సమస్యలు పట్టవా?



మాట్లాడుతున్న వైసిపి నాయకులు దాడి రత్నాకర్

ప్రజాశక్తి- అనకాపల్లి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం కోట్ల రూపాయలు వెచ్చిస్తుంటే అధికారుల నిర్లక్ష్యం వల్ల పనులు జరగలేదని, అధికారులకు ప్రజా సమస్యలు పట్టవా? అని వైసిపి పార్లమెంటరీ నియోజకవర్గ పరిశీలకులు దాడి రత్నాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం జీవిఎంసి జోనల్ కార్యాలయాన్ని సందర్శించి అన్ని విభాగాలను పరిశీలించారు. సిబ్బంది సకాలానికి హాజరు కాకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. వారం రోజుల్లో స్పందించి ప్రజా సమస్యలు పరిష్కరించకుంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తామని హెచ్చరించారు. మంత్రి గుడివాడ అమర్నాథ్, ఎంపీ డాక్టర్ సత్యవతి ప్రజా సమస్యలపై అధికారులకు సూచనలు చేస్తున్నా నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. అనకాపల్లి జోన్‌కు ఫాగింగ్ మిషన్లు ఎందుకు మంజూరు కాలేదో ప్రధాన కమిషనర్ సమాధానం చెప్పాలన్నారు. చెర్లోపల్లి కాలువ ఎల్లయ్య కాలువలతో పాటు డ్రైనేజీల పూడికలు తీయలేదని, దీనిపై పలుమార్లు రైతులు అధికారులకు వినతిపత్రాలు అందజేసిన పట్టించుకోకపోవడం శోచనీయం పేర్కొన్నారు. తక్షణమే అధికారుల తీరు మార్చుకోకుంటే ప్రజలతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కొణతాల భాస్కరరావు, రైతు సంఘం నాయకులు భీశెట్టి కృష్ణ అప్పారావు, మల్ల రాజా, మాజీ కౌన్సిలర్ రాజా సతీష్, కోటిపల్లి జేజి బాబు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.బాబి, కర్రి శివన్నారాయణ పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా గౌరీపతి

ప్రజాశక్తి-అనకాపల్లి : ఆంధ్ర ప్రదేశ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా అసోసియేషన్ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు, రిటైర్డ్ డిఇఓ కన్నేపల్లి వెంకట గౌరీపతి ఎన్నికయ్యారు. ద్వారకా తిరుమలలో గురువారం జరిగిన రాష్ట్ర కమిటీ ఎన్నికల్లో గౌరీపతిని రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉమ్మడి జిల్లా విద్యాశాఖ అధికారిగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన గౌరీపతి, బ్రాహ్మణ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు, బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి విధులు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర కమిటీలో కీలకమైన ఉపాధ్యక్షుడుగా గౌరీపతి ఎన్నిక కావడంపై అసోసియేషన్ జిల్లా కార్యవర్గం, ప్రతినిధులు, బ్రాహ్మణ సంక్షేమ సమితి ప్రతినిధులు, విశ్రాంత అధికారులు, ఉద్యోగుల సంఘ సభ్యులు, అనకాపల్లి బ్రాహ్మణ క్షత్రియ వైశ్య సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు అభినందనలు తెలిపారు.

గౌరీపతి

గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు

ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు

ప్రజాశక్తి- మాడుగుల: ప్రభుత్వ పథకాలు ప్రతి గ్రామానికి చేరువ అయ్యేలా మరిన్ని కార్యక్రమాలు రూపొందిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు తెలిపారు. శుక్రవారం శంకరం పంచాయతీలోని పలు గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ, గతంలో ఎన్నడూ లేనట్లుగా గ్రామీణ గిరిజన ప్రాంతాలకు మౌలిక సదుపాయాలు వైసిపి ప్రభుత్వం పెద్ద సంఖ్యలో కల్పించిందన్నారు. రహదారుల నిర్మాణం, కోట్లాది రూపాయలతో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. పథకాల పట్ల ప్రజలు సైతం సంతృప్తి గానే ఉన్నారని తెలిపారు. శంకరం పంచాయతీ పరిధిలో ఆరు కోట్ల రూపాయలతో పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని అన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం చేపడు తున్నామని తెలిపారు.

మాట్లాడుతున్న బూడి

స్థానిక అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి సామూహిక సీమంతాలలో పాల్గొన్నారు. నూతన అంగన్వాడీ భవన నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెదబాబు, వైస్ ఎంపీపీలు రాజారాం శ్రీనివాస్, పెద్ద సంఖ్యలో వైసీపీ శ్రేణులు, అధికారులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో సమస్యల పరిష్కారం

మాడుగుల: సమస్యల పరిష్కారానికి జగనన్న సురక్ష కార్యక్రమం అమలు చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ కార్యక్రమం అమలు చేసేందుకు మండలంలో ఎంపీడీవో, తహసిల్దార్ బృందాలు గ్రామాలలో పర్యటనలు జరుపుతారని తెలిపారు. గ్రామ సచివాలయాల వద్ద అధికారులు ప్రజల సమస్యలను అక్కడే పరిష్కరిస్తారని తెలిపారు. ప్రధాన భూ సమస్య నుండి ఇతర అన్ని సమస్యల పరిష్కారానికి ఈ కార్యక్రమం అమలు చేస్తున్నామని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కొత్త కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్ శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెద్దబాబు, వైస్ ఎంపీపీలు రాజారాం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న రాధిక

పరిశ్రమల ఏర్పాటుపై అవగాహన

ప్రజాశక్తి -నక్కపల్లి:ప్రధానమంత్రి శుద్ధి పరిశ్రమల స్థాపనకు కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు అందిస్తున్న తోడ్పాటును అందిపుచ్చుకోవాలని ఉద్యాన అధికారి జి రాధిక సూచించారు. స్థానిక వెలుగు కార్యాలయంలో శుక్రవారం ఫుడ్ ప్రాసెసింగ్ రంగంపై ప్రభుత్వాలు అందిస్తున్న తోడ్పాటుపై అవగాహన కల్పించారు. ప్రాసెసింగ్ చేయు ఉత్పత్తులను వివరించారు. బియ్యపు పిండి, రైస్ బ్రాన్ ఆయిల్, స్నాక్స్, నూడిల్స్, అప్పడాలు, వడియాలు, పచ్చళ్ళు, వివిధ రకాల పొడులు, బెల్లం ఉత్పత్తులు తదితర రకాల ఆహార శుద్ధి పరిశ్రమల స్థాపనపై అవగాహన కల్పించారు. పరిశ్రమల ఏర్పాటుకు లబ్దిదారులు కేవలం 10శాతం పెట్టుబడితో ముందుకొస్తే, పరిశ్రమ నిర్మాణ వ్యయంలో మిగతా 90 శాతం బ్యాంకు రుణ సదుపాయాన్ని కల్పించడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ ఆహార శుద్ధి పరిశ్రమల సంస్థ, ఉద్యాన శాఖ ద్వారా 35 శాతం రాయితీని పరిశ్రమలు స్థాపించిన లబ్ధిదారులకు నేరుగా బ్యాంకు రుణానికి జమ చేస్తారని తెలిపారు.ఆర్థిక తోడ్పాటు,సాంకేతిక శిక్షణ ,మార్కెట్ సపోర్ట్ కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించిన విధివిధానాలను లబ్ధిదారులకు తెలియపరిచి, పథకం సద్వినియోగం చేసుకునే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్, ఏపీఎం ఉష, ఫుడ్ ప్రాసెసింగ్ అధికారి అప్పారావు, వెలుగు కోఆర్డినేటర్లు, నక్కపల్లి, పాయకరావుపేట, కోటవురట్ల మండలాల ఆర్‌బికెల సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తహశీల్దార్

పౌర హక్కులపై అవగాహన ఉండాలి

ప్రజాశక్తి-కోటవురట్ల:గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరు పౌర హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని తహశీల్దార్ జానకమ్మ సూచించారు. శుక్రవారం ఆమె పందూరు గ్రామంలో సాంఘిక సంక్షేమ అధికారి రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో పౌర హక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జానకమ్మ మాట్లాడుతూ,ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు, మౌలిక వసతులు, భూ సమస్యలతో పాటు వ్యక్తిగత సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా పలువురు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం అధికారులను కోరారు. ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు, సర్పంచ్ జగదీష్, ఏఎస్ఐ గంగరాజు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ సొమ్ము దుర్వినియోగం

కౌన్సిలర్ చింతకాయల పద్మావతి

ప్రజాశక్తి -నర్సీపట్నంటౌన్:మున్సిపాలిటీ సొమ్మును అడ్డగోలుగా దోచుకుంటున్నారని నర్సీపట్నం మున్సిపాలిటీలోని 26వ వార్డు కౌన్సిలర్ చింతకాయల పద్మావతి విమర్శించారు. శుక్రవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ప్రారంభమైన వెంటనే రిజిస్టర్లో సంతకాలు చేసి తెలుగుదేశం సభ్యులు వాకౌట్ చేశారు. అనంతరం తోటి కౌన్సిలర్లు, నాయకులతో కలిసి ఆమె విలేకరులతో మాట్లాడారు. ఇప్పటికి 30 కౌన్సిల్ సమావేశాలకు హాజరయ్యామని, పలు సమస్యను తీసుకువచ్చినా, ఇప్పటి వరకు పరిష్కారం కాలేదన్నారు. వార్డులలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందని తెలిపారు. చెత్త ఎత్తించమంటే ట్రాక్టర్లు ఖాళీలేవని, కాలువలు శుభ్రం చేయించమంటే సిబ్బంది లేరని, దోమల మందు

మాట్లాడుతున్న పద్మావతి

కొట్టించమంటే ఫాగింగ్ మిషన్లు లేవని మున్సిపల్ అధికారులు చెబుతున్నారని విమర్శించారు. ప్రజల దగ్గర పన్నుల రూపంలో వసూలు చేసిన సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారని ఆమె ధ్వజమెత్తారు. జన్మభూమి సంక్రాంతి సంబరాల పేరుతో రూ.81 లక్షల 60 వేలు బడ్జెట్లో కేటాయించారన్నారు. రూ.30 కోట్ల 6 లక్షల నిల్వ బడ్జెట్లో చూపించారని, తన వార్డులో 3 కరెంటు పోల్స్, డ్రైనేజీ ఎప్పటినుండో అడుగుతున్నా దానికి డబ్బులు లేవని సమాధానం ఇస్తున్నారన్నారు.బడ్జెట్ ప్రతిని కూడా సరిగ్గా తయారు చేయలేని పరిస్థితిలో స్థితిలో మున్సిపాలిటీ అధికారులు ఉన్నారని ఆమె విమర్శించారు.

సాఫీగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: నర్సీపట్నం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం శుక్రవారం నిర్వహించారు. సభ ప్రారంభం కాగానే రిజిస్టర్లో సంతకాలు చేసి తెలుగుదేశం పార్టీకి చెందిన కౌన్సిలర్లు సభ నుంచి వాకౌట్ చేశారు. సభలో మిగిలిన ఏకైక ప్రతిపక్ష సభ్యురాలు జనసేన పార్టీకి చెందిన 9వ వార్డ్ కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య మాట్లాడుతూ, వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. డంపింగ్ యార్డ్ సమస్య, ఫాగింగ్ మిషన్ సమస్యలు ఆమె సభ దృష్టికి తీసుకువచ్చారు. తన వార్డులో కుక్కల, పందుల బెడద తో పాటు వీధిలైట్లు సమస్యపై అధికారులు పట్టించుకో లేదన్నారు. ఇంటింటికి కొళాయి పేరుతో గోతులు తవ్వి వదిలేసారని అది ఎప్పుడు పూర్తి చేస్తారో చెప్పాలని ఆమె సభను కోరారు.

మాట్లాడుతున్న చైర్‌పర్సన్ సుబ్బలక్ష్మి

16వ వార్డు కౌన్సిలర్ వీరమాచినేని జగదీశ్వరి మాట్లాడుతూ, వీధిలైట్ల సమస్యను అధికారులకు విన్నవించినా, ఇప్పటికీ తీర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పనిచేస్తే చెయ్యండి, లేకుంటే బదిలీ చేయించుకుని వెళ్ళిపొండని కొంచెం ఘాటుగానే ఆమె అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 2వ వార్డు కౌన్సిలర్ సిరసపల్లి నాని మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకంలో వారం రోజుల్లో ప్రజలకు అవసరమైన ధ్రువపత్రాలు అందజేయడం జరుగుతుందని, గతంలో ఏ ప్రభుత్వము ఇటువంటి కార్యక్రమం చేపట్టలేదని తెలిపారు.

అనంతరం చైర్ పర్సన్ సుబ్బలక్ష్మి విలేకరులతో మాట్లాడుతూ, వాకవుట్ చేసి బయటకు వెళ్ళిపోయి, ప్రత్యేకంగా పత్రికలతో మాట్లాడితే ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. మున్సిపాలిటీలో అవినీతి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జరిగిందని, అవినీతి రహితంగా తమ ప్రభుత్వం పాలిస్తోందన్నారు. ప్రతి వార్డులో ఉన్న సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే ఖచ్చితంగా అధికారులను పంపించి సమస్య పరిష్కరిస్తానని స్పష్టం చేశారు. మున్సిపాలిటీలో పారిశుద్ధ్య సమస్య పరిష్కరిస్తామన్నారు.

హాజరైన పాలక వర్గ సభ్యులు

పాల ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్‌గా కృష్ణారావు

ప్రజాశక్తి-మాడుగుల:మండల కేంద్రంలోని విశాఖ డైరీ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం నూతన చైర్మన్‌గా పాము వెంకటకృష్ణారావు ఎన్నిక అయ్యారు. .శుక్రవారం సంఘ భవనంలో జరిగిన సమావేశంలో ఇద్దరు నూతన పాలకవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఒక పాలకవర్గ సభ్యుడైన పాము వెంకటకృష్ణారావును చైర్మన్‌గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు పాలకవర్గ సభ్యులు రైతులు సమావేశంలో పాల్గొని పలు సమస్యలను చర్చించారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి గండి జోగినాయుడు, ఇతర సభ్యులు హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

బోరు ఏర్పాటు చేస్తున్న వైస్ ఎంపిపి

ఎమ్మెల్యే నిధులతో అభివృద్ధి పనులు

ప్రజాశక్తి-గొలుగొండ:ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ నిధులతో చోద్యం గ్రామంలో శుక్రవారం తాగునీటి బోరు పనులు ప్రారంభించారు. వైస్ ఎంపిపి సుర్ల ఆదినారాయణ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రం వద్ద పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పోతల సత్యనారాయణ, స్థానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ర్యాలీ చేపడుతున్న వైద్య సిబ్బంది

ముగిసిన మలేరియా మాసోత్సవాలు

ప్రజాశక్తి-ఎస్.రాయవరం: మండలంలో సర్వసిద్ధి ఆరోగ్య కేంద్రం వద్ద మలేరియా వ్యతిరేక మాసోత్సవాలు ముగింపు సందర్భంగా కీటక జనిత వ్యాధులపై అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు మెడికల్ ఆఫీసర్ వాసంతి తెలిపారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ క్లినిక్ క్లస్టర్ పర్యవేక్షకులు, మలేరియా ఇంచార్జ్ నోడల్ పర్సన్ ప్రసాద్ ప్రజలకు సూచించారు. జూలై 1వ తేదీ నుంచి "డెంగీ నివారణ మాసోత్సవాలు" ప్రారంభమవుతాయని తెలిపారు.

తగ్గని వేడి గాలులు

జనం లేక బోసిపోయిన సంత

ప్రజాశక్తి-నక్కపల్లి:వర్షాలు కురిసే సమయంలో భానుడు ఉగ్ర రూపం దాల్చడంతో జనం బెంబేలెత్తుతున్నారు. శుక్రవారం భానుడు వేడి గాలులతో విరుచుకు పడ్డాడు. దీంతో, జనం విలవిలలాడారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో జనం బయటకు రాలేక ఇండ్లలో ఉండలేక తీవ్ర అవస్థలు పట్టారు. నక్కపల్లి వారపు సంతలో జనం లేక బోసి పోయింది. ప్రతి శుక్రవారం నక్కపల్లిలో వారపు సంత జరుగుతోంది. పెద్ద సంఖ్యలో జనం వచ్చి కూరగాయలు కొనుగోలు చేసుకుంటారు. ఎండ తీవ్రత ఎక్కువ ఉండడంతో జనం బయటకు రాలేకపోవడంతో మార్కెట్ లో పెద్దగా జనం కనిపించలేదు. ఎండ తీవ్రతకు చిరు వ్యాపారులు గొడుగు చేతబట్టి కూరగాయలు విక్రయిస్తూ అవస్థలు పడ్డారు. గత పది రోజుల కిందట నాలుగు చినుకులు పడడంతో హమ్మయ్య వాతావరణం చల్లబడుతుందని అంతా అనుకున్నారు. కానీ భానుడు ఉగ్రరూపం ఎక్కడా తగ్గలేదు. గత ఏడాది ఈపాటికే వర్షాలు కురవడంతో వాతావరణం చల్లబడింది. ఈ ఏడాది జూన్ నెల ముగిసినప్పటికీ వరుణుడు కరుణించక పోవడంతో చినుకు జాడ లేదు.

నిర్మానుష్యంగా ఉన్నసంత

విద్యుత్ భారాలపై వామపక్షాల ఆందోళనలు

అనకాపల్లిలో ఆందోళన చేపడుతున్న నాయకులు

ప్రజాశక్తి- విలేకర్ల బృందం

ప్రజలపై విద్యుత్ భారాలు తగ్గించాలని విశాఖ, అనకాపల్లి జిల్లాల్లోని పలు మండలాల్లో వామపక్షాల నేతల ఆధ్వర్యాన ఆందోళనలు చేపట్టారు.ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు.

అనకాపల్లి : విద్యుత్ ఛార్జీల అదనపు భారాలు రద్దు చేయాలని, విద్యుత్ స్మార్ట్ మీటర్లు అమర్చడాన్ని ఆపాలని కోరుతూ వామపక్షాల ఆధ్వర్యంలో శుక్రవారం అనకాపల్లి నెహ్రూ చౌక్ జంక్షన్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద మహాధర్నా నిర్వహించారు. అనంతరం ఎపిఇఎ డిసిఎల్ అనకాపల్లి డిఇఇకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాధం మాట్లాడుతూ విద్యుత్ భారాలతో పేద, మధ్య తరగతి ప్రజలు అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదాని, షిర్డీ సాయి కంపెనీల కోసం ప్రజలను దోచుకుంటారా అని ప్రశ్నించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి బి.వెంకటరమణ మాట్లాడుతూ ప్రజలపై రూ.10వేల కోట్లు విద్యుత్ భారాల రూపంలో మోపారని తెలిపారు. కార్యక్రమంలో వామపక్ష నాయకులు పిఎస్.అజయ్ కుమార్, జి.కోటేశ్వరరావు, ఆర్.దొరబాబు, ఎ.బాలకృష్ణ, గంటా శ్రీరామ్, వైఎస్.భద్రం, ఆర్.శంకరరావు, కె.ఈశ్వరరావు, జి.సుభాషిణి, కె.తేల్లయ్యబాబు, వెంకటేశ్వరరావు, కె.శంకరరావు పాల్గొన్నారు.

కశింకోట : విద్యుత్ సెక్షన్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యాన విద్యుత్ వినియోగ దారులు ధర్నా నిర్వహించారు. సిఐటియు నాయుకలు దాకారపు శ్రీనివాసరావు, ఐద్వా నాయకులు డిడి.వరలక్ష్మి, శేషు, సీతారత్నం, దేవి, అప్పారావు పాల్గొన్నారు.

కె.కోటపాడు : సిపిఎం, సిపిఐ ఆధ్వర్యాన స్థానిక మూడు రోడ్ల కూడలిలో రాస్తారోకో నిర్వహించారు. ముందుగా విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిరసన తెలిపారు. సిపిఐ, సిపిఎం నాయకులు వేచలపు కాసుబాబు, గొర్లె దేవుడుబాబు, ఎర్రా దేముడు, ఈర్లి నాయుడుబాబు, రెడ్డి అప్పలనాయుడు, దమ్ము ముత్యాలనాయుడు, వర్రి అప్పారావు, కోటి, గాడి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మునగపాక రూరల్ : సిపిఎం ఆధ్వర్యంలో మండలంలోని సిరసపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ ధర్నా నిర్వహించారు. స్థానిక మెయిన్ రోడ్డులో రాస్తారోకో చేపట్టారు. సిపిఎం నాయకులు వివి.శ్రీనివాసరావు, ఎస్.బ్రహ్మజీ, ఆళ్ల మహేశ్వరరావు, ఆళ్ల సూరిబాబు, కాండ్రేగుల రాము, మహేష్, గోపి, సంజీవరావు, వేగి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పరవాడ : పరవాడ విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం వి.రమణ, పిడి నాయుడు. లోహిత, వెంకటరమణ, గనిశెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు.

రాంబిల్లి : రాంబిల్లి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఆందోళన కార్యక్రమం చేపట్టారు. సిపిఎం మండల కార్యదర్శి జి.దేముడునాయుడు, ఎం.నారాయణ రావు, సిహెచ్ నూకన్న, వై రాము, సిహెచ్ రామకృష్ణ, డి కాసియా, రాంబాబు, అప్పారావు, వరహాలరావు, చిట్టిబాబు పాల్గొన్నారు.

చోడవరం : వామపక్ష పార్టీల ఆధ్వర్యాన చోడవరం విద్యుత్ సబ్ స్టేషన్ నిరసన తెలిపారు. వామపక్ష నాయకులు పైలా రమేష్, కిల్లి దేముడు, రెడ్డి లక్ష్మి, ఐతిరెడ్డి అప్పలనాయుడు, గోవాడ కనక మహాలక్ష్మి, ఆబోతుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దేవరాపల్లి : సిపిఎం ఆధ్వర్యాన స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో రాస్తారోకో నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.వెంకన్న, మండల కార్యదర్శి బిటి దొర, వినియోగదారులు పాల్గొన్నారు.

అచ్యుతాపురం : సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కర్రి అప్పారావు, ఆర్.రాము, కె.సోమినాయుడు, గనగల నూకరాజు, బుద్ధ రంగారావు, సన్యాసిరావు పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్: ప్రజలపై అదనపు విద్యుత్ చార్జీల భారాన్ని తగ్గించాలని నర్సీపట్నంలో సిపిఐ, సిపిఎం, ఇతర అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా చేపట్టారు. పెద్ద బొడ్డేపల్లి కూడలి నుండి ర్యాలీ ప్రారంభించి స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని, ఎస్సీ, ఎస్టిలకు సబ్సిడీ విద్యుత్ అందించాలని నినాదాలు చేస్తూ విద్యుత్ డివిజనల్ కార్యాలయంకు చేరుకుని ధర్నా నిర్వహించారు. సిపిఎం జిల్లా కమిటీ సబ్యులు అడిగర్ల రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు మట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం విదానాలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి భుజానికి ఎత్తుకొని విద్యుత్ సంస్కరణలను అమలు చేస్తున్నారన్నారు. ఇందులో బాగంగా కరెంటు చార్జీలు మోత మోగిస్తున్నారన్నారు.

పిసిసి సభ్యులు మీసాల సుబ్బన్న మాట్లాడుతూ, పెంచిన విద్యుత్ చార్జీల పై వామపక్షాల పోరాటానికి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. సిపిఎం నాయకులు ఈరెల్లి చిరంజీవి మట్లాడుతూ, అదానికి లాబాలు పెంచేందుకు జగన్‌మోహన్ రెడ్డి స్మార్ట్ మీటర్లు తీసుకోస్తున్నారని విమర్శించారు.ఎఐటియుసి రాష్ట్ర సమీతి నాయకులు ఎల్‌వి రమణ మాట్లాడుతూ, ప్రజలు సమిష్టిగా ఎదుర్కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు సాపిరెడ్డి నారాయణ ముర్తి, ఎల్.గౌరీ, కెవీ సూర్యప్రభ, డి.శివ, సిపిఐ నర్సీపట్నం టౌన్ కార్యదర్శి జి.గురుబాబు, ఎస్.కొండలరావు వ్యావసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మేకా సత్యనారాయణ, రైతు సంఘం జిల్లా నాయకులు, జి.మాణిక్యం తదిరులు పాల్గొన్నారు.

కొత్తకోట: పెంచిన విద్యుత్ ఛార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కొత్తకోట విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో శుక్రవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్య వర్గ సభ్యులు కె.గోవింద్ రావు, సీపీఐ మండల కార్య దర్శి జి.జోగిరాజు మాట్లాడుతూ, సర్దుబాటు చార్జీలంటూ ప్రజలపై మోపుతున్న బారాన్ని రద్దు చేయాలన్నారు. అనధికార విద్యుత్ కోతలు సరి చేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు పి.రమణమ్మ, పలువురు యువకులు పాల్గొన్నారు

ఎస్.రాయవరం :: మండలంలో పీ. ధర్మవరం సబ్ స్టేషన్ వద్ద సిపిఎం మండల నాయకులు మామిడి నానాజీ ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు.

పాయకరావుపేట: స్థానిక ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ వద్ద సిపిఐ, కాంగ్రెస్ పార్టీలు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సర్దుబాటు చార్జీలను రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్ల ప్రతిపాదన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జగత శ్రీనివాస్, సిపిఐ అనకాపల్లి జిల్లా కార్యవర్గ సభ్యురాలు బందుల సుబ్బలక్ష్మి, పాయకరావుపేట మండల కార్యదర్శి వెలుగుల అర్జున్ రావు, చీడిపల్లి చక్రవర్తి, దార్ల సూర్య ప్రకాశరావు పాల్గొన్నారు.

గాజువాకలో..

నర్సీపట్నంలో...

సీతమ్మధార : కేవలం రూ.ఏడు వేలకోట్ల అదనపు రుణాల కోసం కేంద్ర విద్యుత్ సంస్కరణల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించడం దుర్మార్గమని, అందుకే వినియోగదారులపై ఛార్జీల భారం మోపుతున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మండిపండారు. విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా, స్మార్ట్‌మీటర్లు రద్దుచేయాలని డిమాండ్‌తో 10 వామపక్ష పార్టీలు పిలుపునిచ్చిన రాష్ట్రవ్యాప్త ధర్నాలో భాగంగాసీతమ్మధార ఎపిఇపిడిసిఎల్ విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద పెద్దఎత్తున నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు భారాలు లేని పాలన అందిస్తామని నమ్మబలికిన సిఎం జగన్మోహనరెడ్డి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఎడాపెడా ఛార్జీలు, పన్నులు, ధరల భారం మోపడం దుర్మార్గమన్నారు.

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, 78వవార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు మాట్లాడుతూ రాబోయే కాలంలో రాష్ట్రంలో రెగ్యులరేటరీ కమిషన్ లేకుండా చేయడానికి ప్రభుత్వాలు కుట్రపన్నుతున్నారని, ప్రభుత్వ కంపెనీలను అదానీ, అంబానీ, హిందూజా కంపెనీలుగా మార్చడమే జగన్, మోడీ లక్ష్యమని ఎద్దేవా చేశారు.

సిపిఐ(ఎంఎల్) న్యూడెమొక్రసీ రాష్ట్ర నాయకురాలు లక్ష్మి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యన్నారాయణ మూర్తి, జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, విమల, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి.మణి, బి.వెంకటరావు, ఎం.సుబ్బారావు, నరేంద్రకుమార్, అప్పలరాజు, సిపిఐఎంఎల్ న్యూడెమొక్రసీ నాయకులు వై.కొండయ్య, సిపిఐ నాయకులు చంద్రశేఖర్, మన్మధరావు పాల్గొన్నారు.

పెందుర్తి : విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పెందుర్తి సబ్‌స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు జగన్ మాట్లాడుతూ వ్యక్తిగత ప్రయోజనాల కోసం మోడీ అడుగులకు మడుగులొత్తుతున్న జగన్మోహనరెడ్డికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసరావు మాట్లాడారు.సిపిఎం జోన్ కార్యదర్శి బి రమణి సిఐటియు నాయకులు అప్పలనాయుడు సూర్య ప్రకాష్ మౌలాలి, శంకరరావు, పౌ సంఘ సభ్యురాలు ఇందిర, సిఐటియు సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు

గాజువాక : విద్యుత్ భారాలకు నిరసనగా ఆటోనగర్ సబ్‌స్టేషన్ వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పిబివిఎస్ శ్రీనివాసరాజు మాట్లాడుతూ, ఉచిత విద్యుత్ అంటూనే నాలుగేళ్లలో రూ.25వేల కోట్ల భారం వేయడం దుర్మార్గమన్నారు. సిపిఐ గాజువాక నియోజకవర్గ కన్వీనర్ కసిరెడ్డి సత్యనారాయణ మాట్లాడారు. సిపిఎం గాజువాక జోన్ కార్యదర్శి ఎం.రాంబాబు మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీల పెంపుపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెనక్కు తగ్గేవరకు బషీరాబాగ్ స్ఫూర్తితో ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు. సిపిఐ నాయకులు పోలయ్య, ఆనందరావు సిపిఎం నేతలు జె శ్రీలక్ష్మి, వై లక్ష్మణరావు, ఎ.లోకేష్, డి రమణ, బి అప్పారావు, డి అప్పారావు, సింహాచలం, గొలగాని అప్పారావు, కెపి.కుమార్, ఒవి రావు, కె.శ్రీనివాస్, నమ్మి రమణ, బి గౌరప్ప మాట్లాడారు.

తగరపువలస : విద్యుత్ ఛార్జీల భారాన్ని తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ స్థానిక సిపిఎం, సిపిఐ ఆధ్వర్యాన చిట్టివలస విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట ధర్నా చేశారు.ఎఇ రవికి వినతి పత్రం అందజేశారు, కార్యక్రమంలో వామపక్ష పార్టీల నేతలు ఆర్ఎస్ఎన్ మూర్తి, రవ్వ నరసింగరావు, ఎస్ అప్పలనాయుడు, భాగం లక్ష్మి, మాజీ కౌన్సిలర్ టి సోమరాజు, సోమి వెంకట్ పాల్గొన్నారు.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు

(SANTHI NURSING HOME)

KHAN HOSPITAL

మా ప్రత్యేకతలు:
పైల్స్, ఫిస్టులా,
ఫిషర్, భగందరములు
చికిత్స చేయబడును.

Dr. P.M. GAFOOR KHAN
B.A.M.S.
Regd. No. 1433/A/2019

Dr. P.MAJJI SUBHANBEE
M.B.B.S. Regd. No. 45535
Medical Officer, Anrak

WE ARE SERVING MANKIND SINCE 50 YEARS

స్త్రీలకు ప్రత్యేకంగా మహిళ డాక్టర్లులో చికిత్సను అందించే సౌకర్యం కలదు.

ఆర్.టి.సి.కాంప్లెక్స్ దగ్గర, పూడిమడక రోడ్, అనకాపల్లి,
విశాఖ జిల్లా. సెల్ : 7995106204

Advt. Feature

ప్రజాశక్తి

తెలుగు దినపత్రిక

డాక్టర్స్ డే

ప్రత్యేక అనుబంధం



భారతరత్న
డా॥ బి.సి.రాయ్

అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లా | శనివారం 01-07-2023 | 16 పేజీలు

డాక్టర్స్ డే శుభాకాంక్షలు



డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు,
సిబ్బందికి, ప్రజలకు, ఏజెంట్లకు,
మిత్రులకు,
డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...

డా॥ డి.అప్పారావునాయుడు
M.B.B.S.,
మెడికల్ ఆఫీసర్, పెదగోగాడ పి.హెచ్.సి.
చీడికాడ మండలం, అనకాపల్లి జిల్లా.

వైద్యులూ.. మీకు వందనాలు

◆ ప్రాణాలకు తెగించి విస్తృత సేవలు

◆ సమాజంలో విశేష గుర్తింపు ◆ నేడు డాక్టర్స్ డే

ప్రజాశక్తి - విశాఖపట్నం

సమాజంలో వైద్యుల పాత్ర అత్యంత కీలకం. ఆరోగ్య పరిరక్షకులుగా, ప్రాణదాతలుగా, సమాజ సేవకులుగా వీరిని సమాజం గుర్తించింది. మానవాళి ఆరోగ్యానికి అవసరమైన సూచనలు, సలహాలిస్తూ ప్రస్తుత కాలంలో వీరు కీలకపాత్ర పోషిస్తున్నారు. అయితే, ఇలాంటి బృహత్తర సేవకులకూ వృత్తిలో అనేక ఆటుపోట్లు ఎదురౌతున్నాయి. వాటిని ఎదుర్కొంటూ.. సవాళ్లను అధిగమించేందుకు వారంతా నిరంతరం శ్రమిస్తున్నారు. అందుకే.. వైద్యులూ మీకు వందనాలు. మీ సేవలు మరువలేనివి. ప్రాణాలకు తెగించి కరోనా నివారణకు మీరు చేసిన కృషి అభినందనీయం. సమాజంలో మీ బాధ్యత అత్యంత పెద్దది. కష్టకాలంలో ఈ సమస్త ప్రజానికానికీ మీరే ప్రాణ రక్షకులు. కుటుంబాలకు దూరంగా ఉంటూ విధి నిర్వహణలో మీరు చూపుతున్న అంకితభావం ఇంతా అంతా కాదు. మీరు నిత్య శ్రామికులు. ఆరోగ్యకర సమాజమే మీ లక్ష్యం. అందుకు నిరంతరం శ్రమిస్తున్న మీకు జేజేలు. మీ కృషిని తెలియజెప్పేలా మీకూ ఓ ప్రత్యేక రోజుంది. వైద్య వృత్తిలో విశిష్ట సేవలందించిన డాక్టర్ బిదన్ చంద్రరాయ్ పుట్టిన తేదీ, మరణించిన తేదీ జూలై 1. ఆయన గుర్తుగా ఏటా ఆ రోజున డాక్టర్స్ డే నిర్వహిస్తున్నారు. వృత్తిలో ఎదురౌతున్న ఇబ్బందులను సమిష్టిగా చర్చించుకుని, వాటి పరిష్కార మార్గాలు వెతుక్కునేందుకు డాక్టర్స్ డే తోడ్పడుతోంది. ఈ క్రమంలో మీరందిస్తున్న సేవలను తెలుపుతూ, ఆరోగ్యకర సమాజానికి మీరిచ్చే సలహాలు, సూచనలను తెలియపరుస్తూ 'ప్రజాశక్తి' ఈ ప్రత్యేక సంచికను తీసుకొస్తోంది.

విధి నిర్వహణలో వైద్యులు ఎన్నో కష్టనష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. మనిషి ప్రాణం కాపాడడమే వైద్యుల పని. ఇందుకు ఎంతో నేర్పు, ఓర్పు అవసరం. నిర్ధిష్టమైన సమయంలో పని పూర్తి చేయకపోయినా, ఏమరుపాటు వహించినా ప్రాణానికే ముప్పు వాటిల్లుతుంది. కొన్ని సందర్భాల్లో ఎంత కష్టపడినా రోగికి ప్రాణాపాయం వాటిల్లుతుంది. ఇటువంటి సందర్భాల్లో రోగుల బంధువులు వైద్యులపై (మిగతా 9లో..)

అక్షయ
హాస్పిటల్స్

వైద్యులకు, సిబ్బందికి,
ప్రజలకు, మిత్రులకు,
డాక్టర్స్ డే
శుభాకాంక్షలు

డా॥ వైయస్ఆర్ ఆరోగ్యశ్రీ

అక్షయ హాస్పిటల్స్

ఆరోగ్యశ్రీ ద్వారా పూర్తి ఉచిత వైద్య సేవలు

❖ ఆర్థోపెడిక్స్
❖ జనరల్ సర్జరీ
❖ పాలీట్రామా

గత రెండు సంవత్సరాలుగా ఆరోగ్య శ్రీ సేవల్లో నర్సీపట్నంలో నెంబర్ వన్ హాస్పిటల్

పెదబొడ్డేపల్లి జంక్షన్, చోడవరం రోడ్, నర్సీపట్నం.
ఫోన్ : 08932-224009, సెల్ : 98492 13676

వైద్యులకు ఆదర్శనీయుడు డాక్టర్ రాయ్

జూలై 1, బిసి రాయ్ జయంతి, వర్ధంతి ... జాతీయ వైద్యుల దినోత్సవం

ప్రజాశక్తి - కలెక్టరేట్

వైద్యోనారాయణ హరి అనేది నానుడి. తల్లిజన్మనిస్తే, తర్వాత పునర్జన్మనివ్వగలిగిన సత్తా ఉన్నది వైద్యుడు మాత్రమే దేవునితో సమానమని అర్థం. ఈ రోజున వైద్యులు చేయలేనిది లేదు. మానవ శరీరంలోని అన్ని అవయవాలనూ మారుస్తున్నారు. మృత్యువు అంచులలోకి వెళ్లిన వారికి కూడా చికిత్స చేసి మరో జన్మను ప్రసాదిస్తున్నారు. ఇలాంటి వైద్యులకు సంవత్సరానికి ఒకసారైనా కృతజ్ఞతలు తెలియజేసేందుకే 1991 నుంచి మన దేశంలో జులై ఒకటో తేదీన జాతీయ వైద్యుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. డాక్టర్స్‌డే సందర్భంగా ప్రత్యేక కథనం.

సుప్రసిద్ధ వైద్యులు డాక్టర్ బిదాన్ చంద్రరాయ్ (బిసి రాయ్) జయంతి, వర్ధంతి రోజైన జులై 1న, ఆయనకు నివాళిగానే భారత ప్రభుత్వం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని నిర్వహిస్తోంది.వైద్యునిగా, స్వాతంత్ర్య సమరయోధునిగా,ముఖ్యమంత్రి (పశ్చిమబెంగాల్)గా రాయ్ తన సర్వస్వాన్ని సమాజాభ్యున్నతికి వెచ్చించారు. ప్రజలకు విశేషసేవలందించి దేశంలోని వైద్యులందరికీ ఆదర్శప్రాయంగా నిలిచారు. వైద్యవృత్తి పట్ల నిబద్ధత, సేవానిరతి, నిరాడంబరత, నిజాయతీ బిసి రాయ్‌లోని అద్వితీయ గుణాలు.డాక్టర్ రాయ్ 1882 జులై 1వ తేదీన పాట్నాలో జన్మించారు. 1929లో అఖిల భారత వైద్య సదస్సుకు అధ్యక్షులయ్యారు. 1942 కొల్‌కతా విశ్వవిద్యాలయ ఉపకులపతిగా ఉన్నారు. 1943లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగా, 1957లో ఇండియన్ సైన్సు కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1961లో ఆయనకు భారతరత్న పురస్కారం లభించింది. 1962 జూలై 1వ తేదీన 80 ఏళ్ల వయస్సులో భౌతికంగా దూరమయ్యారు.

రోగి, వైద్యుని బంధం వాణిజ్య అంశం కాకూడదు

నాడు వైద్యుడంటే దేవుడితో సమానం. రోగి ఆర్థిక పరిస్థితితో సంబంధం లేకుండా, రోగాన్ని నయం చేయడంపైనే వైద్యులు దృష్టి సారించేవారు. కానీ నేడు నగదు ఉంటేనే నాడి పడుతున్నారు. వైద్యం వ్యాపారమైపోయింది. వైద్యుడు-రోగి సంబంధం వాణిజ్య అంశంగా మారిపోయింది. డాక్టర్ రాయ్‌ను వైద్యులు ఆదర్శంగా తీసుకుని వైద్య వృత్తిని సేవాదృక్పథంతో, నిబద్ధతతో, అంకితభావంతో నిర్వర్తించటానికి కృషి చేయాలి. జీవితంలో ఎంత సంపద ఉన్నా ఆరోగ్యం బాగా లేకపోతే అన్నీ వృథానే. ఆరోగ్య పరిరక్షణ పట్ల ఆధునిక సమాజంలో చైతన్యం పెరుగుతోంది. అందుకే మనిషి దైనందిన జీవితంలో ఆరోగ్య పరిరక్షణ కోసం ఖర్చు చేయడంలోనూ, సమయాన్ని వెచ్చించడంలోనూ పెద్దపీట వేస్తున్నాడు. ఆధునిక టెక్నాలజీ వైద్య రంగం స్వరూపాన్నే సమూలంగా మార్చేసింది. శరీరంలోని ప్రతి అవయవాన్నీ, ప్రతి భాగాన్నీ శోధించి రోగానికి కారణమేమిటో కచ్చితంగా కనిపెట్టగలిగే యంత్ర పరికరాలు వచ్చేశాయి. అందువల్ల వైద్యుని పాత్ర కూడా వేగంగా మారిపోయింది. స్పెషలైజేషన్ బాగా పెరిగిపోయింది. మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు పెరుగుతున్నాయి.

ఆస్పత్రిలో చేరిన రోగి ఆరోగ్యంగా తిరిగి వెళ్లే పరిస్థితులు మెరుగుపడ్డాయి. మరో వైపు కుటుంబ వైద్యులు కనుమరుగవుతున్నారు. రోగికీ, వైద్యునికీ మధ్య అంతరం పెరుగుతోంది. అయితే వైద్యంలో ఆధునీకరణ ఫలితాలు సామాన్యులకు అందడంలేదు. ప్రపంచీకరణ విధానాలు వైద్య రంగాన్ని బాగా దెబ్బ తీశాయి. ప్రభుత్వ వైద్యాన్ని పాలకులే నాశనం చేస్తున్నారు. ఈ రంగంలో ప్రయివేటీకరణ, కార్పొరేటీకరణ వేగంగా అభివృద్ధి అవుతోంది. వైద్య విద్యాభ్యాసం దగ్గర నుండే ఇది ప్రారంభమవుతోంది. రోగ నివారణా చర్యలకు ప్రభుత్వాలు మంగళం పాడాయి. నివారణ కన్నా చికిత్సకు ప్రాధాన్యత పెరిగింది. డబ్బున్నవారికీ, డబ్బులొచ్చే జబ్బులకూ వైద్యం అందుబాటులోకి వచ్చింది. డబ్బులేనోళ్లకూ, డబ్బురాని జబ్బులకూ వైద్యం దూరమైపోతోంది. అనేక సమస్యలు కూడా వైద్య రంగాన్ని పట్టి పీడిస్తున్నాయి. వైద్య రంగంలో అభివృద్ధిని రెండు పార్శ్వాలుగా చూడొచ్చు. మంచి చెడూ రెండూ ఉన్నాయి. వాటిపై సమాజంలో చర్చ జరగాల్సిన అవసరం ఉంది.

ప్రసూతి సేవలకు పెద్దదిక్కు...

వర్తకసంఘం ఘోషాసుపత్రి

● అనకాపల్లి వర్తక సంఘం నిరుపమాన సేవలకు నిలువెత్తు రూపం ●

ప్రజాశక్తి- అనకాపల్లి

అనకాపల్లి పట్టణంతోపాటు గ్రామీణ ప్రాంతాల మహిళలకు ప్రసూతి సేవలకు పెద్దదిక్కుగా అనకాపల్లి వర్తక సంఘం ఘోషాసుపత్రి నిలుస్తోంది. మహిళల వైద్య అవసరాలను తీర్చేందుకు, ముఖ్యంగా ప్రసూతిసేవలు అందించేందుకు 1945లోనే వర్తక సంఘం వ్యవస్థాపకుల్లో ఒకరైన వెంకటస్వామినాయుడు పేరున ఘోషాసుపత్రి నిర్మించారు. ఏ ఒక్కరి నుంచి విరాళం ఆశించకుండా ఆరు పడకలతో వర్తకసంఘం ఆధ్వర్యంలో నిర్మించిన ఈ ఆసుపత్రి, నేడు వంద పడకల స్థాయికి చేరింది. పేదలకు ఇతోధిక సేవలందిస్తోంది. ప్రస్తుతం ఈ ఆసుపత్రిలో ఒక ఎసి గదితోపాటు 12 సాధారణ గదులతో మొత్తంగా 13 ప్రత్యేక గదులు, ఉండి వందలాది మహిళల ప్రత్యేక వైద్య అవసరాలను తీరుస్తోంది. ప్రతిరోజూ సగటున 70 మందిదాకా అవుట్‌పేషెంట్లు వైద్యసేవలకు వస్తుండగా, ఇన్‌పేషెంట్లుగా 20 నుంచి 25 మందిదాకా చేరుతున్నారు. ఈ ఆస్పత్రిలో వైద్య అవసరాలకు నేటికీ వర్తకసంఘమే నిర్వహణ ఖర్చులను భరిస్తుండడం విశేషం.

నామమాత్రపు ఖర్చుతో ప్రసూతి సేవలు

వైద్యం కార్పొరేటీకరణతో అత్యంత ఖరీదైన నేటి పరిస్థితుల్లో, ప్రసవ సమయాల్లో గర్భిణులకు అనకాపల్లి జిల్లా కేంద్రంలోని ఘోషాసుపత్రి అండగా నిలుస్తోంది. ప్రయివేటు ఆసుపత్రుల్లో గర్భిణుల ప్రసవ పరిస్థితిని బట్టి రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు ఫీజులు, ఇతర ఖర్చులు వసూలు చేస్తున్నన నేపథ్యంలో అనకాపల్లి ఘోషాసుపత్రిలో నామమాత్రపు ఖర్చుతోనే ప్రసవ అవసరాలు తీరిపోతున్నాయంటే అతిశయోక్తికాదు. ఇక్కడ గర్భిణులకు రక్తపరీక్షలు, హెచ్‌ఐవి పరీక్షలు, హిమోగ్లోబిన్ వంటి పరీక్షలు అతి తక్కువ ఖర్చుతో నిర్వహిస్తున్నారు. ఆస్పత్రిలో ప్రసవానికి చేరిన గర్భిణులకు, వారి సహాయకులకు ఉచిత భోజన సదుపాయం, చిల్డ్రన్ కిట్లు కూడా అందజేస్తున్నారు. ఈ వైద్యాలయంలో 1998 జూన్ 22న ఒకే రోజు 22 మంది ప్రసవించగా, వారిలో 11 మంది మగ, 11 మంది ఆడ శిశువులు ఉండడం నేటికీ రికార్డుగానే ఉంది.

అనకాపల్లి వెంకటస్వామినాయుడు ప్రసూతి ఆసుపత్రి

ప్రసూతితోపాటు ఇతర వైద్య సేవలు

వెంకటస్వామినాయుడు ప్రసూతి ఆస్పత్రి ద్వారా మహిళలకు మరిన్ని వైద్య సేవలను వర్తక సంఘం అందిస్తోంది. ప్రతి బుధవారం ఉచిత హోమియో వైద్యం, రోటరీ క్లబ్ ద్వారా ప్రతి వారంలో రెండు రోజులు ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించి మందులను అందిస్తున్నారు. చిన్న పిల్లల వైద్య నిపుణులు ప్రతిరోజూ వచ్చి, నవజాత శిశువులను పరీక్షించి, వారికి అవసరమైన వైద్య అవసరాలు అందిస్తున్నారు. ఈ ఆసుపత్రిలో పనిచేసే ఎంతో మంది వైద్యులు, పట్టణంలోనే ప్రముఖ వైద్యులుగా వెలుగొందుతున్నారు. వారిలో ప్రస్తుత ఎంపీ డాక్టర్ సత్యవతి, తిరుమల జ్యోతి ఆసుపత్రి డాక్టర్ జ్యోతి ఇలా ఎందరో ఉన్నారు.

అంచెలంచెలుగా సౌకర్యాల అభివృద్ధి

అనకాపల్లి ఘోషాసుపత్రిలో 1962లో కుటుంబ సంక్షేమ ఆపరేషన్ల కేంద్రం, ఆసుపత్రి సిబ్బందికి భవన సదుపాయం కల్పించారు.. 1968లో రోగుల సహాయకుల కోసం ప్రత్యేక గదులు నిర్మించారు. 1970లో క్లినికల్ ల్యాబ్ ఏర్పాటు, 1986లో కోరుకొండ లింగమూర్తి శతజయంతి ఉత్సవాల సందర్భంగా నవజాత శిశువుల కోసం ఇన్‌క్యూబ్‌లెటర్ ఏర్పాటు, 1995లో ఫొటోథెరపీ ఏర్పాటు వంటి సౌకర్యాలను కల్పించారు. అత్యవసర రోగుల కోసం రోటరీ క్లబ్ సాయంతో అంబులెన్స్ సదుపాయం కూడా అందుబాటులో ఉంచారు. 24 గంటలు రోగులకు అందుబాటులో ఉండేలా మందుల షాపు ఏర్పాటు చేశారు.

ఆసుపత్రిని సందర్శించిన ప్రముఖులు

అనకాపల్లి ఘోషాసుపత్రిని 1954లో నాటి రాష్ట్ర ప్రథమ గవర్నర్ సిఎం. త్రివేది, అప్పటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి, 1956లో కేంద్రమంత్రి పంజాబ్‌రావు దేశముఖ్, 1961లో వ్యవసాయశాఖ మంత్రి ఎన్.రామచంద్రారెడ్డి సందర్శించారు. 1963లో నీలం సంజీవరెడ్డి మళ్లీ సందర్శనకు వచ్చి అవుట్ పేషెంట్ విభాగాన్ని ప్రారంభించారు. 1970లో ఆరోగ్యశాఖ మంత్రి ఇబ్రహీం అలీ అన్సారీ, 1975లో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి మండలి వెంకటకృష్ణారావు, అనంతరం ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి, మంత్రులుగా పనిచేసిన కొణిజేటి రోశయ్య, బలిరెడ్డి సత్యారావు, అయ్యన్నపాత్రుడు, కింజరాపు ఎర్రన్నాయుడు, కొణతాల రామకృష్ణ, నాగం జనార్ధనరెడ్డి, జిల్లా కలెక్టర్‌గా చేసిన ఎస్.నరసింహారావు ఇలా ఎంతోమంది ప్రముఖులు ఆసుపత్రిని సందర్శించి, ఇక్కడ అందుతున్న సేవలను కొనియాడారు.

మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కృషి

అనకాపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ హేమంత్

ప్రజాశక్తి- అనకాపల్లి

'అనకాపల్లి జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నాం. వైద్యులు, సిబ్బంది నియామక ప్రక్రియ పూర్తయింది. మందుల కొరత లేదు. అయితే సెంట్రల్ డ్రగ్ స్టోర్ నుంచి పిహెచ్‌సిలకు తీసుకెళ్లడంతో జాప్యం వల్ల కొంత ఇబ్బంది నెలకుంటోంది. ఆ సమస్యను త్వరలో అధిగమిస్తాం' అని అనకాపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి (డిఎంహెచ్‌ఒ) డాక్టర్ హేమంత్ తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే....

జిల్లాలో ఎన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి ?

అనకాపల్లి జిల్లాలో 46 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, తొమ్మిది యుపిహెచ్‌సిలు ఉన్నాయి. వీటితో పాటు సచివాలయాల వారిగా 522 సబ్‌సెంటర్లు ఉన్నాయి.

పిహెచ్‌సిల్లో సేవలను తెలియజేయండి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసూతి ఆపరేషన్లు, ఇతర పరీక్షలు నిర్వహిస్తున్నాం. మూడు నుంచి నాలుగు బెడ్స్ ఉన్న సుమారు 30 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రతి నెలా 151 నుంచి 201 డెలివరీలు చేస్తున్నాం.

ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది, కొత్త పిహెచ్‌సిలు?

ప్రస్తుతానికి అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పోస్టుల భర్తీ జరిగిపోయింది. అయితే కొత్తగా తీసుకున్న సిబ్బందికి శిక్షణ అనంతరం పూర్తిస్థాయిలో ఆరోగ్య కేంద్రాల్లో నియమిస్తాం. నక్కపల్లి, చోడవరం, ఎలమంచిలి, కోటవురట్ల కేంద్రాల్లో నాలుగు కో లోకేటెడ్ పిహెచ్‌సిలు, గొలుగొండ మండలం చీడిగుమ్మలలో కొత్తగా ఒక పిహెచ్‌సి ఏర్పాటు చేశారు.

ఆస్పత్రిలో మందుల కొరత ఉందా?

ప్రస్తుతానికి జిల్లాలో మందుల కొరత ఎక్కడా లేదు. అయితే సెంట్రల్ డ్రగ్ స్టోర్ నుంచి మందులు తెచ్చుకోవడంలో కొంత ఆలస్యమౌతోంది. ఆసుపత్రులలో మందుల అవసరాలను బట్టి పూర్తిస్థాయిలో సరఫరా చేస్తున్నాం.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పూర్తిస్థాయిలో వసతులున్నాయా ?

మొత్తం 46 పిహెచ్‌సిలకు గాను, దాదాపు 30 కేంద్రాల్లో మౌలిక వసతులు ఉన్నాయి. మిగిలిన వాటిలో సిబ్బంది నియామకం, బేసిక్ సర్వీస్, శిక్షణ, మౌలిక సదుపాయాల కల్పనకు నేషనల్ స్టాండర్డ్ ప్రకారం ఒపి, ఇన్ పేషెంట్స్ కావలసిన వసతి, సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నాం.

ఆసుపత్రి అభివృద్ధి నిధులు విడుదల, వినియోగం గురించి చెప్పండి?

ప్రస్తుతం కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వివిధ ఆపరేషన్లను ఆరోగ్యశ్రీతో అనుసంధానం చేశాం. దీనివల్ల ఆసుపత్రికి నిధులు సమకూరే అవకాశం ఉంది. ఈ నిధులతో ఆసుపత్రుల్లో అత్యవసర సేవలకు కావాల్సిన సౌకార్యలను సమకూరుస్తున్నాం. ఆసుపత్రుల అభివృద్ధి కమిటీలకు ప్రభుత్వం నుంచి కూడా నిధులు రావాల్సి ఉంది.

గ్రామీణ ప్రాంత రోగులకు విశేష సేవలు

100 పడకల నుంచి జిల్లా ఆసుపత్రికి స్థాయికి ఎన్‌టిఆర్ ఆసుపత్రి అభివృద్ధి

ఎన్‌టిఆర్ ఆసుపత్రి

ఓపి కోసం క్యూలైన్లలో నిల్చున్న రోగులు

ప్రజాశక్తి -అనకాపల్లి

అనకాపల్లి జిల్లా కేంద్రంలో ఉన్న ఎన్‌టిఆర్ ప్రభుత్వ ఆసుపత్రి గ్రామీణ ప్రాంత రోగులకు ఆరోగ్య ప్రదాయినిగా భాసిల్లుతోంది. ఉమ్మడి విశాఖ జిల్లాలో పదిహేను మండలాలకు చెందిన రోగులు ఈ ఆసుపత్రి సేవలను అందిస్తోంది. ప్రధానంగా జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న ఈ ఆసుపత్రి రోడ్డు ప్రమాదాల్లో క్షతగాత్రులకు పెద్ద దిక్కుగా ఉంది. అయితే ఆసుపత్రికి వచ్చే రోగులకు సేవలు అందించేందుకు అవసరమైన వసతి, సౌకర్యాలు అందుబాటులో ఉన్నప్పటికీ, నిపుణులైన వైద్యులు, సిబ్బంది కొరత వల్ల ఆశించిన స్థాయిలో వైద్యసేవలు అందించలేని పరిస్థితిలో నెలకొంది.

అనకాపల్లిలోని ఎన్‌టిఆర్ జిల్లా ఆసుపత్రి ఏర్పాటు, వందపడకల స్థాయి వరకు దాన్ని అభివృద్ధి చేయడంలో మాజీ మంత్రి దాడి వీరభద్రరావు విశేష కృషి ఉందని చెప్పక తప్పదు. రెండున్నర దశాబ్దాల కిందట సుమారు రూ.4 కోట్లు ప్రపంచ బ్యాంకు నిధులు ఆస్పత్రి అభివృద్ధికి మంజూరయ్యాయి. అయితే వాటిని సకాలంలో సద్వినియోగం చేసుకోలేని స్థితిలో వెనక్కి మరలుతున్న సమయంలో అనకాపల్లి స్కూల్‌బాగ్ పార్క్ స్థలంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి నాడు దాడి వీరభద్రరావు చొరవ తీసుకున్నారు. చెరువు గర్భంలో నిర్మాణాలు చేయకూడదని ప్రభుత్వ నిబంధనలు ఉన్నా, అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ఒప్పించి, ప్రత్యేక ఉత్తర్వులు ద్వారా ఎన్టీఆర్ ఆసుపత్రి నిర్మాణానికి దాడి వీరభద్రరావు కృషి చేశారు. తొలిరోజుల్లో వివిధ విభాగాల్లో నిష్ణాతులైన డాక్టర్లను, నిమ్స్ వైద్యుల బృందాన్ని అనకాపల్లికి రప్పించి, వారి ద్వారా ఈ ప్రాంత పేద రోగులకు ఏడాదిపాటు వైద్యసేవలు అందించేందుకు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించేలా కృషి చేశారు. ఎన్‌టిఆర్ ఆసుపత్రి అభివృద్ధిలో దాడి వీరభద్రరావు కృషి, చొరవకు మెచ్చుకున్న అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు ఉత్తమ ఎమ్మెల్యే అవార్డు కూడా అందించింది. అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయిలో రోగులకు వైద్యసేవలు అందించింది. ఉమ్మడి విశాఖ జిల్లాలో పదిహేను మండలాలకు చెందిన రోగులు నేటికీ ఈ ఆసుపత్రి సేవలను

ఎన్టీఆర్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రం

వినియోగించుకుంటున్నారు.

250 పడకల స్థాయికి అభివృద్ధి

ఈ ఆసుపత్రిని 2012లో జిల్లా ఆసుపత్రిగా ప్రకటించి, అప్పటి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో 250 పడకలకు అప్‌గ్రేడ్ చేశారు. ఐసియు, ఎన్ఆర్‌సి, ఎస్ఎన్‌సియు, చిన్నపిల్లల విభాగం వంటి 14 విభాగాల ఏర్పాటుతో దీని సేవలు మరింత విస్తరించాయి. రక్తనిధి, సిటీ స్కానింగ్, అల్ట్రా సౌండ్ స్కానింగ్‌తో పాటు అత్యాధునిక వ్యాధినిర్ధారణ పరీక్షల విభాగం కూడా ఉంది. నాటి నుంచి నేటి వరకు రోజుకు సగటున వెయ్యి మంది వరకు రోగులు వివిధ విభాగాల్లో అవుట్ పేషెంట్లుగా వైద్యసేవలు పొందుతున్నారు. ఎంతోమంది ప్రముఖ వైద్యులు అనకాపల్లి ఆసుపత్రిలో వైద్యసేవలు అందించడంతోపాటు, అనంతరం పట్టణంలోనే సొంత ఆసుపత్రులు ఏర్పాటు చేసుకొని స్థిరపడ్డారు. ప్రస్తుత అనకాపల్లి ఎంపీ డాక్టర్ బివి సత్యవతి కూడా ఎన్‌టిఆర్ ఆసుపత్రిలో సేవలందించిన వారే.

నెలసరి సగటున 350 డెలివరీలు

అనకాపల్లి ఎన్‌టిఆర్ ఆసుపత్రి ప్రసూతి సేవలకు పెద్దదిక్కుగా ఉంది. వైద్యం ఖరీదైన నేటి రోజుల్లో గ్రామీణ ప్రాంత గర్భిణులు డెలివరీలకు ఈ ఆస్పత్రిని ఆశ్రయిస్తుంటారు. ప్రతినెలా 350 వరకు ఆస్పత్రి డెలివరీలు జరుగుతున్నాయంటే గ్రామీణ ప్రాంత గర్భిణులు ఈ ఆస్పత్రిపై ఎంతగా ఆధారపడుతున్నారో స్పష్టమౌతోంది. నెలసరి డెలివరీల్లో సగటున వంద దాకా సిజేరియన్లు జరుగుతున్నాయి. సుమారు 35 వరకు కంటి ఆపరేషన్లు, జనరల్ విభాగంలో 40వరకు ఇతరత్రా చిన్నాచితకా ఆపరేషన్లు ఇక్కడ జరుగుతున్నాయి. ప్రధానంగా జాతీయ రహదారిని ఆనుకుని ఉండడంతో, నెలలో కనీసం వంద వరకు రోడ్డు ప్రమాదాల బారిన పడిన వారు తక్షణం వైద్యసాయం కోసం ఇక్కడికి వస్తుంటారు.

వైద్య కళాశాలకు అనుసంధానించాలి

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రాజమండ్రి, ఏలూరు, విజయనగరం, తెనాలి, నంద్యాల, మచిలీపట్నం ఆసుపత్రులను వైద్య కళాశాలలకు అనుసంధానం చేసేందుకు ప్రతిపాదించింది. దీనివల్ల తగిన వైద్యులు, సాంకేతిక సిబ్బంది, మందుల కొరత లేకుండా ఉంటుంది. అలాగే అనకాపల్లి జిల్లా ఆస్పత్రిని కూడా ఆంధ్ర మెడికల్ కళాశాలకు అనుసంధానం చేస్తే, ఇది రోగుల పాలిట వరం అవుతుందని చెప్పక తప్పదు. ఆ దిశగా ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సిటీ స్కాన్ రూమ్

అన్ని వైద్య పోస్టులూ భర్తీ చేశాం

జిల్లా మంత్రి గుడివాడ అమర్నాథ్ సహకారంతో ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రిలో ఫోరెన్సిక్ డాక్టర్ మినహా అన్ని పోస్టులు పూర్తిస్థాయిలో భర్తీ చేశాం. సిటీ స్కాన్, ఎమ్మారై స్కానింగ్ మిషన్లకు ప్రతిపాదనలు ఆరోగ్యశాఖ కమిషనర్‌కు పంపించాం. త్వరలోనే వస్తాయి. సిబ్బంది విషయానికొస్తే లాంగ్ స్టాండింగ్‌లో ఉన్న 12 మంది స్టాఫ్ నర్సులు బదిలీ అయ్యారు. వారి స్థానంలో కొత్తగా ఐదుగురు వచ్చారు. ఇంకా ఏడుగురు స్టాఫ్ నర్స్ సిబ్బందిని భర్తీ చేయాల్సి ఉంది. ఆసుపత్రిలో ఓపి టికెట్ల కోసం క్యూలైన్లో నిలబడకుండా ఆభా (ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్) పద్ధతిలో చికిత్సలు అందిస్తున్నాం. ఈ పద్ధతిలో ప్రభుత్వమే ప్రతి పేషెంట్‌కు క్యూ నెంబరు ఇవ్వడం జరుగుతుంది. దీనిని స్కానింగ్ చేసుకోవడం ద్వారా పేషెంట్ ఏ డాక్టర్ దగ్గరికి వెళ్లాల్సింది తెలియజేస్తుంది.

- డాక్టర్ శ్రావణ్ కుమార్,
డిసిహెచ్‌ఎస్ అండ్ సూపరింటెండెంట్, అనకాపల్లి ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి

గ్రామీణ ప్రాంత రోగుల వైద్యానికి భరోసా 'అక్షయ'

ప్రజాశక్తి - నర్సీపట్నం టౌన్ :నర్సీపట్నం పట్టణంతోపాటు గ్రామీణ ప్రాంత రోగులకు వైద్యసేవల పరంగా భరోసాగా ఉంటూ అక్షయ ఆసుపత్రి మెరుగైన, నాణ్యమైన వైద్యసేవలను అందిస్తోంది. నర్సీపట్నం పెద్ద బొడ్డేపల్లిలో సువిశాలమైన ప్రాంగణంలో అక్షయ హాస్పిటల్ నిర్మించారు. కీళ్ళ వ్యాధులతో బాధపడుతున్న రోగులకు నర్సీపట్నంలోనే మొట్టమొదటిసారిగా డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా నిబంధనల ప్రకారం వైద్య సేవలు అందిస్తోంది అక్షయ ఆసుపత్రి. ఆరోగ్యశ్రీ ద్వారా ఎటువంటి ఖర్చు లేకుండా అనేక సేవలు అందిస్తున్నారు. ప్రత్యేకంగా జనరల్, సర్జికల్ విభాగాలను పురుషులు, మహిళలకు వేర్వేరుగా ఏర్పరిచి ఆరోగ్యశ్రీలో అర్హులైన వ్యాధిగ్రస్తులకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారు.

అక్షయ హాస్పిటల్ నర్సీపట్నంలోని మహోన్నత మెడికల్ హబ్‌గా వెలుగొందుతోంది. ప్రత్యేకమైన వార్డులలో రోగులకు వసతి సౌకర్యాలను కల్పించడంతోపాటు నిరంతర వైద్యులు, సిబ్బంది పర్యవేక్షణలో రోగులకు అక్షయ ఆసుపత్రిలో మెరుగైన సేవలను అందిస్తున్నారు. పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించడమే లక్ష్యంగా ఎంతో కషితో అక్షయ ఆస్పత్రి నిర్మించినట్లు అక్షయ ఆస్పత్రి ఫౌండర్ మల్లిక్ సుర్ల తెలియజేశారు. థైరాయిడ్, ఆర్థోపెడిక్ సేవలు, ఎముకల గాయాలతో బాధపడే రోగులకు సిమెంట్ కట్లు, ఇంప్లాంట్, రిమూవల్ ఆర్థోపెడిక్, అపెండిక్స్, హెర్నియా, హైడ్రోసెల్, వివిధ రోగులకు

అక్షయ ఆసుపత్రి, నర్సీపట్నం

సంబంధించి జనరల్ సర్జరీ సేవలను పూర్తి ఉచితంగా అందిస్తున్నటు డాక్టర్ మల్లిక్ సుర్ల వెల్లడించారు. జనరల్, సర్జరీ విభాగాలలో వైద్య సేవలు అందిస్తున్నామని, గతంలో ఆరోగ్యశ్రీలో వివిధ రోగాలకు ఉచిత శస్త్రచికిత్స కొరకు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఒడిదొడుకులకు లోనయ్యే ప్రజలు ఇబ్బంది పడుతుండటం చూసి అక్షయ ఆసుపత్రి నిర్మాణం చేపట్టామన్నారు. గతకాలంలో ఆర్థోపెడిక్ సర్జరీలకు విశాఖపట్నం కాకినాడ తదితర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. అటువంటిది ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యం అందించాలనే లక్ష్యంతో అక్షయ ఆసుపత్రిని నిర్మించినట్లు డాక్టర్ మల్లిక్ సుర్ల తెలిపారు. గత తొమ్మిది సంవత్సరాల నుండి పేద ప్రజలకు కీళ్ళ వ్యాధిగ్రస్తులకు వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. సుదూర ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకునే పనిలేదన్నారు. ఇప్పుడు మన నర్సీపట్నం అక్షయ ఆసుపత్రిలోనే వైద్యసేవలు అందిస్తున్నట్లు తెలిపారు. జనరల్ విభాగంలో నర్సీపట్నం ప్రాంత ప్రజలకు ఆరోగ్యశ్రీ ద్వారా సేవలందిస్తున్నారు. ఆరోగ్యశ్రీ విషయంలో ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలను అమలు చేస్తూ ఫలితాలు పొందేలా ప్రజలకు సేవలు అందిస్తున్నామన్నారు. ఈ ఆసుపత్రిలో పూర్తి సౌకర్యాలతో సేవాభావంతో రోగులకు వైద్య సేవలు అందిస్తున్నామని, నిరంతరం ఇన్, అవుట్‌పేషెంట్ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లులో కీళ్ల వ్యాధులకు చికిత్స అందిస్తున్నారు.

డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, ఏజెంట్లకు, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...
డాక్టర్ బొంతు జగదీష్‌బాబు
యమ్.డి.ఎస్.
అసిస్టెంట్ ప్రొఫెసర్, జనరల్ డెంటల్ సర్జన్,
పిల్లల దంత వైద్య నిపుణులు
డాక్టర్ కొరుప్రోలు బిందుశ్రీ
బి.డి.ఎస్.
జనరల్ డెంటల్ సర్జన్
నర్సీపట్నంలో ఓ.పి.జి. సదుపాయం గల ఏకైక దంత వైద్యశాల
సహస్ర మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాల
కోర్టురోడ్డు, తురకబడి వద్ద, నర్సీపట్నం.
ఫోన్ : 08932-236644,
సెల్ : 8523868587

MOTHER AND CHILD CARE
Cradle by UMANARAYANA HOSPITAL
ఉమానారాయణ తల్లి పిల్లల హాస్పిటల్
OUR SPECIALITY
- ADVANCED NEW BORN CARE WITH ADVANCED PHOTOTHERAPY.
- WARMER & C-PAP WITH CARDIAC MONITORING.
- VACCINATION.
- ADVANCED DENGUE & SCRUB TYPHUS MANAGEMENT FOR ALL AGES.
- PRECIOUS PRE-TERM , LOW BIRTH WEIGHT DELIVERIES.
- ADVANCED OPERATION THEATER.
- PLASTIC SURGERY.
- GENERAL SURGERY.
- HAIR TRANSPLANTATION.
- E.N.T (TRAUMA AND FACIAL RECONSTRUCTION)
24HR emergency service
9949791413
A Man You Can Trust For Quality Treatment
డా॥ పుల్లేటికుర్తి మల్లికార్జునరావు
Reg:No- 82754 M.B.B.S., D.C.H
NEONATOLOGIST AND PAEDIATRICIAN
5 రోడ్ల జంక్షన్, కే.డి.పేట రోడ్, సబ్ రిజిస్టర్ ఆఫీస్ ప్రక్కన, నర్సీపట్నం

డాక్టర్స్‌డే సందర్భంగా సహ వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, మిత్రులకు, డాక్టర్స్ డే శుభాకాంక్షలు
ఎం. నీలవేణి మెడికల్ సూపరింటెండెంట్
డా॥కె.సత్యన్నారాయణ మత్తు వైద్యులు
డా॥ నరేంద్ర మత్తు వైద్యులు
డా॥ సువర్ణ చర్మవ్యాధి నిపుణులు
డా॥ స్వాతి పేథాలజిస్ట్
డా॥ అలేఖ్య కళ్ళవ్యాధి నిపుణులు
డా॥ మల్లిక్ ఎముకల వ్యాధి నిపుణులు
డా॥ ఎం.చేతన స్త్రీ వ్యాధి నిపుణులు
డా॥ లత జనరల్ ఫిజిషియన్
డా॥ పద్మిని స్త్రీ వ్యాధి నిపుణులు
డా॥ జగదీష్ జనరల్
డా॥ శశి జనరల్
డా॥ గౌతమి స్త్రీ వ్యాధి నిపుణులు
డా॥ శిరీష జనరల్
నర్సీపట్నం 150 పడకల ఏరియా ఆసుపత్రి
సూపరింటెండెంట్, మెడికల్ ఆఫీసర్ వైద్యులు మరియు సిబ్బంది నర్సీపట్నం, అనకాపల్లి జిల్లా.

ఆరోగ్యమే మహాభాగ్యం
ఆక్సిజన్ జీవవాయువు
OXYGEN the breath of life 24/7
అరకు స్పెషాలిటీ హాస్పిటల్
Araku Speciality Hospital
డాక్టర్స్‌డే సందర్భంగా సహ వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...
మెయిన్‌రోడ్, అరకు, సంతబయలు
వివరాలకు Ph : 08936 - 299977
మన్యంలో మొదటి సారిగా
డా॥ విజయ్ నరంజి Dr. Vijay Naranji
జనరల్ సర్జన్
Laparoscopic and Laser surgeon MBBS,MS, FIDM, FIAGES.(RMC,KKD)
డా॥ కిరణ్ ముత్తాబత్తుల Dr. Kiran Muthabathula
MBBS, DMRD
జనరల్ & ఇంటర్‌వెన్షనల్ రేడియాలజిస్ట్
General & Interventional Radiologist
(CMC,LUDHIANA)
డా॥ యడ్ల షర్మిళ Dr Yedla Sharmila
MBBS, RMC, Kakinada.
డా॥ రాంబాబు పాంగి Dr. Rambabu Pangi
MBBS, RIMS, SKLM
డా॥ నిషిత శ్యామ్ గడ్డం Dr Nishitha Shyam Geddam
MBBS, (CMC, LUDHIANA)
రోగ నిర్ధారణ ముఖ్యం
ఆక్సిజన్ డయాగ్నోస్టిక్స్
మా వద్ద అన్నిరకముల రక్త పరీక్షలు చేయబడును
అన్నీ ఒకే చోట
ఆక్సిజన్ ఫార్మసీ
మా వద్ద అన్నిరకముల మందులు లభించును

రాజు దంతవైద్యశాల
బి.ఆర్.వి. కాంప్లెక్స్, 1వ ఫ్లోర్,
మంగీలాల్ స్వీట్స్ ఎదురుగా,
నర్సీపట్నం, విశాఖ జిల్లా - 531 116
డా॥ రాజా అంకంరెడ్డి, B.D.S.
M.D.S. (Periodostist), Implantologist
డా॥ మల్లీశ్వరి అంకంరెడ్డి, B.D.S.
డెంటల్ సర్జన్
9030676720
7382192306

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
Dr. YLVS Raju
MBBS, D.Ortho (State Topper)
(DNB Ortho) KIMS-HYD
Reg. No. 70902
Dr. G.Alekhya Divya
BDS
(Dental Surgeon)
Reg. No. A 14255
- కీహోల్ సర్జరీ
- ట్రోమా
- మోడ్రన్ ట్రోమా
- వెన్నుముక సర్జరీ
- కీళ్ళ మార్పిడి
- రూట్‌కెనాల్ ట్రీట్‌మెంట్
- బ్లీచింగ్, ఇంప్లాంట్స్, ఫ్లాప్ సర్జరీ
- ఫ్లోరైడ్ చికిత్స, పిప్పిపళ్ళకు సిమెంట్
- ఎత్తు, వంకర పళ్ళకు క్లిప్పులు
- పళ్ళు తీయకుండా సరిచేసే చికిత్స
- కట్టుడు పళ్ళు, శాశ్వతంగా అమర్చుట
- గారపట్టిన పళ్ళను శుభ్రపరచుట
- రక్తము కారుతున్న చిగుళ్ళకు చికిత్స
- నోటి దుర్వాసనకు పరిష్కారం
We care your health
V.V.S. Nursing Home
Orthopaedic & Dental
17-216, Opp : Old Post Office, Pettavari Street, Krishna Bazar
NARSIPATNAM - 531 116. Ph : 08932 23663, Emergency No. 9885353002

SRI LALITHA NURSING HOME
CHOOSE SAFE & BE SAFE
Doctor's Day Greetings...
SRI LALITHA MULTI-SPECIALITY HOSPITAL
K.P.Peta Road, Narsipatnam, Ph : 08932-235210,
Cell : 9618551521, E-Mail : srilathanursinghome@gmail.com
Dr. A.Suryanarayan
MBBS MS (Gen.Surgery)
37 Years of Experience in Treating Medical and Surgical Diseases
Dr. A.Sree Devi
MBBS MD
35 Years of Experience in Treating General and Gynaecology Diseases
Dr. A.Sruthi
MBBS MD (DVL)
Fellowship in Cosmetology Laser & Hair Rejunlivation Specialised in Treating
Dr. A.Hanu Tej
MBBS MS (Ortho)
Fellowship in Arthoscopy and Sports Medicine Specialized in treating Accident and Sports Injuries

శ్రీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్

SBI ప్రక్కన, మెయిన్‌రోడ్
పాడేరు, అల్లూరి జిల్లా.

డాక్టర్స్‌డే సందర్భంగా సహ వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...

డాక్టర్ తమర్బ నర్సింగరావు
రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యులు, ఆంధ్రప్రదేశ్

శ్రీమతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి
పాడేరు శాసనసభ్యురాలు
వై.ఎస్.ఆర్.సి.పి. అల్లూరి జిల్లా అధ్యక్షురాలు

మోకాలి నొప్పికి అధునాతన చికిత్స

డాక్టర్ హనుతేజ్, ఆర్థోపెడీషియన్

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : మోకాలి మార్పిడికి ప్రత్యామ్నాయంగా అధునాతన చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. అవి ప్లేట్‌లెట్-రిచ్ ప్లాస్మా (పిఆర్‌పి), స్టెమ్ సెల్ థెరపీ ద్వారా చికిత్స చేస్తారు.

మోకాళ్ల నొప్పులు 45 ఏళ్లు పైబడిన మగ,ఆడ ఇద్దరిలోనూ వచ్చే చాలా సాధారణ సమస్య. మోకాలి ఆర్థ్రైటిస్ నాలుగు దశల్లో పురోగమిస్తుంది. దశను బట్టి, వ్యాధి మరింత పురోగతిని ఆపడం లేదా తగ్గించడం సాధ్యమవుతుంది.

ప్లేట్‌లెట్-రిచ్ ప్లాస్మా (పిఆర్‌పి) థెరపీ అనేది ఇతర ఇన్వాసివ్ పద్ధతులతో పోలిస్తే తక్కువ దుష్ప్రభావాలతో కూడిన సురక్షితమైన, నొప్పిలేకుండా ఉండే ప్రక్రియ. ఈ ప్రక్రియలో రోగిస్వంత రక్తం నుండి అవసరమైన ప్లాస్మా కణాలను సంగ్రహిస్తారు. ఇవి మధులాస్థి పునరుత్పత్తికి ప్రయోజనకరంగా ఉంటాయి. అప్పుడు ప్లాస్మా కణాలు ప్రభావిత జాయింట్‌లోకి ఇంజెక్ట్ చేయబడతాయి. వ్యాధి అధునాతన దశలకు స్టెమ్ సెల్ థెరపీ ఒక అద్భుతమైన ప్రత్యామ్నాయం. దెబ్బతిన్న మదులాస్థిని తొలగించడానికి, మదులాస్థి పెరుగుదలను పెంచే కొండ్రాల్ పిక్ అని పిలవబడే ప్రక్రియను నిర్వహించడానికి ఉమ్మడిగా ఒక చిన్న కెమెరాను ప్రవేశపెట్టి చికిత్స చేస్తారు. ఇది డే కేర్ విధానం. రోగులు 2-4 రోజులలో నడక ప్రారంభించవచ్చు. జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీ చేయించుకోవడానికి ఇష్టపడని వ్యక్తులకు ఇది ఒక ఆచరణీయ ఎంపిక. రోగి కీళ్లను రక్షించడానికి, తగిన చికిత్స ఎంపికలను అన్వేషించడానికి కీళ్లనొప్పుల దశను తెలుసుకోవడం చాలా ముఖ్యం.

లైఫ్ కేర్ మెడికల్ సెంటర్

రక్త పరీక్షలు
థైరాయిడ్
ఇ.సి.జి
డిజిటల్ ఎక్స్-రే
కేన్సర్ నిర్ధారణ పరీక్షలు
హోమ్ కలక్షన్ చేయబడును

Cell : 9000295979
Ph: 08932 - 236659

పాతకోర్టు దగ్గర, తురకబడి
నర్సీపట్నం, అనకాపల్లి జిల్లా.

శంకర్ నేత్రాలయ

ప్రాథమిక కంటి ఆసుపత్రి

కంప్యూటర్ పై కంటి పరీక్షలు & కాంటాక్ట్‌లెన్స్ క్లీనిక్



డా॥ కె.రమేష్ Phd
డాక్టర్ ఆఫ్ ఆప్తోమేటర్

ప్రతిరోజు కంప్యూటర్ పై కంటి పరీక్షలు చేయబడును

రైతుబజారు ఎదురుగా,
కోటవురట్ల రోడ్డు
పెద్దబొడ్డేపల్లి,
నర్సీపట్నం, అనకాపల్లి జిల్లా.
సెల్: 7036332336

తలనొప్పి, మెడ నరాల నొప్పులు, కంటి మసకలు, చత్వారము, కంటి దురదలు, కంటి మంటలు, కంటి నుండి నీరు కారుట మొదలగు కంటి వ్యాధులకు కంప్యూటర్ ద్వారా కంటి పరీక్షలు చేయబడును మరియు కళ్ళ జోళ్ళు ఇవ్వబడును.

చిన్న పిల్లల దృష్టి లోపాలకు ప్రత్యేక కంటి పరీక్షలు నిర్వహించుట, నివారణ మార్గాలు తెలియపర్చుట

సంప్రదించు వేళలు: ప్రతి రోజు ఉ॥ 9.00 గం॥ల నుండి రాత్రి 7.00 వరకు.

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు

డా॥ శరత్ చంద్ర M.D.
బిపి, షుగర్, గ్యాస్ట్రిక్, ఆస్తమా మొ॥ వ్యాధులకు చూడబడును
ప్రతి ఆదివారం ఉదయం 10:00 గం॥ల నుండి మధ్యాహ్నం 12:00 గం॥ల వరకు

డా॥ హేమాకాంత్ M.D. DVL చర్మవ్యాధుల వైద్య నిపుణులు
ప్రతి సోమవారం ఉదయం 11:00 గం॥ల నుండి 1:00 గం॥ వరకు

డా॥ జి. సరిత M.S. DGO
General Surgeon (GND) Gynecologist
ప్రతి మంగళవారం సాయంత్రం 3:00 గం॥ల నుండి 5:00 గం॥ వరకు

డా॥ జి.ఎస్.పి.కృష్ణమూర్తి M.S. (ENT) ENT Head & Neck Specialist
ప్రతి బుధవారం మధ్యాహ్నం 1:00 గం॥ల నుండి 2:00 గం॥ వరకు

డా॥ యమ్. రామచంద్రుడు M.S. (Ortho)
ప్రతి శుక్రవారం సాయంత్రం 4:00 గం॥ల నుండి 6:00 గం॥ల వరకు

డా॥ జి. హైమావతి BDS దంత వైద్య నిపుణులు
ఉదయం 10:00 గం॥ల నుండి సాయంత్రం 6:00 గం॥ల వరకు

సాంబశివ మెడికల్స్ & జనరల్ స్టోర్స్
ఆదివారం సంత ప్రక్కన, సబ్బవరం, సెల్ : 9985522507, 9603240386

డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, మెడికల్ సిబ్బందికి, ప్రజలకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలు

జె.ఎ.నాయుడు
R.M.P. DOCTOR

సాయిలక్ష్మి మెడికల్స్
మెయిన్‌రోడ్డు, బుచ్చయ్యపేట
బుచ్చయ్యపేట మండలం, అనకాపల్లి జిల్లా.
సెల్: 9849540153

డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, మెడికల్ సిబ్బందికి, ప్రజలకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలు

జంపా బాలకృష్ణ
R.M.P. DOCTOR

శ్రీ సాయిదుర్గ మెడికల్ & జనరల్ స్టోర్
బుచ్చయ్యపేట
బుచ్చయ్యపేట మండలం, అనకాపల్లి జిల్లా.
సెల్: 9618793368

డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, ఏజెంట్లకు, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...

డాక్టర్ బి.శ్రీరామమూర్తి
(BSC, LA, MS)

శ్రీ కనకమహాలక్ష్మి క్లినిక్ రిజిష్టర్డ్ నెం. 4764
వడ్డాది, బుచ్చెయ్యపేట మండలం. సెల్ : 9491551592
బావిశెట్టి రమణబాబు కాంపౌండర్

డాక్టర్స్ డే శుభాకాంక్షలు

డా॥ ఎ.నారాయణరావు
జిల్లా అధ్యక్షుడు, గ్రామీణ జిల్లా సంపూర్ణ సంరక్షణ సంఘం

డా॥ ఎ.అమరనాథ్
D.M.L.T, D.M.P.H.A.
రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్

శ్రీసాయి విజయలక్ష్మి మెడికల్ సెంటర్
మెయిన్‌రోడ్, రావికమతం. 9985191318

డాక్టర్స్ డే శుభాకాంక్షలు

డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, సహాయకులకు, ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు

డా॥ వి.వి.బి.సుబ్రమణ్యం MBBS
డా॥ డి.నిర్మల MBBS
మరియు పి.హెచ్.సి. సిబ్బంది-చోడువాడ
కె.కోటపాడు మండలం, అనకాపల్లి జిల్లా.

Happy Doctor's Day

Dr.M.V.BENERJE
M.S. General Surgeon

DR.BENERJE'S MEDIKON HOSPITALS



Near RTC Complex, Anakapalli

డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, ఏజెంట్లకు, మిత్రులకు, డాక్టర్స్ డే శుభాకాంక్షలతో...

డా॥ రాజాన అప్పలనాయుడు
అధ్యక్షులు, ఐ.ఎం.ఎ. చోడవరం బ్రాంచి

డా॥ బండారు సత్యనారాయణ కార్యదర్శి
ఐ.ఎం.ఎ. చోడవరం బ్రాంచి

డా॥ పూసర్ల శకుంతలరావు కోశాధికారి
ఐ.ఎం.ఎ. చోడవరం బ్రాంచి

డా॥ కె.జగ్గారావు	డా॥ కె.రంగనాయకులు	డా॥ కె.రాధిక
డా॥ ఎస్.రాజేష్	డా॥ రేబాక బంగారు కృష్ణ	డా॥ కె.ఇందిరాదేవి
డా॥ పూసర్ల రమ	డా॥ కె.దుర్గాప్రసాద్	డా॥ కె.రామారావు
డా॥ ఎన్.నాగేంద్రబాబు	డా॥ ఎస్.శారద	డా॥ కె.స్వప్న
డా॥ విజయలక్ష్మి	డా॥ పార్వతి	డా॥ దేవరపల్లి రవి
డా॥ ఎ.బాపిరాజు	డా॥ ఎస్.రామ్‌దేవ్	డా॥ సిహెచ్.శ్రీనివాస్ వి.మాడుగుల
	డా॥ ఎల్. హరిబాబు	డా॥ కె.సతీష్‌కుమార్

చోడవరం బ్రాంచి డాక్టర్స్ అసోసియేషన్-చోడవరం మండలం

స్ఫూర్తి ప్రదాత.. కొరటాల

జూలై 1, కొరటాల సత్యనారాయణ వర్ధంతి సందర్భంగా ..

తొలితరం కమ్యూనిస్టు నేతల్లో కామ్రేడ్ కొరటాల ప్రముఖులు. స్వాతంత్ర్యానికి ముందే విద్యార్థి ఉద్యమాల్లో చురుగ్గా ఉంటూ తదనంతరం కమ్యూనిస్టు పార్టీలోకి వచ్చారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శిగా, పొలిట్‌బ్యూరో సభ్యునిగా బాధ్యతలు నిర్వహించిన కొరటాల వ్యవసాయ కార్మిక, రైతు ఉద్యమాల్లో ఘనతికెక్కారు. వృత్తిదారుల సమస్యలపై అవిరళ కృషి చేశారు. ఏ సమస్యనైనా లోతుగా అధ్యయనం చేసి, డిమాండ్లు రూపొందించి, వాటి సాధనకు పోరాట, ఆందోళనా కార్యక్రమాలు చేపట్టడం కొరటాల ప్రత్యేకత.. తద్వారా ఆయా వర్గ ప్రజల మన్ననలను చూరగొనేవారు. చేనేత సమస్యలను చేపట్టి వారిలో ఒకరిగా మారిపోయారు. గీత కార్మికుల సమస్యలపైనా ఆయనకు సమగ్ర అవగాహన ఉంది. జులై 1న ఆయన వర్ధంతి. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు.. ఆయనతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు.

రాష్ట్ర యువజన సంఘం (డివైఎఫ్ఐ) బాధ్యతలు చేపట్టడానికి 1984లో నేను నాటి రాష్ట్ర కేంద్రమైన విజయవాడ వచ్చినప్పటి నుంచి కొరటాలతో ప్రత్యక్ష సంబంధాలు ఏర్పడ్డాయి. పార్టీ తరపున ఆయన యువజనోద్యమాన్ని గైడ్ చేసేవారు. ఆయనిచ్చిన ప్రోత్సాహంతోనే బహుముఖ కార్యక్రమాలు చేపట్టి డివైఎఫ్ఐని చురుకైన రాష్ట్రవ్యాపిత సంఘంగా రూపొందించగలిగాం. సంక్రాంతి ఆటల పోటీలను రాష్ట్రవ్యాపిత ఉద్యమంగా మార్చడంలో ఆయన పాత్ర చాలా ఉంది. నిరుద్యోగ సమస్యపై వినూత్నంగా అంచెలంచెల ఉద్యమం చేపట్టాం. దాని కొనసాగింపుగా చలో హైదరాబాద్‌కి వేలాది మందిని కదిలించి ఆఖరికి ప్రభుత్వోద్యోగాలపై అప్పటి వరకున్న నిషేధాన్ని తొలగింపు చేసుకోగలిగాం. యువజనోద్యమ చరిత్రలో నిలిచి పోయే విధంగా రెండుసార్లు ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర యువజనోత్సవాలు నిర్వహించాం. కామ్రేడ్ కొరటాల ప్రోద్బలంతో అంతర్జాతీయ యువజన సంవత్సరాన్ని దీనికి ఆలంబనగా చేసుకున్నాం. తుపాను, వరదలు, కరువు వంటి ప్రకృతి బీభత్సాలు జరిగినప్పుడు వెనువెంటనే రంగంలోకి దిగి సహాయ కార్యక్రమాలు అందించే విధంగా యువజన సంఘాన్ని ఆయన గైడ్ చేశారు. ఇలాంటి సహాయ కార్యక్రమాల నిమిత్తమే మావోయిస్టుల నిర్బంధం దారుణంగా ఉన్నప్పుడు భద్రాచలం డివిజన్ చింతూరు ప్రాంతంలో వరద సహాయ కార్యక్రమాల్లో అమరజీవి కామ్రేడ్ శ్యామల వెంకటరెడ్డితో కలసి ప్రత్యక్షంగా 20 రోజులు పాల్గొన్నాను. అదొక మరుపురాని అనుభవం. మహబూబ్‌నగర్ జిల్లాలో ఆకలి చావులు సంభవించినప్పుడు కూడా ఇలాగే యువజన సంఘం కార్యకర్తలను అంబలి కేంద్రాల నిర్వహణకు ఆయన సూచన మేరకే పంపాం. యువజనోద్యమంలో పని చేసిన కాలంలో ఇలాంటి అనుభవాలెన్నో కామ్రేడ్ కొరటాలతో కలసి పెనవేసుకుపోతాయి.

ఆ తర్వాత యువజన సంఘం నుంచి రైతు సంఘానికి మారాక కామ్రేడ్ కొరటాలతో కలసి ప్రత్యక్షంగా పనిచేసే అవకాశం వచ్చింది. అప్పుడే ఆయన పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి వరకు ఆయనే రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి. యువజన సంఘంలో ఉండగానే రైతాంగానికి సంబంధించిన అనేక సమస్యలపై మమ్ములను కూడా భాగస్వాములను చేసేవారు. ప్రకాశం జిల్లా రైతుల ఆత్మహత్యలను వెలుగులోకి తెచ్చి దానిపై నాటి ఎన్‌టిఆర్ ప్రభుత్వం కదిలేలా ఉద్యమం చేపట్టారు. అందులో ఆయన ప్రత్యక్ష పాత్రధారి. గ్రామ గ్రామాన జాతాలు నిర్వహించి ఆ సమస్యకు ప్రాధాన్యతను కల్పించారు. మొదట అంగీకరించక పోయినా తదుపరి ప్రభుత్వం దిగొచ్చింది. నాటి జిల్లా కలెక్టర్ జయప్రకాశ్ నారాయణ దీనిపై ప్రభుత్వానికి నివేదిక పంపారు. తర్వాత నీటి వనరుల కల్పనకు అనేక ఎత్తిపోతల పథకాలను చేపట్టడంతో రైతాంగానికి కొంత ఊరట లభించింది. ఇలాంటి ఉద్యమాల ఫలితంగానే నాటి విపి సింగ్ ప్రభుత్వం వామపక్షాల మద్దతుతో రుణమాఫీ పథకం ప్రకటించింది. దీన్ని అమలు చేయించడంలో కొరటాల తీవ్రంగా ప్రయత్నించారు. 1991లో పివి.నరసింహారావు సంస్కరణలను ఆరంభించి రైతాంగంపై అనేక భారాలు మోపారు. ప్రకాశం జిల్లాలో ఆరంభమైన ఆత్మహత్యలు తదనంతరం రాష్ట్రవ్యాపిత మయ్యాయి. సంస్కరణల మొదటి దెబ్బ రైతాంగంపైనే పడింది. ఎరువులపై సబ్సిడీ తగ్గించి రేట్లు పెంచారు. అవీ దొరక్క రైతాంగం ఆందోళనకు దిగితే చిలకలూరిపేటలో కాల్పులు జరిగి ఇద్దరు రైతులు మరణించారు. అవే సంస్కరణలను మరింత వేగంగా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయ్యాక కొనసాగించారు. వాటి ఆరంభమూ రైతాంగంపైనే పడింది. 1997లో విద్యుత్, నీటితీరువా రేట్లు పెంచారు. నాడు పశ్చిమగోదావరి జిల్లా కాల్దారిలో కాల్పులు జరిగి ముగ్గురు రైతులు ప్రాణాలు కోల్పోయారు. కొరటాల సూచనపై కామ్రేడ్ బోడేపూడితో కలసి వెంటనే దుర్ఘటన స్థలానికి చేరుకొని రైతులకు సంఘీభావంగా నిలబడ్డాం. ఇలాంటి సందర్భాలలో రైతాంగాన్ని కదిలించి రాష్ట్రవ్యాపితంగా నిరసన ప్రదర్శనలు నిర్వహించాం. అన్ని రైతు సంఘాల్లా కాకుండా మన రైతు సంఘం పేద రైతుల సమస్యలపై ప్రత్యేక కృషి చేయాలనేవారు. అందులో భాగంగానే కౌల్దార్ల సమస్యలు, పాల రైతుల, కూరగాయల రైతుల సమస్యలు తీసుకొని కృషి చేయాలనుకున్నాం. ఇలా రైతాంగ సమస్యలను అధ్యయనం చేయడంలో, వాటికి పరిష్కారాలు చూపించడంలో ఆయనకు ఆయనే సాటి. ప్రజలు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పట్టీ పట్టనట్లు వ్యవహరించే వారిని సున్నితంగా మందలించి కార్యరంగంలోకి దించడానికి సహనంతో ప్రయత్నించేవారు. రైతు సంఘ నిర్మాణాన్ని విస్తరింప చేసుకోవాలంటే దానికి ప్రత్యేకంగా కేడర్ కావాలి. వారిని రోజువారీ పనిలో భాగస్వాముల్ని చేయాలి. నిర్మాణంలో ఇముడ్చుకోవాలి. ఈ కృషిలో కొరటాల తోడ్పాటు అద్భుతం.

2000లో రైతు సంఘం నుండి ప్రజాశక్తి బాధ్యతల్లోకి మారాను. అప్పుడు కూడా ఆయనతో సన్నిహితంగా మెలిగే అవకాశం వచ్చింది. నాడు ఆయన ప్రజాశక్తి సాహితీ సంస్థకు ఛైర్మన్‌గా ఉండేవారు. చాలా చురుగ్గా ఉండేవారు. రాజకీయ కార్యకలాపాలతో ఎంత బిజీగా ఉన్నా ప్రజాశక్తికి తగినంత సమయం కేటాయించేవారు. పత్రిక అభివృద్ధిలో ఆయన పాత్ర ఎన్నదగింది. సుందరయ్య, మోటూరు హనుమంతరావుల తర్వాత ప్రజాశక్తి పెరుగుదలలో కొరటాల పాత్రనే చెప్పుకోవాలి. కొత్త ఎడిషన్లు, జిల్లా టాబ్లాయిడ్స్, సబ్ సెంటర్లు పెట్టడంలో ఆయన పాత్ర చాలా ముఖ్యమైంది. సర్క్యులేషన్ పెంపుదలకు నిరంతరాయంగా తపన పడేవారు. ప్రజాశక్తి ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోకుండా నిలదొక్కుకోవడంలో ఆయన పాత్రను విశేషంగా చెప్పుకోవాలి. ఇలా ఆయన ఏ రంగంలో ఉన్నా ఇది తన పని, ఇది తన పని కాదు అనుకుంటూ యాంత్రికంగా వ్యవహరించేవారు కాదు. ఎక్కడ తన అవసరం ఉన్నా అక్కడ ఆయనుండేవారు.

కామ్రేడ్ కొరటాల ఎమ్మెల్యేగా చేశారు. సీనియర్ రాజకీయ నాయకుడు. అనేక మంది ఉన్నతాధికారులతో, రాజకీయవేత్తలతో మంచి సంబంధాలుండేవి. అనేక మంది ముఖ్యమంత్రులు ఆయనకు బాగా తెలుసు. కానీ అహంకారం ఆయన దరిదాపుల్లోకి కూడా రాలేదు. ఎప్పుడూ నవ్వుతూ, స్నేహంగా ఉండేవారు. చాలా మంది తమకన్నా జూనియర్లతో స్నేహంగా ఉండలేరు. కాని కొరటాలకు వయసుతో నిమిత్తం లేదు. ఎంత చిన్న పిల్లలైనా భుజంపై చేయేసి ఏరా బాబూ అంటూ పలకరించేవారు. అవతలవారు పులకరించి పోయేవారు. ఆయన చిన్నవాళ్లను ఏరా అంటే ఎవరూ అమర్యాదగా తీసుకునేవారు కాదు. అలా పిలవకపోతేనే బాధపడేవారు. అదే ఆయనలోని ప్రత్యేకత. అందరితో వ్యక్తిగతంగా మంచి సంబంధాలుండేవి. కలివిడిగా ఉండేవారు. కార్యకర్తల పట్ల ఆపేక్ష ప్రదర్శించేవారు.

ఎవరికైనా ఏదైనా సమస్య వస్తే కొరటాల దగ్గర స్వేచ్ఛగా చెప్పుకోవచ్చనే భరోసా ఉండేది. అలాంటి చనువును ఆయనిచ్చేవారు. అదే సమయంలో నిర్మాణ చట్రాన్ని దాటేవారు కాదు. తప్పు చేసిన వారిని ఓపిగ్గా సరిదిద్దడానికి ప్రయత్నించేవారు. ఎవరు ఇబ్బంది పడుతున్నా -అది ఆర్థిక సమస్యే కావచ్చు లేదా వ్యక్తిగత, కుటుంబపరమైన సమస్య కావచ్చు- వాటిని పరిష్కరించడానికి తోడ్పడేవారు. కార్యకర్తలతో అలాంటి సన్నిహిత సంబంధాలు చాలా తక్కువ మంది నాయకుల్లోనే చూస్తాం. ఇది కొరటాలలోని ప్రత్యేక కళ.

నిరంతరాయంగా ప్రజల మధ్యనే ఉండటం, వారి గురించే ఆలోచించడం, వారి సమస్యలు తెలుసుకోవడం, వాటికి పరిష్కారాలు వెతకడం కొరటాల నిత్యకృత్యం. అందుకే ఆయన్ను ప్రజల మనిషి అనొచ్చు. పదవున్నా లేకున్నా ఆయన వైఖరిలో ఎలాంటి మార్పూ ఉండేది కాదు. పదవుల కోసం ఏనాడూ తపన పడలేదు.

కార్యకర్తలతో సన్నిహితంగా మెలగడం, వారు చెప్పే విషయాలు వినడం, పరిష్కారాలు సూచించడం కమ్యూనిస్టుగా ఆయనలోని ఒక ప్రత్యేకత. ఇన్ని సుగుణాలున్న కామ్రేడ్ కొరటాల సత్యనారాయణ పేరు విశాఖ ఎడిషన్ భవనానికి పెట్టడం శుభపరిణామం. జులై 1న ఆయన వర్ధంతి సందర్భంగా ప్రజాశక్తి విశాఖ ఎడిషన్ ప్రతి ఏటా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది.

సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త సుమా!

డాక్టర్ అయ్యప్ప, చిన్న పిల్లల వైద్య నిపుణులు

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : సీజన్ నుంచి మరో సీజన్‌లోకి ప్రవేశించే ముందు రకరకాల ఇన్‌ఫెక్షన్లు దాడిచేస్తాయి, చల్లని వాతావరణం వైరస్‌ల పెరుగుదలకు అనుకూలంగా ఉంటుంది. అందువల్ల ప్రస్తుత సీజన్‌లో వైరల్ ఇన్‌ఫెక్షన్లు, జ్వరాల ప్రభావం తీవ్రంగా ఉంటుంది. ప్రతి పదిమందిలో ముగ్గురు లేదా నలుగురికి జలుబు, ఇద్దరు లేదా ముగ్గురికి జ్వరంతో కూడిన వైరల్ ఇన్ఫెక్షన్లు సాదారణంగా వస్తుంటాయి. ఈ నేపథ్యంలో సీజన్ మార్పులో వచ్చే వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ అయ్యప్ప ముచ్చటించగా పలు సూచనలు చేశారు. వివరాలు ఆయన మాటల్లోనే...

వైరల్ ఫీవర్స్ ఎందుకు వస్తాయి ?

వైరల్ ఫీవర్ గాలి ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుంది. కొన్నిసార్లు శ్వాసనాళాల ద్వారా కూడా వ్యాపిస్తుంది. కలుషిత నీరు, ఆహారం తీసుకున్నప్పుడు కూడా వైరల్ ఫీవర్స్ విజంభిస్తాయి. రక్తంలో ఉండే తెల్లరక్త కణాల సంఖ్య క్రమంగా తగ్గడం వల్ల శరీరంలో వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుంది. ఈ ఇన్‌ఫెక్షన్లు, జ్వరాలు, పిల్లల్లో చాలా త్వరగా వ్యాప్తి చెందుతాయి. జన సముదాయం ఎక్కువగా ఉన్నచోట వైరస్ ఎక్కువగా ఎదుర్కోవాల్సి వస్తుంది. అందుకే జ్వరాలు పిల్లల్లో త్వరగా వ్యాప్తి చెందుతాయి.

వైరల్ ఫీవర్ లక్షణాలు ఏమిటి?

వైరల్ ఫీవర్ సోకితే ఒళ్లు నొప్పులు, జ్వరం, నీరసం, నిస్సత్తువ, స్కిన్ రాషెస్, వికారం, తలనొప్పి, ఆకలి మందగించడం, గొంతునొప్పి, ముక్కు కారడం,దగ్గు, గొంతు నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. లక్షణాల తీవ్రత తగ్గడానికి వ్యాధి నుంచి ఉపశమనం కలగడానికి మాత్రమే మందులు ఉపకరిస్తాయి.

వైరల్ ఫీవర్‌కు ప్రథమ చికిత్స ఏమిటి?

వైరల్ ఫీవర్ లక్షణాలలో రెండు మూడు కనిపించినా ఎక్కువగా నీళ్ల తాగించాలి. దీని వల్లన శరీరం డిహైడ్రాషన్‌కు గురికాకుండా ఉంటుంది. త్వరవాత తగినంత విశ్రాంతి ఇవ్వాలి. తేలికపాటి ఆహారం ఇవ్వాలి. తాజా మెంతి వాటర్ తాగించాలి. దీనివల్ల వైరస్ నాశనం అవుతుంది. ఇది వైరస్‌ను ఎక్కువ కాలం బతకనివ్వదు.

ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

వైరల్ ఫీవర్ ఇన్ఫెక్షన్ చాలా త్వరగా వ్యాప్తి చెందుతుంది. కాబట్టి ఆహారం షేర్ చేసుకోవద్దు. సాధారణ వైరల్ ఫీవర్ తొమ్మిది రోజులపాటు ప్రభావం చూపిస్తుంది. చల్లదనానికి సూక్ష్మక్రిముల బారినుండి కాపాడే శరీరభాగాలు శక్తిహీనంగా మారిపోయి. సూక్ష్మక్రిములు సులువుగా శరీరంలోకి ప్రవేశిస్తాయి. కాబట్టి చల్లదనం బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. వర్షంలో వెళ్తే గొడుగు, రెయిన్ కోట్స్ తప్పనిసరిగా వాడాలి. కాచి చల్లార్చిన నీటిని తాగాలి. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వకుండా చూసుకోవాలి. పిల్లల లంచ్ బాక్స్‌లో పండ్లు ఎక్కువగా పెట్టాలి. నూనె పదార్థాలు తక్కువగా ఇవ్వాలి. వర్షంలో తడిసినప్పుడు జలుబు చేస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి, సాధారణంగా ఈ కాలంలో కనిపించే 'గొంతు నొప్పి'కి 90శాతం వైరస్‌లే కారణం, కాబట్టి దానిని తగ్గించేందుకు గోరు వెచ్చటి నీటిలో ఉప్పు వేసుకొని తరుచుగా పుక్కిట పట్టటం, లేదా మార్కెట్లో లభించే యాంటీసెప్టిక్ లోషన్లు నీటిలో వేసుకొని పుక్కిట పట్టటం మంచిది, కొద్దిమందికి స్ట్రెప్టోకాకల్ వంటి బ్యాక్టీరియా వల్ల గొంతునొప్పి రావచ్చు. గొంతు నొప్పి, తగ్గకున్నా, తెల్లటి చీము పొక్కుల వంటివి కనబడుతున్న వైద్యులను సంప్రదించాలి.

రోగ నిరోధక శక్తిని పెంచుకోవడం ఎలా?

వ్యాధి నిరోధక శక్తిని మెరుగ్గా ఉంచడంలో మనం తీసుకునే ఆహారం ఎంతో ప్రధానం. పిల్లలకు చాయ్, బిస్కెట్, సమోసా వంటివి అలవాటు చేయొద్దు. స్నాక్స్ బదులుగా పండ్లు తినిపిస్తే వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుంది. నిమ్మ, నారింజ వంటి సిట్రస్ జాతి ఫలాలను ఇవ్వడం వల్ల ఇన్ఫెక్షన్లను నివారించవచ్చు.

మన్యవాసులకు మెరుగైన శాశ్వత వైద్యసేవలు

'డాక్టర్ తమర్బ నర్సింగరావు

మరో రెండేళ్లలో అందుబాటులోకి పాడేరు వైద్యకళాశాల

జిల్లా కేంద్ర ఆసుపత్రిలో గైనిక్ సేవలు విస్తృతం

రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్బ నర్సింగరావు

'డాక్టర్స్ డే' సందర్భంగా

(ప్రజాశక్తి -పాడేరు)

అల్లూరి జిల్లా పాడేరు ఏజెన్సీలో గిరిజనుల జీవన స్థితిగతులు మెరుగుపరిచే క్రమంలో మెరుగైన శాశ్వత వైద్యసేవలను అందించేందుకు రాష్ట్రప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తోందని ఎపి రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యులు తమర్బ నర్సింగరావు వెల్లడించారు. డాక్టర్స్ డే సందర్భంగా ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల చొరవ, ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వెరశి, గిరిజన ప్రాంతంలో మెరుగైన వైద్య సేవలందించేందుకు విశేషమైన కృషి జరుగుతోందన్నారు. మన్యవాసులకు వైద్య ౘవలను విస్తృతం చేసేందుకు పాడేరులో వైద్యకళాశాల ఏర్పాటు చారిత్రాత్మకమన్నారు. గిరిజనుడినైన తనకు రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా మెడికల్ కౌన్సిల్ మెంబర్‌గా నియమించి మన్యానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చారన్నారు.

. పాడేరు జిల్లా ఆసుపత్రిలో గైనిక్ సివిల్ అసిస్టెంట్ సర్జన్ ఇన్‌ఛార్జిగా ప్రభుత్వం తనకు అప్పగించిన బాధ్యతలను నిర్వర్తిస్తూ, ఏజెన్సీలో గైనిక్ సేవలు విస్తృత పరిచినట్లు తెలిపారు అన్ని రకాల స్త్రీల వ్యాధులకు సంబంధించి నాణ్యమైన వైద్యసేవలు అందిస్తున్నట్లు తెలిపారు. పాడేరులో ఇన్నాళ్లు కాన్పులకే పరిమితమైన గైనిక్ సేవలను విస్తృతపరిచి అన్ని రకాల శస్త్రచికిత్సలను, సిజేరియన్లను పాడేరు జిల్లా ఆసుపత్రిలోనే విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. తనతో పాటు మరో ఇద్దరు గైనికాలజిస్ట్‌ల సేవలు అందుబాటులో ఉన్నాయని, కుటుంబనియంత్రణ ఆపరేషన్లు, అల్ట్రా సౌండ్ స్కానింగ్ వంటి వైద్యపరీక్షలతో అన్ని రకాలగైనిక్ సేవలతో పాటు మాతాశిశు సేవలు మెరుగయ్యాయన్నారు.

ఏజెన్సీలోని 11 మండలాల నుంచి కొన్ని క్రిటికల్ గైనిక్ కేసులకు విజయవంతంగా శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నామన్నారు. తద్వారా మన్యం నుంచి కెజిహెచ్‌కు రిఫరల్ కేసులు గణనీయంగా నిలువరించామనానరు. గైనిక్ పరంగా ఇన్ఫెక్షన్లు, కడుపులో కాయలు, గర్భిణులు అబార్షన్లకు గురవడం, సంతాన లేమి కేసులు వంటి పలు రకాల స్త్రీల వ్యాధులకు అవసరమైన చికిత్సలను ఏజెన్సీవాసులకు పాడేరులోనే అందిస్తున్నామన్నారు.

పాడేరు ఆసుపత్రిలో మూడు ఆపరేషన్ థియేటర్లను నిరంతరం నిర్వహిస్తూ లక్షల్లో ఖర్చు చేయాల్సిన గైనిక్ వైద్యసేవల్ని గిరిజనులకు చేరువ చేశామన్నారు. గిరిజనులకు వ్యయప్రయాసలను తగ్గించడం తోపాటు వారి ప్రాణాలకు భరోసాగా ఉంటున్నామన్నారు. పాడేరు ఆసుపత్రిలో గర్భిణుల వార్డుకు అదనంగా 50 పడకలు అవసరాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని, ఎంపీ విజయసాయిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. అలాగే ఆపరేషన్ థియేటర్ల నిరంతర నిర్వహణకు టర్న్ డ్యూటీ సిబ్బంది నియమకానికి ప్రతిపాదించమన్నారు. పాడేరులో మెడికల్ కళాశాల మరో రెండేళ్లలో అందుబాటులోకి రానుందని, ఈ ఏడాది డిసెంబర్ నాటికి ముఖ్యమైన కొన్ని బ్లాక్‌ల నిర్మాణం పూర్తవుతుందన్నారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్ క్లియరెన్స్ పూర్తయిన తర్వాత మెడికల్ కళాశాలకు అనుబంధంగా 13 వైద్య విభాగాలు ఏర్పాటు అవుతాయని, 500 పడకల ఆసుపత్రి అందుబాటులోకి వస్తుందన్నారు. తద్వారా మన్యవాసులకు విస్తృతమైన వైద్యఆరోగ్యసేవలు అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు.

దంత సంరక్షణపై అప్రమత్తత

డాక్టర్ బొంతు జగదీష్ బాబు, సహస్ర దంత వైద్యశాల

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : నోటికి సంబంధిత వ్యాధులు పట్ల ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. నోటి దుర్వాసన, దంతాలు రాలిపోవడం వంటి దంత సంబంధించిన వ్యాధులు వచ్చినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలి. **'ఎ డోనర్ కెన్ డొనేట్ ఐ, బట్ ఎ డోనర్ కెనాట్ డొనేట్ టూత్'** ఒక మనిషికి తన శరీరంలోని ఏదైనా అవయవాన్ని దానం చేయడానికి వీలుంటుంది. కానీ దంతాలను దానం చేయడం కుదరదు. కాబట్టి నోటి దంతాలను సంరక్షించుకోవడం చాలా అవసరం. దంత వైద్యంపై మూఢ నమ్మకాలకు తావివ్వ కుండా, నాటువైద్యానికి ప్రాధాన్యం ఇవ్వకుండా దంత వైద్యుల్ని సంప్రదించడం మంచిది. ముఖ్యంగా దంత వ్యాధుల పట్ల ప్రజలు అవగాహన పెంచుకోవడం చాలా అవసరం. విద్యాసంస్థలలో దంత పరీక్షలపై అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహించాలి. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనూ దంత వైద్య విభాగం ఉండడం చాలా అవసరం. అలాగే దీనిపై ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడం మంచిది.

డాక్టర్ బొంతు జగదీష్‌బాబు, డాక్టర్ బిందుశ్రీ

దంత సమస్యలకు ప్రధాన కారణాలు కొన్ని గుర్తించి, తగు జాగ్రత్తలు తీసుకోవాలి. సరైన పద్ధతులలో బ్రషింగ్ చేయకపోవడం, తరచుగా స్నాకింగ్ లేదా తీపి పదార్థాలు తినడం, డయాబెటిస్ వంటి వ్యాధులు ఉండడం, ఎక్కువ శాతం మందులు వాడటం, కొన్ని దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు, నోటు శుభ్రత పాటించని వారికి దంత సమస్యలు ఎక్కువగా వస్తాయి. దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న మహిళల్లో హార్మోన్ మార్పులను జరిగినప్పుడు దంతవ్యాధులు రావడానికి కారణమౌతాయి. నోట్లో బ్యాక్టీరియా చేరడం ద్వారా గుండెకు రక్తనాళాల ద్వారా సంక్రమించి గుండె జబ్బులకు కారణమౌతాయి. నోట్లో బ్యాక్టీరియా పేరుకుపోయి గుండెకు తాకడం వలన హార్ట్ ఎటాక్ వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. దంత సంరక్షణపై అవగాహన లేకపోవడం వలన చాలామంది దంత సమస్యలతో బాధపడుతూనే ఉన్నారు. పుట్టిన ప్రతి పిల్లకు ఆరు నెలల నుండి డెంటల్ చెకప్ చేయాల్సి ఉంది. సరైన పద్ధతిలో బ్రష్ చేయడం, రోజుకు రెండుసార్లు ఉదయం సాయంత్రం రాత్రి నిద్రపోయే ముందు బ్రష్ చేసుకోవడం అలవాటు చేసుకోవాలి. ఫ్లోరైడ్ కలిగిన పేస్టులను వాడాలి. తీపి పదార్థాలు తినడం తగ్గించాలి, ఎక్కువగా పండ్లు, కూరగాయలు, ఫైబర్స్ ఫుడ్ తీసుకోవాలి మధ్యపానం, పొగాకు ధూమ పానం, గుట్కా పదార్థాలను వాడటం వల్ల దంత క్యాన్సర్లు రావడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి శీతల పానీయాలు కూల్‌డ్రింక్స్ తీసుకోవడం వల్ల దంతాలు సెన్సిటివిటీ కోల్పోయే అవకాశాలు ఉన్నాయి

చిన్నపిల్లల దంత సంరక్షణపై జాగ్రత్తలు అవసరం

చిన్నపిల్లలు అన్నం నమిలి మింగేలా చూడాలి పిల్లలకు అందించే స్నాక్స్ ఆరోగ్యకరమైన క్యారెట్ ఆపిల్ జామ పైనాపిల్ ఇవ్వడం మంచిది. ఆహారం నోట్లో నమిలి తినాలి. చాక్లెట్లు, చక్కెర ఉండే తినుబండారాలు. పిల్లలకు వీలైనంత దూరంగా ఉంచాలి. దంతాల మధ్యలో ఆహారం ఇరుక్కుని బ్యాక్టీరియా చేరి పలు రకాల అనారోగ్యం కలిగిస్తాయి. భోజనం లేదా స్నాక్స్ తిన్న తర్వాత నోటిని నీటితో శుభ్రం చేసుకోవాలి. రాత్రి నిద్రపోయే ముందు బ్రష్ చేయడం చిన్నప్పుడు నుంచే అలవాటు చేయాలి. బ్రష్ చేసిన తర్వాత ఏమి తినకుండా చూసుకోవాలి. చిన్నారులు పెన్నులు, పెన్సిల్లు నోట్లో పెట్టుకనే అలవాటుంటే, మొదట్లోనే మార్పించాలి. దంతాల పరిరక్షణపిల్లలకు అవగాహన కల్పించాలి. ఎనిమిది సంవత్సరాల దాటిన పసిపిల్లలకు పాలపల్లు ఊడిపోయి కొత్తగా దంతాలు ఏర్పడతాయి. ఏటా కనీసం ఒక్కసారైనా దంత వైద్యులు పరిరక్షణలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి.

ఆదివాసీలకు ఆక్సిజన్

- ఏజెన్సీలోనే అధునాతన సౌకర్యాలతోమొట్టమొదటి ప్రైవేట్ హాస్పిటల్

- మన్యవాసులు అందుబాటులో సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలు

-ఆదివాసులకు మెరుగైన వైద్యసేవలు అందించడమే లక్ష్యం

ప్రజాశక్తి - డుంబ్రిగుడ: ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఆదివాసీ గిరిజనులకు, సామాన్య, మధ్యతరగతి ప్రజలకు, నిరుపేదలకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్న లక్ష్యంతో అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగుడ మండలంలోని అరకు సంత బయలు గ్రామంలో ఆక్సిజన్ హాస్పిటల్‌ను ప్రారంభించారు. జిల్లాలు విభజన కాకముందు ఉమ్మడి విశాఖ జిల్లాలో ఏజెన్సీ ప్రాంతంలో మొట్టమొదటి ప్రైవేట్ హాస్పిటల్ ఇదిజ ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు జిల్లాలో కూడా ఇదే మొట్టమొదటి ప్రైవేటు ఆసుపత్రి.

ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ ఆసుపత్రులు ఉన్నప్పటికీ స్కానింగ్, అల్ట్రాసౌండ్ స్కానింగ్, ఎక్స్‌రేతో పాటు పలు వైద్య పరీక్షలు చేయించుకోవడానికి పరికరాలు అందుబాటులో లేవు. దీంతో గిరి వ్యాధిగ్రస్తులు ఎంతో ప్రయాసపడి మైదాన ప్రాంతమైన విశాఖపట్నం, ఎస్.కోట, విజయనగరం, చోడవరం, అనకాపల్లి ,నర్సీపట్నం వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకుని వైద్య సేవలు పొందేవారు. కొన్ని సందర్భాల్లో వ్యాధి ముదిరి పరిస్థితి విషమించిన వ్యాధిగ్రస్తులను విశాఖ కేజీహెచ్‌కు కానీ మైదాన ప్రాంతానికి తరలించేటప్పుడు మార్గమధ్యంలో అనేకమంది గిరిజనులు మృతి చెందిన సంఘటనలు కూడా ఉన్నాయి. అయితే ఈ ఆక్సిజన్ హాస్పిటల్ ప్రారంభించినప్పటి నుంచి ఇక్కడ స్కానింగ్, అల్ట్రాసౌండ్ స్కానింగ్ తో పాటు ఇతర వైద్య పరీక్షలు అందుబాటులో ఉండటంతో వ్యాధిగ్రస్తులకు సకాలంలో వైద్య సేవలు అందుతున్నాయి. ఇక్కడ ఏజెన్సీ ప్రాంత అన్ని మండలాల నుంచి వ్యాధిగ్రస్తులు వచ్చి వైద్యం చేయించుకుంటున్నారు. ఆదివాసీ గిరిజనులకు, సామాన్యులకు అందుబాటులో తక్కువ రేట్లతో వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ హాస్పిటల్‌లో జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, లేజర్ సర్జరీ, ఆర్థోపెడిక్, ఎమర్జెన్సీ అండ్ ట్రామా, గైనకాలజీ, చిన్నపిల్లల విభాగాలకు వైద్య సేవలు అందిస్తున్నారు. వీటితోపాటు టెలీ కన్సల్టెన్సీ ద్వారా కార్డియాలజీ, న్యూరాలజీ, నెఫ్రాలజీ, యూరాలజీలకు సంబ ంధించిన వ్యాధులకు సైతం వైద్య సేవలు అందిస్తున్నారు.

మన్యవాసులకు మెరుగైన వైద్యం లక్ష్యం

ఏజెన్సీ గిరిజన ప్రాంతంలోని ఆదివాసీ గిరిజనులకు మెరుగైన వైద్య సేవలను, అతి తక్కువ ధరలకు ందుబాటులో అందించాలన్న లక్ష్యంతో ఆక్సిజన్ హాస్పిటల్‌ను ప్రారంభించినట్లు హాస్పిటల్ ఫౌండర్స్ డాక్టర్ విజయ్ నారంజి, డాక్టర్ బి కిరణ్ తెలిపారు. గతంలో అరకు ప్రాంతంలో డెంగీ వ్యాధి వ్యాపించినప్పుడు ప్లేట్లెట్ టెస్టులు ఇక్కడే చేసి అధిగమించడం జరిగింద న్నారు. ఉమ్మడి విశాఖ జిల్లా ఉన్నప్పుడు విశాఖ ఏజెన్సీలో మొట్టమొదటి అధనాతన సౌకర్యాలతో హాస్పిటల్ ను ప్రారంభించామని, ప్రస్తుతం అల్లూరి జిల్లాలో కూడా ఇదే మొట్టమొదటిదన్నారు. సికిల్‌సెల్ ఎనీమియా వ్యాధిగ్రస్తులకు కూడా మెరుగైన ట్రీట్‌మెంట్ అందిస్తున్నామన్నారు. హాస్పిటల్ ప్రారంభించిన మొదటి సంవత్సరంలో రక్తదాన శిబిరం నిర్వహించా మన్నారు. గర్భిణులకు స్కానింగ్, అల్ట్రా సౌండ్ స్కానింగ్ నిర్వహించి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. సేవా దక్పథంతో ఆదివాసీ గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంతోనే పనిచేస్తున్నామని వారు తెలిపారు.

డాక్టర్ విజయ్

డాక్టర్ కిరణ్

బ్రెయిన్ స్ట్రోక్ పట్ల అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి - విశాఖపట్నం

బ్రెయిన్ స్ట్రోక్ పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని, నివారణ మార్గాలూ ఉన్నాయని **విజయశ్రీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ బి.సునీల్ కుమార్** అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన ప్రజాశక్తికి ఇంటర్వ్యూ ఇచ్చారు. పలు విషయాలు తెలియజేశారు.

బ్రెయిన్ స్ట్రోక్ అంటే ఏమిటి ?

దీనిని బ్రెయిన్ స్ట్రోక్ లేదా సెరెబ్రోవాస్కులర్ యాక్సిడెంట్ అని కూడా పిలుస్తారు. మెదడుకు రక్త సరఫరాలో అంతరాయం ఏర్పడినప్పుడు మెదడు కణాలు దెబ్బతింటాయి లేదా చనిపోతాయి. అప్పుడు తలెత్తుతుంది.

బ్రెయిన్ స్ట్రోక్ సాధారణ లక్షణాలు ఏంటి ?

ముఖం, చేయి లేదా కాలు (ముఖ్యంగా శరీరంలోని ఒక వైపు) పనిచేయకపోవడం, గందరగోళం, మాట్లాడటం లేదా అర్థం చేసుకోవడంలో ఇబ్బంది, తీవ్రమైన తలనొప్పి, ఇతర లక్షణాలు

బ్రెయిన్ స్ట్రోక్‌కి ప్రమాద కారకాలు ఏంటి ?

అధిక రక్తపోటు, ధూమపానం, మధుమేహం, అధిక కొలెస్ట్రాల్, స్థూలకాయం, స్ట్రోక్‌ల కుటుంబ చరిత్ర, మునుపటి స్ట్రోక్ చరిత్ర లేదా తాత్కాలిక ఇస్కీమిక్ దాడి, కొన్ని గుండె పరిస్థితులు.. బ్రెయిన్ స్ట్రోక్‌కు ప్రమాద కారకాలు.

బ్రెయిన్ స్ట్రోక్‌లను ఎలా నివారించవచ్చు?

రక్తపోటును నియంత్రించడం, ధూమపానం మానేయడం, (మిగతా 11లో)

'అనన్య'లో 24 గంటలూ వైద్య సేవలు

హాస్పిటల్ అధినేత డాక్టర్ అనంత్

ప్రజాశక్తి - సబ్బవరం : స్థానిక అనన్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో గ్రామీణ ప్రజలకు 24 గంటలు వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆ హాస్పిటల్ అధినేత డాక్టర్ అనంత్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో అత్యాధునిక టెక్నాలజీని జోడించి అత్యంత నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు హాస్పిటల్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ తమ హాస్పిటల్‌లో జనరల్ సర్జరీస్, గైనిక్, ఆర్థోపెడిక్, ఫేషియల్, గ్యాస్ట్రో ఎంటరాలజీ, నేత్ర వైద్య సేవలు, 24 గంటలు ట్రామా, క్రిటికల్ కేర్ సేవలు, ఫార్మసీ, లేబొరేటరీ, అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. యాక్సిడెంట్, హార్ట్ ఎటాక్, స్ట్రోక్, విషపూరిత పదార్థాలు తీసుకున్న రోగులకు, పాము కాటుకి, విష జ్వరాలకు ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నట్లు వెల్లడించారు. సిటీ స్కాన్, అల్ట్రాసౌండ్ (యుఎస్‌జి), 2డి ఎకో, పిఎఫ్‌టి, డిజిటల్ ఎక్సరే, టిఫా స్కాన్, టిఎంటి లేబొరేటరీ 24 గంటలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. గ్రామీణ ప్రజలు తమ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
SRI AMRUTA HOSPITAL
Dr.SHANMUKH
Md,Dip.Diab
Regd : 100581
General Physician & Diabetologist
Ph : +91 9666900083
Sriamrutahospital@gmail.com
Main Road, 3 roads Jn., Sabbavaram, Anakapalli Dist-531035

Doctor's Day Greetings
REGD.NO. : 19250
Dr. G.VENKATESHWARA RAO,
M.B.B.S., D.O.,
Physician, Sugeon & Eye Specialist
SRI VENKATESWARA NURSING HOME & EYE CLINIC
STD : 08924 : 248231 (NH), PH: 248371 (RES.), CELL: 9885248371,
SABBAVARAM-531035

డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, ఏజెంట్లకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు, డాక్టర్లుకు హృదయపూర్వక శుభాకాంక్షలు
డా॥ నాగిరెడ్డి వెంకటరమణ
M.B.B.S., D.C.H
ఫిజీషియన్ అండ్ సర్జన్
చిన్నపిల్లల వైద్య నిపుణులు
తల్లీ పిల్లల ఆసుపత్రి
చోడవరం రోడ్, సబ్బవరం, విశాఖజిల్లా

డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, మెడికల్ సిబ్బందికి, ప్రజలకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలు

డా॥ డి.సంధ్యారాణి
M.B.B.S.
మెడికల్ ఆఫీసర్, తురకలపూడి
మరియు పి.హెచ్.సి. సిబ్బంది - తురకలపూడి
బుచ్చయ్యపేట మండలం, అనకాపల్లి జిల్లా.

డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, మెడికల్ సిబ్బందికి, ప్రజలకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలు

ఎస్.రమేష్
R.M.P. DOCTOR
సప్తగిరి మెడికల్స్
వెంకన్నపాలెం, చోడవరం మండలం
సెల్ : 8790647887

డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, ఏజెంట్లకు, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలు

డాక్టర్ వి.చంద్రశేఖరరావు
M.B.S.
శ్రీ మహేశ్వరి క్లినిక్
Regd. No. 4647 Cell : 9908342876
సాయి మెడికల్స్
ప్రో॥ వి.వెంకటరమణ
B.Sc., D.Pham., వడ్డాది

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు

డాక్టర్ కె.సునీల్ M.S.
Consultant General Surgeon
లత హాస్పిటల్
Cell : 7799303531
8978984444
ప్రభాకర్‌పాన్‌షాపు దగ్గర కో-ఆపరేటివ్ కోలనీ, పార్క్, గ్రంథాలయం దగ్గర
చోడవరం, అనకాపల్లి జిల్లా.

డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, మెడికల్ సిబ్బందికి, ప్రజలకు, అధికారులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలు

సిహెచ్.వి.రమణ, R.M.P DOCTOR
Cell : 9966398443

హనుమాన్ క్లినిక్
ఫస్ట్ ఎయిడ్ సెంటర్
బుక్కా వీధి, చోడవరం

డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, ఏజెంట్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
ఎస్.ఆర్.క్లినిక్
ఆనందపురం, కె.కోటపాడు రోడ్, కె.కోటపాడు మండలం

డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, సిబ్బందికి, ఏజెంట్లకు, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...
డా॥ సిహెచ్.అప్పారావు
రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్
డా॥ సిహెచ్.వి.ఎల్. స్రవంతి
BDS
స్రవంతి క్లినిక్
మెయిన్‌రోడ్డు రావికమతం

డాక్టర్స్‌డే సందర్భంగా సహ వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, ఏజెంట్లకు, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...
Dr. Jagan Mohan Rao
Skin Specialist
Area Hosiptal, Anakapalli

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, మెడికల్ సిబ్బందికి, ప్రజలకు, తోటి మిత్రులకు, అధికారులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
డా॥ ఐ. రంజిత్
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం-పరవాడ
పరవాడ మండలం, అనకాపల్లి జిల్లా.

డాక్టర్స్‌డే సందర్భంగా సహ వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
డా॥ కె.గున్నేశ్వరసాయి
M.S.(Ortho), D.N.B.
Consultant Orthopadic Surgeon,
Formerly Clincial Registrar, NMS, HYD
ఎముకల వ్యాధుల స్పెషలిస్టు
రాజా థియేటర్ వెనుక, న్యూకోలనీ,
అనకాపల్లి. సెల్ : 99631 68672

డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, సిబ్బందికి, ఏజెంట్లకు, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...
డా॥ సి.హెచ్.వి.శకుంతల
MBBS
మెడికల్ ఆఫీసర్, వడ్డాది
డా॥ ఆర్.మౌనిక
MBBS
వడ్డాది
పి.హెచ్.సి.సిబ్బంది - వడ్డాది
బుచ్చయ్యపేట మండలం, అనకాపల్లి జిల్లా.

వైద్యోనారాయణోహరి:
అన్న ఆరోగ్యానికే నిజం చేస్తూ తనదైన సుఖాన్ని త్యాగం చేసి నిరంతర వైద్య సేవలో తరించే సహచర వైద్యులకు
డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
డాక్టర్ పూసర్ల శకుంతలరావు
M.B.B.S., D.Ch.,
పిల్లల వైద్య నిపుణులు
Regd. No. 38194
డాక్టర్ శ్రీమతి పూసర్ల రమ
M.B.B.S., D.G.O.,
స్త్రీ మరియు ప్రసూతి వైద్య నిపుణులు
Regd. No. 42152
శ్రీరామ తల్లిపిల్లల ఆసుపత్రి
మెయిన్‌రోడ్డు, ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గర, షిరిడిసాయి బాబా మందిరం ప్రక్కన
చోడవరం, చోడవరం మండలం, ఫోన్స్ : 08934 - 247123, 203143

పరిశుభ్రతతోనే మంచి ఆరోగ్యం

డాక్టర్ దాడి అప్పారావునాయుడు

ప్రజాశక్తి - చీడికాడ
మంచి ఆరోగ్యానికి ప్రతిఒక్కరూ పరిశుభ్రత పాటించాలని పెదగోగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ దాడి అప్పారావునాయుడు తెలిపారు డాక్టర్స్‌డే సందర్భంగా ప్రజాశక్తితో మాట్లాడుతూ, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించడంతోపాటు తాగే నీటి నుంచి తీసుకునే ఆహారం వరకు ప్రతి విషయంలోనూ తగిన జాగ్రత్తలు తీసుకుంటే వ్యాధులు దాదాపుగా దరిచేరవన్నారు. వ్యాధులు వచ్చాక నయం చేసుకోవడానికి జాగ్రత్తలు తీసుకునే కంటే వ్యాధులు దరిచేరకుండా చేసుకోవడం చాలా వరకు మనందరి చేతుల్లోనే ఉందన్నారు. శుభ్రమైన నీరు, పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. ప్రజల్లో ముఖ్యంగా యువతలో రక్తహీనత దరిచేరకుండా ఉండాలంటే బెల్లం, రాగిజావ, ఆకుకూరలు విటమిన్స్, ప్రోటీన్స్‌తో కూడిన పదార్థాలను రోజు ఆహారంగా తీసుకోవాలని సూచించారు.

వైద్యులూ.. మీకు వందనాలు

(మొదటి పేజీ తరువాయి..)

దాడి చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఆయా సమాయాల్లో రోగి బంధువులకు ఆసుపత్రి యాజమాన్యం కన్నా వైద్యులే జవాబుదారీగా వ్యవహరిస్తారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం వైద్యసేవలు అందుబాటులోకి వచ్చాయి. ముఖ్యంగా వైద్య రంగంలో ప్రయివేటు సేవలు విస్తరించాయి. పాత కాలంలో వైద్య పరీక్షలు, శస్త్రచికిత్సలు చేయించుకునేందుకు చాలామంది వెనుకడుగు వేసేవారు. ఆధునిక వైద్య పరికరాలు, టెక్నాలజీ అందుబాటులోకి రావడంతో ప్రస్తుతం ఆ పరిస్థితి మారింది. కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్య ఖర్చులు అధికంగా ఉన్నప్పటికీ ఆధునిక వైద్యం అందుబాటులోకి వచ్చింది. కొన్ని ఆసుపత్రులు సామాజిక దృక్పథంలో పేదలకు రాయితీలు ఇస్తున్నాయి. వీటిని మిగిలిన ఆసుపత్రులు ఆదర్శంగా తీసుకోవాల్సివుంది.

మెడికల్ హబ్‌గా విశాఖ

స్మార్ట్‌సిటీగా పేరు పొందిన విశాఖ వైద్యపరంగా రాష్ట్రంలోనే ఎంతో ఉన్నతమైనదిగా ఎదుగుతోంది. రాష్ట్రానికి తలమానికమైన కెజిహెచ్ దేశానికి స్వాతంత్ర్యం రాకపూర్వం నుంచే విశిష్టమైన వైద్యసేవలను అందిస్తోంది. ప్రభుత్వ రంగంలో అరడజనుకు పైగా అతిపెద్ద ఆసుపత్రులు విశాఖలో ఉన్నాయి. రాష్ట్రంలో మరెక్కడా లేని ఆసుపత్రులు విశాఖలో ఉన్నాయి. అపోలో, కేర్, సెవెన్‌హిల్స్, ఎన్‌ఆర్ఐ, ఇండస్, మణిపాల్, పినాకిల్, మెడికవర్ వంటి ప్రయివేటు ఆసుపత్రులు కూడా ఉన్నాయి. ఇవి కాకుండా అమెరికన్ ఆసుపత్రి, కనక దుర్గా నర్సింగ్ హోం, సిడిఆర్, సింహాద్రి, అపూర్వ, విజేత, సురక్ష, ఉజ్వల్, ఆర్‌కె, కళా హాస్పిటల్, కృషి ఐకాన్ వంటి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు సుమారు 500 వరకు ఉన్నాయి.

జె. శ్రీను (RMP Doctor) శ్రీ సాయిదుర్గా గాయత్రి
సెల్:9701704559, 9010727078
ఫస్ట్ ఎయిడ్ సెంటర్
క్లినిక్ అడ్రస్ : బుచ్చియ్యపేట గ్రామం
రెసిడెన్సి: బెన్నవోలు గ్రామం
LIC JAMPA SRINU
LIC Agent, Code No. 2134-69L
CM'S CLUB MEMBER
BENNAVOLU VILLAGE,
E-mail Id : Srinujampa2134@gmail.com
భీమా చేయండి-భీమాగా జీవించండి

Dr. V.DURGA PRASAD MD;FM
General Medicine
Diabetologist Specialization inDiabetic Nephropathy
DR. V.VENKATA LAXMI
B.D.S.
Ph: 9030998778
Ph: 0891-248064
SURYA MULTISPECIALITY CARE
24/7 Emergency
OPP. DURGAMAMBA TEMPLE, CHODAVARAM ROAD, SABBAVARAM, VISAKHAPATNAM, AP-531035

డాక్టర్స్‌డే సందర్భంగా సహ వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...
Dr.Naveen Kolati
M.D., (Paed)
Consultant Paediatrician
Dr.D.Prasanna Lakshmi
M.B.B.S: D.G.O: DNB
Obsetrician & Gynasecologist
YASHASVINI NURSING HOME
Anakapalli Road. Cell : 99480 17754

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
Dr. Y.L. NARASINGA RAO
MD (OBG),
Former Professor, HOD Gynecology AMC, KGH
Specialist in
Gynecology, Infertility and Laproscopy
ప్రతి గురువారం
మధ్యాహ్నం 2 గంటల తరువాత
Jagannadha Medicals,
Opposite RTC In Gate, Anakpalli.
Appointment No :
87122 30789, 92466 13222

డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, మెడికల్ సిబ్బందికి, ప్రజలకు, తోటి మిత్రులకు, అధికారులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
CH. VENU
Civil Defency
Basic Training
Dr. P.S.Srinivas M.S.
General Surgeon
Consultation
Sunday Morning
SRI SAI LAXMI FIRST AID CENTER

డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, మెడికల్ సిబ్బందికి, ప్రజలకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
జి.రఘు
R.M.P. DOCTOR
సిరి మెడికల్స్ & జనరల్ స్టోర్
దిబ్బడి గ్రామం
బుచ్చయ్యపేట మండలం, అనకాపల్లి జిల్లా.
సెల్: 9849679045

డాక్టర్స్‌డే సందర్భంగా సహ వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...
శ్రీ గణేష్ స్కాన్ & డయాగ్నస్టిక్స్
బాలాజీ నీహార్ భవన్, డా॥ఖాన్ హాస్పిటల్ లే-అవుట్,
ఆర్టీసీ కాంప్లెక్స్ ఇన్‌గేట్ ఎదురుగా, అనకాపల్లి-531 001
సెల్: 75694 69385, 7793987793

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, సిబ్బందికి, ఏజెంట్లకు, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...
డా॥ శ్రీమన్నారాయణ
M.S. (AIMS-New Delhi)
Regd. No. 13841
డా॥ ఎన్.రామ్‌దేవ్ B.H.M.S.
ఫిజిషియన్ Regd. No. 6012
శ్రీ గాయత్రి హాస్పిటల్
ఆర్ అండ్ బి ఆఫీస్ ప్రక్కన, కొత్తూరు జంక్షన్,
చోడవరం మండలం. సెల్ : 9440113276

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
ఆర్.గోవిందరావు, R.M.P. DOCTOR
శ్రీ శ్రీనివాస పద్మావతి మెడికల్స్ & జనరల్ స్టోర్స్
మెయిన్‌రోడ్, వెంకన్నపాలెం, చోడవరం మండలం.
సెల్: 9959793598

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
24/7 అత్యవసర సేవలు 80 740 677 20
నక్షత్ర పిల్లల క్లినిక్
డా॥ఎల్. వినయ్‌కుమార్
ఎమ్.బి.బి.యస్, యమ్.డి.(పీడియాట్రిక్స్)
1వ అంతస్తు, యాక్సిస్ బ్యాంక్ పైన కొత్త రత్నం రెస్టారెంట్, వెంకటేశ్వర జ్యోతి సమీపంలో చోడవరం

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
కృష్ణ ప్రథమ చికిత్స కేంద్రం
ఎల్.రామకృష్ణ, R.M.P
రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్
సెల్ : 9441019907
సంప్రదించు వేళలు
ఉ॥ 9గం॥ల నుండి మ॥ 2గం॥ల వరకు
సా॥ 4గం॥ల నుండి రాత్రి 8గం॥ల వరకు
పాత బస్టాండ్ దేవితల్లి గుడి దగ్గర, చోడవరం

శ్రీ ఖ్యాతి డెంటల్ & కాస్మెటిక్ కేర్
డా॥ కొణతాల అర్చన
BDS, MPh (Australia),
Fellowship in Facial Aesthetics
మా వద్ద అన్ని రకముల దంత, జుట్టు మరియు ముఖం (ఫేస్) కి సంబంధించిన సమస్యలు పరిష్కరించబడును
Our Treatments
Any Dental Problems | Dental Implants & Braces | Facial Fractures | Glowing Skin | Uneven Skin Tone
Botox Fillers | PRP, PRF Injections for Hair | Wart Removal | Chemical Peels | Acne, Spots / Scars Reduction
Beside Vikram Hospital, Satya Sai Baba Mandiram Road, Opp. Complex out Gate, Anakapalli
Cell : 79930 66369

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
నారాయణి ఉమెన్స్ సెంటర్
TOTAL CARE FOR WOMEN UNDER ONE ROOF
డా॥ డి.హారిక, MBBS., D.G.O., F.R.M
(సంతాన సాఫల్య నిపుణురాలు)
మా ప్రత్యేకతలు
• అనకాపల్లి రూరల్‌లో ప్రప్రథమ సంతాన సాఫల్య కేంద్రం
• Folicullar Study • Male Infertility • ఐ.యు.ఐ., డోనర్ ఐ.యు.ఐ • 3డి అల్ట్రాసౌండ్ స్కానింగ్
• IVF, ICSI • కలర్ డాప్లర్ • ఆల్ లాబ్ సర్వీసెస్ • కోత లేకుండా ఆపరేషన్ • గ్రోత్ స్కాన్ • నొప్పి లేకుండా డెలివరీ • సిజేరియన్ డెలివరీ • బిడ్డసంచి ఆపరేషన్ • గర్భసంచి, అండాలలో సమస్యలు చూడబడును
Varun Bajaj Show Room Back Side, Narayani Women Center Line,
Pudimadaka Raod, Anakapalli
80740 47799 (M), 91001 58102 (OP)

రక్తదానంతో ప్రాణదానం..

రక్తదానం ప్రాణదానంతో సరిసమానం. ప్రాణాపాయంలో ఉన్న వ్యక్తికి రోగ నివారణ కోసం, ఒకరి రక్తం మరొకరికి ఇచ్చే పద్ధతిని రక్తదానం అంటారు. ఒకరి శరీరంలోని అవయవాలను (ఉదాహరణకు కంటిపొర, చర్మం, గుండె, మూత్రపిండం, రక్తం, వగైరాలు) మరొకరి అవసరానికి అనివార్యంగా వాడాల్సి వస్తే, వాటిని దాత స్వచ్ఛందంగా ఇవ్వాలి. నైతిక విలువలను బట్టి, ఇక్కడ దానం అనేది వ్యాపార దృష్టితోకాకుండా మానవతాదృక్పథంతో జరగాలి. ప్రపంచవ్యాప్తంగా అనేకమంది రక్తంతోపాటు ఇతర అవయవాలను దాను చేస్తుంటారు. వాటి సద్వినియోగంపై అపోహలున్నా, కొంతమందికైనా ప్రాణదానం చేస్తున్నాయనేది మాత్రం వాస్తవం. గడచిన రెండేళ్లలో కరోనా మహమ్మారి విజృంభణ సమయంలో రక్తం దొరకక ఎంతోమంది ప్రాణాలను కోల్పోయిన పరిస్థితుల్లో రక్తదానం ఆవశ్యకత మరింతగా పెరిగిందనే చెప్పాలి.

(ప్రజాశక్తి - విశాఖపట్నం)

రక్తదానంపై ప్రజల్లో అవగాహన

మనిషి ప్రాణాలతో ఉండాలంటే రక్తం ఆవశ్యకత ఎంతో ఉంది. అలాంటి రక్తం కొందరిలో తక్కువగా ఉంటుంది. రక్తహీనతతో బాధపడుతూ, ప్రాణాపాయంలో ఉన్న వారి ప్రాణాలు నిలబెట్టేందుకు సంపూర్ణ ఆరోగ్యవంతుల నుంచి రక్తాన్ని గ్రహించి, అనారోగ్య పీడితునికి అందించడం ద్వారా వారి ప్రాణాలను నిలబెడుతున్నారు. అందుకే రక్తదాన ఆవశ్యకతపై ప్రజల్లో అవగాహనకు ప్రపంచ ఆరోగ్యసంస్థ 'రక్తదానం చేయండి-ప్రాణాలను నిలబెట్టండి' అనే నినాదాన్ని ప్రాచుర్యంలోకి తెచ్చింది. రక్తదానంపై ప్రజల్ని చైతన్యపరచడం దీని ముఖ్యోద్దేశ్యం.

అత్యవసర పరిస్థితి...

ప్రతి రెండు సెకన్లకు ఎవరికో ఒకరికి రక్తం అవసరం పడుతోందని గణాంకాలు చెబుతున్నాయంటే రక్తదానం ఎంత అవసరమో అవగాహన పొందాల్సిన అవసరం ఉంది. ఒకరు దానంగా ఇచ్చిన రక్తం, ఒకేసారి ఒకరికన్నా ఎక్కువ మందికి సహాయపడుతుంది. ప్రమాదానికి గురైన వారికి, అకాల పక్వమైన పిల్లలకు, పెద్ద శస్త్రచికిత్స సమయంలో కొందరు రోగులకు, ఇటీవల కాలంలో కరోనా వల్ల శరీరంలో రక్తం తగ్గిన రోగులకు రక్తం అవసరం ఉంది. దాత నుంచి సేకరించిన రక్తాన్ని పరీక్ష చేసిన తరువాత నేరుగా ఉపయోగిస్తారు. గాయాలకు గురైన రోగులకు రక్తహీనతతో బాధపడే వారికి, ఇతర శస్త్రచికిత్స చేసుకునే రోగులకు ఎర్ర రక్తకణాలు మాత్రమే అవసరమౌతాయి. దాత నుంచి సేకరించిన రక్తంలోని ఎర్రరక్తకణాలు వేరు చేయబడతాయి. అయితే అందరికీ రక్తం ఎక్కించాల్సిన అవసరం ఉండదు. అత్యవసర పరిస్థితి ఎప్పుడు కలుగుతుందంటే, లీటర్ రక్తంలో 100 గ్రాముల కంటే ఎక్కువ రక్త చందురం ఉంటే ఆ వ్యక్తికి రక్తం ఎక్కించవలసిన పనిలేదు. అదే లీటర్ ఒక్కంటికి 60 గ్రాములకంటే తక్కువ రక్త చందురం ఉంటే, అది రక్తం ఎక్కించవలసినపరిస్థితి. అంతేకాని ఆపరేషన్ చేసినప్పుడల్లా రక్తం ఎక్కించవలసిన పనిలేదు.

రక్తదానం ప్రయోజనాలు

హెల్త్ చెకప్ : రక్తందానం చేయడానికి ముందు, దాత యొక్క చరిత్ర తెలుసుకుంటారు. అంతేకాదు, ఆ వ్యక్తి రక్తం దానం చేయడానికి అర్హుడా కాడా అన్న విషయ నిర్ధారణ కోసం డాక్టర్లు కొన్ని ప్రాథమిక పరీక్షలు నిర్వహిస్తారు. కాబట్టి మీరు రక్తదానం చేయడానికి ముందు డాక్టర్ సలహా ప్రకారం చేసుకోవడం వల్ల మిమ్మల్ని మీరు కాపాడుకోగలరు. దాంతో మీరు ఆరోగ్యంగా ఉన్నారో లేదో కూడా తెలుసుకోవచ్చు.

క్యాన్సర్ రిస్కను తగ్గిస్తుంది : శరీరంలో ఐరన్ నిల్వల స్థాయి తగ్గడం వల్ల (తక్కువగా) ఉండటం వల్ల క్యాన్సర్ లక్షణాలను తగ్గిస్తుంది. రక్తదానం చేయడం వల్ల క్యాన్సర్‌తో బాధపడుతున్న అవకాశాలు, ముఖ్యంగా పెద్దపేగు, ఊపిరితిత్తులు, కాలేయం, గొంతు, ఊపిరితిత్తుల క్యాన్సర్లు రాకుండా అడ్డుకుంటుంది.

అధిక రక్తపోటును నియంత్రిస్తుంది: రక్తదానం చేసినప్పుడు, రక్త పరిమాణం సమతుల్యం చెంది, రక్తపోటును నిరోధిస్తుంది. కాబట్టి ఒక ఆరోగ్యకరమైన గుండె, గుండె సంబంధిత వ్యాధులను నివారించడానికి రక్తదానం చేయడం మంచిది.

కొలెస్టరాల్ తగ్గిస్తుంది : శరీరంలోని రక్తకణాల్లో కొలెస్టరాల్ నిల్వ ఉంటుంది. ఎర్ర రక్తకణాల్లో చెడు, మంచి కొలెస్టరాల్ ఉంటుంది. కాబట్టి కొలెస్టరాల్ స్థాయిలను తగ్గించడానికి రక్తదానం చాలా ఉపయోగకరం.

రక్త నష్టం అధిగమించడానికి దోహదం: రక్తదానం చేసినప్పుడు, తిరిగి శరీరంలో ఏర్పడిన రక్త నష్టాన్ని భర్తీ చేయడం కోసం 4-8 రోజుల సమయం పడుతుంది. ఆ సమయంలో ఎర్రరక్తకణాల్లో ఉన్న రక్తం శరీరం మొత్తం పునరుద్ధరణ సరిచేస్తుంది. మరికొన్ని ప్రయోజనాలేంటంటే పురుషులు ప్రతి మూడు నెలలకొకసారి రక్తదానం చేయొచ్చు. మహిళలు ప్రతి నాలుగు నెలలకొకసారి డొనేట్ చేయవచ్చు. అయితే మీరు రక్తదానం చేసేటప్పుడు డాక్టర్‌ను తప్పనిసరిగా సంప్రదించాలి.

ప్రమాదాలలో బాగా రక్తస్రావమైనప్పుడు...

ప్రమాదాలలో దెబ్బలు తగిలి, రక్తం బాగా పోయినప్పుడు సర్వసాధారణంగా ఆపరేషన్ చేసి ప్రాణం కాపాడుతారు. ప్రమాదంలో పోయిన రక్తంతో పాటు ఆపరేషన్‌లో కూడా కొంత రక్తస్రావం జరుగుతుంది. ఈ సందర్భంలో మొత్తం నష్టం పది, పన్నెండు యూనిట్లు (ఒకయూనిట్‌కు అర్ధలీటర్) దాకా ఉండొచ్చు. మన శరీరంలో ఉండే మొత్తం రక్తమే సుమారుగా 12 యూనిట్లు ఉంటుంది. ఈ సందర్భంలో రోగి శరీరంలో ఉన్న పాత రక్తం అంతాపోయి కొత్త రక్తం ఎక్కించిన పరిస్థితి రావచ్చు. ఇటువంటి సందర్భంలో రోగి శరీరంలోని రక్తం సులభంగా గడ్డకట్టదు. ఇటువంటి క్లిష్టమయిన పరిస్థితులు ఎదురైనప్పుడు రోగి సొంత రక్తాన్నే ఎంత వీలయితే, అంత గొట్టాల ద్వారా పట్టి, కూడగట్టి, శుద్ధిచేసి, తిరిగి వాడతారు.

ఎవరు రక్తదానం చేయొచ్చు...?

- ఆరోగ్యంగా ఉన్న 18 నుంచి 60 ఏళ్లలోపు వయసున్న ప్రతిఒక్కరూ రక్తదానం చేయొచ్చు. మనిషి తన జీవితకాలంలో దాదాపు 168 సార్లు రక్తదానం చెయొచ్చు.
- మత్తు మందులకు బానిసలైన వారు, హెపటైటిస్ బి, సి, హెచ్ఐవి, అధిక రక్తపోటు ఉన్న వారు రక్తదానానికి అనర్హులు.
- ఒకసారి రక్తం ఇచ్చిన తర్వాత మహిళలైతే ఆరు మాసాలు, పురుషులైతే మూడు నెలల తర్వాతనే రెండవసారి రక్తాన్ని ఇవ్వడానికి వీలుంటుంది.
- రక్తదాతలు పూర్తి ఆరోగ్యవంతులై ఉండాలి. ఎటువంటి రుగ్మతలు ఉన్నా రక్తాన్ని స్వీకరించరు.
- సగటు 45 కేజీల బరువున్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చు.
- 12.5 గ్రాముల హీమోగ్లోబిన్ ఉన్నవారు రక్తదానానికి అర్హులు

రక్తం ఎందుకు దానం చేయాలి?

అన్ని జీవులు, రక్తం అనే ద్రవం మీద ఆధారపడి జీవిస్తాయి. రక్తమనేది 60శాతం ద్రవభాగం, 40శాతం ఘనభాగంతో చేయబడింది. దీనిలో 90శాతం నీరు, 10శాతం పోషకాలు, హార్మోన్లు మొదలైనవి ఉంటాయి. ద్రవభాగమైన ఈ ప్లాస్మా, ఆహారం, మందులు మొదలగు వాటితో సులభంగా తిరిగి నింపబడుతుంది. కాని, ఆర్‌బిసి (ఎర్రరక్తకణాలు), డబ్ల్యుబిసి (తెల్లరక్తకణాలు), ప్లేట్‌లెట్స్ కలిగి ఉండే ఘనభాగం పోతే, యధాతథంగా రావడానికి సమయం తీసుకుంటుంది. ఇక్కడే రక్తదానం అవసరమౌతుంది. రక్తంలోని ఘనభాగంలోని కొరతను యధాతథంగా రోగుల శరీరం నింపడానికి తీసుకునే సమయం, వారి ప్రాణాన్ని తీయవచ్చు. కొన్ని సమయాలలో, దీన్ని తిరిగి నింపడానికి రోగి శరీరంలో అనుకూలమైన పరిస్థితి ఉండకపోవచ్చు. అపుడు మాత్రమే రక్తం ఎక్కించే అవసరం పడుతుంది. రక్తాన్ని దానం ద్వారా స్వీకరించి, అవసరమైన వారికి అందించడం ద్వారా ఎందరికో పునర్జన్మ ఇవ్వొచ్చు. భారతదేశంలో ఏటా 250 సిసి రక్తం గల 40 మిలియన్ యూనిట్లు కావాలసి ఉంటే, అందులో కేవలం ఐదు లక్షల యూనిట్ల రక్తం మాత్రమే అందుబాటులో ఉందంటే రక్తం కొరత ఎంతగా ఉందో, రక్తదానం ఆవశ్యకత ఏస్థాయిలో ఉందో స్పష్టమౌతోంది.

రక్తం గురించి కొన్ని వాస్తవాలు

- రక్తం అనేది శరీర హృదయం, ధమనులు, సిరలు, కేశనాళికల ద్వారా ప్రసరించి మనిషి ప్రాణాలను నిలబెట్టే ద్రవం.
- రక్తం శరీర పోషణకు, విద్యుద్వాహక లవణాలను, హార్మోన్లను, విటమిన్లను, ప్రతి రక్షకణాలు, వేడిని, ఆమ్లజనిని తీసుకువెళతాయి.
- శరీరం నుండి వ్యర్థపదార్థాలను, కార్బన్ డై ఆక్సైడ్‌ను రక్తం తీసుకువెళుతుంది.
- రక్తం, వ్యాధులను ఎదుర్కొని, గాయాలకు ఉపశమనం కలిగించడానికి దోహదపడి మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.
- శరీర బరువులో, సుమారు 7శాతం వరకు రక్తం ఉంటుంది.
- అప్పుడే పుట్టిన శిశువు శరీరంలో సుమారు ఒక కప్పు రక్తం ఉంటుంది.
- వ్యాధులను ఎదుర్కొనడంలో, తెల్ల రక్తకణాలు శరీరం యొక్క ప్రాథమిక సురక్ష.
- ఒక రకమైన తెల్ల రక్తకణాలైన గ్రాన్యులోసైట్స్, సూక్ష్మక్రిములను వెదికి నాశనం చేయడానికి రక్త కణాల గోడల చుట్టూ తిరుగుతాయి.
- రక్తంలోని ఎర్రకణాలు శరీర అవయవాలకు, కణజాలానికి ఆమ్లజనిని తీసుకువెళతాయి.
- రెండు నుండి మూడు రక్త బిందువులలో, సుమారు ఒక బిలియన్ ఎర్ర రక్తకణాలు ఉంటాయి.
- ప్రసరణ వ్యవస్థలో, ఎర్రరక్త కణాలు సుమారు 120 రోజులు జీవించి ఉంటాయి.
- రక్త పట్టికలు రక్తం గడ్డకట్టడానికి దోహదపడతాయి. లుకేమియా, ఇతర కేన్సర్ ఉన్నవారికి, జీవించడానికి అవకాశం కలిగిస్తాయి.

ఒకరి రక్తదానంతో ముగ్గురికి ప్రాణదానం..

దాత ఇచ్చిన యూనిట్ రక్తం (300-450 మిల్లీలీటర్) రక్తాన్ని మూడు భాగాలుగా ఉపయోగించి ముగ్గురి ప్రాణాలు కాపాడవచ్చు. ఉదాహరణకు రక్తహీనతతోనున్న వ్యక్తికి లేదా ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తికి ఎర్రరక్తకణాలను, హీమోఫిలియా అనే బ్లీడింగ్ డిజార్డర్ వ్యాధితోనున్న వ్యక్తికి ప్లాస్మా అనే ద్రవాన్ని, డెంగ్యూ వంటి ప్రాణాంతక జ్వరంతోనున్న వ్యక్తికి లేదా థ్రోంబోసైటీమియా వంటి వ్యాధితో నున్న వ్యక్తికి ప్లేట్‌లెట్స్‌ను ఇవ్వడం ద్వారా ఒక్క యూనిట్ రక్తంతో ముగ్గురి ప్రాణాలను కాపాడొచ్చు.

రక్తదానం : అపోహలు - వాస్తవాలు

అపోహ: రక్తదానం చేస్తే బలహీనపడి, నీరసించిపోతారు.

వాస్తవం: రక్తదానంతో ఎటువంటి బలహీనత సంభవించదు. అరగంట విశ్రాంతి తీసుకుని, ఒక రోజు ద్రవ పదార్థాలు విరివిగా తీసుకుంటే, ఎప్పటిలా ఆరోగ్యంగా ఇంకా ఉత్సాహంగా ఉంటారు.

అపోహ: రక్తదానం తర్వాత కష్టమైన, శ్రమతో కూడిన పనులు చేసేవారు మునుపటిలా పనిచేసుకోలేరు.

వాస్తవం: రక్తదానం తర్వాత యధావిధిగా అన్నిరకాల శ్రమతో కూడిన పనులు చక్కగా చేసుకోవచ్చు.

అపోహ: రక్తదానం సమయంలో విపరీతమైన నొప్పి ఉంటుంది.

వాస్తవం: రక్తదానం సమయంలో ప్రత్యేకమైన సూది గుచ్చేటప్పుడు కలిగే చిన్నపాటి నొప్పి తప్పించి, ఎటువంటి తీవ్రమైన బాధ ఉండదు.

అపోహ: రక్తదానం వల్ల ఎయిడ్స్ సంక్రమించవచ్చు.

వాస్తవం: రక్తదానం పూర్తి శాస్త్రీయమైన, సురక్షితమైన పద్ధతులలో ఏ రకమైన వ్యాధి క్రిములు సోకే అవకాశం లేని విధంగా జరుగుతుంది.

అపోహ: రక్తదానం వల్ల రక్తం తగ్గి రక్తహీనత వస్తుంది.

వాస్తవం: రక్తదానానికి ముందు అన్ని పరీక్షలు చేసి పూర్తి ఆరోగ్యవంతుల నుండి మాత్రమే తీసుకుంటారు. కనుక రక్తదానం తర్వాత ఎటువంటి రక్తహీనత ఏర్పడదు. ఒక యూనిట్ రక్తంలోని ఎర్ర రక్తకణాలు మూడు రోజుల్లో, తెల్లకణాలు మూడు వారాల్లో తిరిగి ఏర్పడతాయి.

అపోహ: రక్తదానం సన్నగా ఉండే వారు చేయకూడదు. లావుగా, బరువుగా ఉండే వారు మాత్రమే చేయాలి.

వాస్తవం: లావుగా ఉండేవారిలో రక్తం ఎక్కువ ఏమీ ఉండదు. పైగా స్థూల కాయం వల్ల అనారోగ్యంతో ఉండే అవకాశం ఉంది. ఆరోగ్యంగా ఉన్నప్పటికీ తగినంత బరువుండి ఆరోగ్యంగా ఉంటే నిక్షేపంగా రక్తదానం చేయవచ్చు.

అపోహ: రక్తదానం తరువాత మద్యం సేవించలేరు.

వాస్తవం: తరువాత రోజు నుండి మీరు సేవించవచ్చు.

అపోహ: ఎయిడ్స్ వంటి ప్రాణాంతక వ్యాధులు కలుగవచ్చు.

వాస్తవం: లేదు! ఒకసారి ఉపయోగించి పారవేసే సిరంజీలను ఉపయోగించేలా, ఇంకా క్రిముల బారి నుండి దూరంగా ఉండేలా అన్ని జాగ్రత్తలు తీసుకుంటారు.

ఆదర్శం... పుచ్చలపల్లి రామచంద్రారెడ్డి జీవితం

ప్రజాశక్తి - విశాఖపట్నం

ఆయనకేనాడూ బ్యాంక్ ఖాతా లేదు. బీమా పాలసీ అంతకన్నా లేదు. మనం ప్రజల కోసం బతికితే వారే మన అవసరాలు చూసుకుంటారనే సిద్ధాంతం ఆయనది. తాను చనిపోయేనాటికి ఆయన ఒక్క రూపాయి కూడా మిగుల్చుకోలేదు. కొన్ని వేల మందికి ఉచిత వైద్య సేవలందించారు. లెక్కలేనంత మంది ఆయన నుంచి ఆర్థిక సాయం పొందారు. వారసత్వంగా వచ్చిన ఆస్తిని తాను ప్రాణప్రదంగా భావించే పార్టీకి ఖర్చు పెట్టారు. ఎందరో నిరుపేదలు పోలీస్ స్టేషన్‌కెళ్లి పొందలేని న్యాయాన్ని ఆ డాక్టర్ సాయంతో సాధించుకున్నారు. ఎంతోమంది కార్మికులు ఆయన నాయకత్వం కింద తమ హక్కులను సాధించుకున్నారు. విద్యార్థి ఉద్యమ నాయకుడిగా కొన్ని వేల మంది విద్యార్థులను సంఘటిత పరిచారు. ఎందరో వైద్యులు ఆయన వద్ద శిక్షణ పొందారు. సుమారు మూడు వేల మంది జట్లు జట్లుగా ఆయన వద్ద అతిథులుగా ఉంటూ ప్రాథమిక వైద్యంలో శిక్షణ పొందారు. ఆయన అంతిమ యాత్రలో రెండు లక్షల మంది ప్రజలు పాల్గొన్నారంటే భారత దేశ చరిత్రలో ఏ డాక్టరుకూ లేనంత మంది ఆయనకు అభిమానులుగా ఉన్నారని అర్థమవుతుంది. ఆయన ప్రఖ్యాత వ్యక్తి కాకపోవచ్చు. దేశనాయకుడూ కాకపోవచ్చు. నిట్టనిలువునా వ్యాపారమయమైన వైద్య వృత్తిని భూమ్మీదకు దించగల సంస్కారం అందించిన డాక్టరాయన. ఆయనే డాక్టర్ పుచ్చలపల్లి వెంకట రామచంద్రారెడ్డి. ప్రజలు ఆప్యాయంగా పిలుచుకునే రామ్.

రామ్ నెల్లూరు జిల్లా కోవూరు తాలూకా అలగానిపాడు గ్రామంలో 1915 జనవరి 21న జన్మించారు. తల్లిదండ్రులు పుచ్చలపల్లి శేషమ్మ, వెంకటరామిరెడ్డి. వీరికి ముగ్గురు కుమారులు, నలుగురు కుమార్తెలు. భారతదేశ పీడిత ప్రజల ప్రియతమ నాయకుడు సుందరయ్య వారి రెండో కుమారుడు. అందరి కన్నా చిన్నవాడు రామ్. ఆనాడే 50 ఎకరాలున్న భూస్వామ్య కుటుంబం వీరిది. తమిళనాడులోని తిరువళ్లూరు జిల్లా మున్సిఫ్‌గా పనిచేస్తున్న బావ (తన పెద్దక్క భర్త) వీరా స్వామిరెడ్డి ఇంట రామ్ మూడేళ్లపాటు ప్రాథమిక విద్య అభ్యసించాడు. 1924లో వారి బావ తిరువళ్లూరు నుంచి ఏలూరు సబార్డినేట్ జడ్జిగా బదిలీ అయ్యారు. రామ్, సుందరయ్య కూడా వారితోపాటు ఏలూరు వచ్చారు. రామ్ ఏలూరు మున్సిపల్ హైస్కూల్లో నాలుగో తరగతిలో చేరగా, సుందరయ్య ఆరో తరగతిలో చేరాడు. తరువాత మళ్లీ వారి బావను రాజమండ్రికి బదిలీ చేశారు. రామ్, సుందరయ్య అక్కడ ట్రయినింగ్ స్కూల్లో చేరారు. రెండేళ్లు చదువుకున్నారు. ఓసారి ఏదో సందర్భంలో రామ్ మీద వారి బావ చేయి చేసుకున్నారు. అందుకు రామ్‌కూ, సుందరయ్యకూ కోపం వచ్చింది. 'ఇక మీ ఇంట్లో ఉండం. మద్రాస్ వెళ్లి చదువుకుంటాం' అని చెప్పి ఇంటికి వచ్చేశారు. అక్కా బావ ఎంత బతిమాలినా వారు వినలేదు.

వారిద్దరూ మద్రాస్ వెళ్లి ట్రిప్లికేన్ హిందూ హైస్కూల్లో చేరారు. స్కూలుకు దగ్గరలో చిన్న ఇల్లు అద్దెకు తీసుకున్నారు. రామ్ హైస్కూల్‌లో ఉండగానే జాతీయోద్యమం పట్ల ఆకర్షితుడయ్యాడు. రోజూ గాంధీ టోపీ ధరించి స్కూలుకు వెళ్లేవాడు. నిజాయితీగా బతకాలంటే మన అవసరాలు చాలా తక్కువగా ఉండాలి. ఖరీదైన అవసరాలకూ, అడంబరాలకూ అలవాటుపడేకొద్దీ తెలియకుండానే క్రమేణా నీతినిజాయితీలను కోల్పోతామన్నది రామ్ నమ్మకం. వారి బావ బెంగుళూరు బదిలీ అయ్యారు. రామ్, సుందరయ్యలను బెంగుళూరు వచ్చి తమతో ఉండి చదువుకోవాలని బావ అభ్యర్థించాడు. వాళ్లూ అంగీకరించారు. ఆ సంవత్సరంలోనే జాతీయోద్యమంలో సుందరయ్య జైలుకు వెళ్లాడు. రామ్ చిన్నప్పట్నించీ చాలా పట్టుదల మనిషి. రామ్ మూడో అక్క పెళ్లి భోజనాలకు మాంసంతో పలావ్ చెయ్యాలని పెద్దలు నిర్ణయించారు. మాంసం వండొద్దని సుందరయ్య, రామ్ పట్టుపట్టారు. అప్పటికి వీరు స్కూల్లో చదువుకుంటున్న పిల్లలు కాబట్టి వారి మాటలను ఎవరూ పట్టించుకోలేదు. మాంసంతో పలావు వండి పెద్ద రాసి పోశారు. తమ మాట వినకుండా మాంసం వండినందుకు కోపంతో రామ్ రెండు గంపల ఇసుక తీసుకువచ్చి పలావులో కలిపేశాడు. ఇంకేం చేస్తారు, ఇక దాన్ని పారబోశారు. చిన్నప్పట్నించి రామ్‌కి మొండి పట్టుదలతోపాటు అన్న సుందరయ్య అంటే విపరీతమైన భక్తి, గౌరవం. ఇంటర్మీడియట్ పూర్తికాగానే రామ్‌కు ఇంజినీరింగ్, మెడిసిన్ రెండింటిలోనూ సీటు వచ్చింది. ఈ సమాజానికి సేవ చేయాలంటే ఇంజినీరింగ్‌కన్నా మెడిసిన్ చదవడం మంచిదని ప్రజలకు ప్రత్యక్షంగా సేవచేసే అవకాశం అభిస్తుందని సుందరయ్య సలహా ఇచ్చాడు. రామ్ మద్రాసులో ఉండగా ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ (ఎఐఎస్ఎఫ్)ను స్థాపించడంలో ప్రముఖ పాత్ర వహించాడు. రామ్ 1933-38 మధ్య మద్రాసులో మెడిసిన్ పూర్తి చేశాడు. తన క్లాస్‌మేట్ సుగుణను వివాహం చేసుకున్నాడు. రామ్ 1940లో నెల్లూరు బార్కాస్‌లో ప్రజావైద్యశాలను ప్రారంభించాడు. రామ్ మెడిసిన్ చదివేటప్పుడే ఆస్తి పంపకాలు జరిగి పోయాయి. సుందరయ్య తన వాటాగా వచ్చిన ఆస్తిని పెద్దన్న వెంకట రమణారెడ్డికి అమ్మేసి ఆ డబ్బును కమ్యూనిస్టు పార్టీకి ఖర్చు పెట్టాడు. సుందరయ్య ఏంచెప్పినా రామ్ అంగీకరించే వాడు. ఆ ధైర్యంతోనే రామ్ పేరిట వచ్చిన ఆస్తిని కూడా సుందరయ్య అమ్మేసి పార్టీ కోసం ఖర్చు పెట్టేశాడు. రామ్ ఆసుపత్రి పెట్టేనాటికి ఆయన పేరుతో పైసా ఆస్తి లేదు. ఆసుపత్రి స్థాపన కోసం పెద్దన్న ఐదు వేల రూపాయలిచ్చాడు. రామ్ ప్రారంభించిన ఆసుపత్రిలో తానూ, భార్య సుగుణ, మిత్రుడు సోమయ్య డాక్టర్లుగానూ, రహీం కాంపౌడర్‌గానూ చేరారు. ఆసుపత్రిలో పనిచేసేవారు కనీస జీవితావసరాలకు సరిపోయే డబ్బు మాత్రమే తీసుకుంటూ ఆసుపత్రిని అభివృద్ధిచేస్తూ పేద ప్రజలకు సేవ చేయాలన్నది వారి లక్ష్యం. ఈ ముగ్గురు డాక్టర్లు ఎంతో సేవాభావంతో, ప్రేమతో వైద్యం చేయడం వల్ల డాక్టర్ రామ్ ప్రాక్టీస్ పెరిగింది. తన వద్దకు వచ్చే పేదలకు ఉచితంగా వైద్యం చేసేవాడు. తాను రోడ్డు మీద పోతుండగా ఎవరైనా ఆరోగ్యం బాగాలేక రోడ్డు పక్కన పడిపోయి ఉంటే చేతుల్తో ఎత్తుకుపోయి రిక్షాలో పెట్టి ఆసుపత్రికి తీసుకువెళ్లి వ్యాధి నయం చేసి పంపేవాడు. బీద పిల్లలు జాలిగా కనిపిస్తే వాళ్లను దగ్గరకు పిలిచేవాడు. వాళ్లకు కావలసినవన్నీ కొనిపెట్టేవాడు. వాళ్లు తింటుంటే సంతోషపడేవాడు. వాళ్లతోపాటు తానూ కూర్చొని తినేవాడు. తన చిన్నప్పట్నించీ ఎప్పుడు రిక్షా ఎక్కినా దిగి వెళ్లేటప్పుడు రిక్షా వ్యక్తికి డబ్బులు ఇచ్చి నమస్కారం పెట్టేవాడు. కనిపించిన రిక్షా, జట్కా బళ్లవారిని పేరుపేరునా పలుకరించేవాడు. ఇవన్నీ చూసిన ప్రజలు డాక్టర్ రామ్‌ను 'పిచ్చి డాక్టర్' అని చెప్పుకునేవాళ్లు.

రెండో ప్రపంచ యుద్ధంలో సైన్యానికి సహాయం చేయడం కోసం డాక్టర్ రామ్, ఆయన భార్య సుగుణ, మిత్రుడు డాక్టర్ సోమయ్య మిలటరీలో చేరాలనుకున్నారు. 1942లో సోమయ్య, సుగుణలను మిలటరీలోకి తీసుకున్నారు. రామ్‌పై 'కమ్యూనిస్టు' అనే ముద్ర ఉండటంతో తీసుకోలేదు. ఈ దశలో రామ్ నెల్లూరు ఆసుపత్రి మూసివేసి ఉన్నత విద్య అభ్యసించడానికి మద్రాసు వెళ్లాడు. స్టాన్లీ ఆసుపత్రిలో ఉద్యోగం చేస్తూ ఎంఎస్ పరీక్షకు హాజరుకావాలన్నది ఆయన కోరిక. 1943లో బెంగాల్‌లో కరువొచ్చింది. కొన్ని లక్షల మంది ప్రాణాలను బలి తీసుకున్న ఆ కరువు సహాయక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు రామ్ మద్రాసు, నెల్లూరు నుంచి కొంతమంది యువకులను తీసుకుని బెంగాల్ వెళ్లాడు. నిద్రాహారాలు మాని వారికి సేవ చేశారు. అదే సమయంలో కరువు ప్రాంతాలను సందర్శించడానికి వచ్చిన గాంధీ, రామ్ సేవల్ని మెచ్చుకున్నారు. కరువు ప్రాంతాల్లో గుట్టలు గుట్టలుగా పడివున్న శవాల్ని చూసి రామ్ చలించిపోయాడు. చాలా రోజులపాటు తిండి తినలేకపోయాడు. మామూలు మనిషి కాలేకపోయాడు. రెండో ప్రపంచ యుద్ధం ముగియడంతో సోమయ్య, సుగుణ మిలటరీ నుంచి తిరిగి వచ్చేశారు.

సోమయ్య మద్రాసులో ప్రభుత్వ ఆసుపత్రిలో చేరగా, సుగుణ మద్రాసు ఆసుపత్రిలో చేరింది. ఉదయాన్నే టిఫిన్ చేసి స్టాన్లీ ఆసుపత్రికి వచ్చేవాడు రామ్. రోజుకు 16 గంటలపాటు ఆసుపత్రిలో గడిపేవాడు. వైద్యం తప్ప వేరే ప్రపంచం ఉండేది కాదు. 1946-47 ప్రాంతాల్లో రామ్‌కూ, సుగుణకూ అభిప్రాయబేధాలొచ్చాయి. సుగుణ కోయంబత్తూరు వెళ్లిపోయి అక్కడే ప్రాక్టీసు పెట్టుకుంది. దీంతో రామ్ మానసికంగా దెబ్బతిన్నాడు. డయాబెటిస్ వచ్చింది. రామ్ తరువాత రాజ్యలక్ష్మిని వివాహం చేసుకున్నాడు. రామ్ దంపతులకు నలుగురు పిల్లలు. పెద్దవాడు మిత్ర, రెండో అబ్బాయి సత్య, మూడో, నాలుగో సంతానం విద్య, జ్యోతి. రామ్ మళ్లీ నెల్లూరు వచ్చాడు. శంకర అగ్రహారంలో ప్రాక్టీసు పెట్టాడు. మళ్లీ ఆసుపత్రి ప్రారంభించాడని తెలియగానే పూర్వం ఆయన దగ్గరకు వచ్చిన రోగులంతా రాసాగారు. మళ్లీ పేదలందరికీ ప్రాణం లేచొచ్చింది.

రాష్ట్రంలో వైద్య రంగానికి మహర్దశ

వైసిపి ఎస్‌టి సెల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మత్స్యరాస వెంకట లక్ష్మి

ప్రజాశక్తి పాడేరు

వైసిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో వైద్య రంగానికి మహర్దశ పట్టిందని వైసిపి ఎస్‌టి సెల్ రాష్ట్ర అధ్యక్షులు మత్స్యరాస వెంకటలక్ష్మి అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైద్య రంగానికి అధిక ప్రాధాన్యతనిచ్చి రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలను నెలకొల్పేందుకు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆమె ప్రజాశక్తితో మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో ఐదు మెడికల్ కళాశాలల్లోనూ, వచ్చే ఏడాది పాడేరు మెడికల్ కళాశాలలోనూ అడ్మిషన్లు ప్రారంభించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. రాష్ట్రంలో ప్రజలకు వైద్య ఆరోగ్య సేవలను మరింత విస్తృతం చేసేందుకు గ్రామస్థాయిలో విలేజ్ హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో మల్టీస్పెషాలిటీ ఆసుపత్రులను ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారన్నారు. గిరిజన ప్రాంతాల్లో డోలీ మోతలను నియంత్రించి గర్భిణి, శిశు ఆరోగ్య సేవలను విస్తరించేందుకు ప్రభుత్వ ఆస్పత్రుల్లో బర్త్ వెయిటింగ్ రూమ్స్ ఏర్పాటు చేస్తున్నట్లు, మొబైల్ క్యాంపులు ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఏజెన్సీ ప్రాంతాల్లో సికిల్‌సెల్ ఎనీమియా బాధితులకు ప్రభుత్వం రూ.10వేలు పింఛన్ ఇస్తుందని, వారికి అందించే చికిత్సలు, వైద్య పరీక్షలను మెరుగుపరుస్తోందని తెలిపారు. జి.మాడుగుల మండలం మారుమూల ప్రాంతమైన మద్ది గరువులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని

ఇటీవల ఏజెన్సీకి వచ్చిన ఆరోగ్య శాఖ మంత్రిని కోరినట్లు డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి తెలిపారు.

బ్రెయిన్ స్ట్రోక్ పట్ల అప్రమత్తత అవసరం

(8వ పేజీ తరువాయి..) డయాబెటిస్‌ను నియంత్రించడం, ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, అధిక ఆల్కహాల్ వినియోగాన్ని నివారించడం వంటి ప్రమాద కారకాలను నిర్వహించడం ద్వారా బ్రెయిన్ స్ట్రోక్‌లను నివారించవచ్చు.

బ్రెయిన్ స్ట్రోక్ ఎలా నిర్ధారణ అవుతుంది ?

శారీరక పరీక్ష, మెడికల్ హిస్టరీ అసెస్‌మెంట్, సిటి స్కాన్‌లు, ఎంఆర్ఐ వంటి బ్రెయిన్ ఇమేజింగ్ టెక్నిక్‌లు, అంతర్లీన కారణాన్ని అంచనా వేయడానికి రక్త పరీక్షల ద్వారా సాధారణంగా నిర్ధారణ చేయబడుతుంది.

సిఫార్సు చేయబడిన చికిత్స ఏమిటి ?

స్ట్రోక్ రకం, తీవ్రతపై ఇది ఆధారపడి ఉంటుంది. ఇస్కీమిక్ స్ట్రోక్‌లను క్లాట్ బస్టింగ్ డ్రగ్స్ లేదా మెకానికల్ థ్రోంబెక్టమీ వంటి విధానాలతో చికిత్స చేయవచ్చు.

ఫాస్ట్‌ఫుడ్, చెడు వ్యసనాలతో రోగాలు

డాక్టర్ హరిబాబు, అభయ ఆరోగ్య హాస్పిటల్

ప్రజాశక్తి - చోడవరం రూరల్

ఫాస్ట్ ఫుడ్, ధూమపానం, మద్య పానం లాంటి వ్యసనాల వల్ల చిన్న వయసులోనే దీర్ఘకాలిక రోగాల బారిన పడుతున్నారని చోడవరం సుగర్ ఫ్యాక్టరీ మెడికల్ ఆఫీసర్, అభయ ఆరోగ్య హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఎల్.హరిబాబు తెలిపారు. నిత్య వ్యాయామం, సమతుల పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా రోగ నిరోధకశక్తిని పెంచుకొని ఆరోగ్యంగా జీవించవచ్చని చెప్పారు. డాక్టర్స్ డే సందర్భంగా ప్రజాశక్తికి ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే...

నేటి యువత బయట దొరికే ఆహార పదార్థాలను ఎక్కువగా తింటున్నారు. ధూమపానం, మద్య పానంలాంటి వ్యసనాలను అలవాటు చేసుకుంటున్నారు. దీనివల్ల తక్కువ వయసులో బిపి, షుగర్, కొలెస్ట్రాల్, గ్యాస్ట్రిక్ ఇంటి దీర్ఘకాల అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారు. మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే రోజుకు 3-4 లీటర్ల నీరు తాగాలి. రోజూ తినే ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు ఉండేలా చూసుకోవాలి. ఇటువంటి ఆహారం తీసుకోవడం వల్ల శరీరానికి మినరల్స్, విటమిన్స్ లభించి, రోగనిరోధక శక్తి పెరుగుతుంది. తద్వారా తొందరగా రోగాల బారిన పడే అవకాశముండదు. సరైన

ఆహారంతో పాటు ప్రతిఒక్కరూ మానసికంగా బలంగా ఉండాలి. ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా భయపడకుండా వైద్య నిపుణులను సంప్రదించాలి. కొంతమంది ప్రతి చిన్న విషయానికీ భయపడి డిప్రెషన్, ఇన్సోమ్నియా లాంటి మానసిక వ్యాధుల బారిన పడుతున్నారు. తాను చిన్నప్పటి నుంచి పెరిగిన ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం విడిచిపెట్టి అభయ ఆరోగ్య హాస్పిటల్‌ను పారంభించినట్లు డాక్టర్ హరిబాబు తెలిపారు.

డాక్టర్స్‌డే సందర్భంగా
సహ వైద్యులకు,
సిబ్బందికి, ప్రజలకు,
ఏజెంట్లకు,
మిత్రులకు,
డాక్టర్స్‌డే
శుభాకాంక్షలు
ఎన్.సూర్యనారాయణ
ఆర్ఎంపి, సూర్యసాయి క్లినిక్
గుడివాడ, పాడేరు
సెల్ : 9490451634

డాక్టర్స్‌డే
శుభాకాంక్షలు
Proprietary
kasi Viswararao
Lab Tecnision
RANA DHEER CLINICALLABORATORY
రణధీర్ క్లినికల్ లేబొరేటరీ
ఫారెస్ట్ ఆఫీసు ఎదురుగా, బివిఆర్ కాంప్లెక్స్,
మెయిన్‌రోడ్డు, పాడేరు, సెల్ : 9492409008

కంటి చూపును కాపాడుకోవాలి

అనన్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ జి.జ్యోతి

ప్రజాశక్తి- సబ్బవరం

'ఆధునిక కాలంలో జీవన శైలి, జన్యుపరంగా, రుగ్మతల పరంగా, పని ప్రదేశాల్లో ఉండే కెమికల్స్, ప్రమాదాలు, చెడు వ్యసనాలు వంటి కారణాల వల్ల కంటి సంబంధిత సమస్యలు తలెత్తుతుతాయి. అందువల్ల ప్రతి ఒక్కరూ దృష్టి లోపాలపై తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది' అని అనన్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నేత్ర వైద్యులు డాక్టర్ జి.జ్యోతి అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆమె ప్రజాశక్తితో పలు అంశాలపై మాట్లాడారు. ఆ వివరాలు ఆమె మాటల్లోనే...

శారీరక వ్యాధులైన మధుమేహం, రక్తపోటు, కిడ్నీ సమస్యల కారణంగా పలు దృష్టి సమస్యలు తలెత్తుతున్నాయి. కంటి పొరల్లో వచ్చే మార్పులతో కేటారాక్ట్, గ్లకోమా, నల్లగుడ్డు మచ్చలు, ఆహార లోపాలతో నల్లగుడ్డు పుండ్లు, రేచీకటి, కార్నియల్ జెరోసిస్ వంటి కంటి సంబంధిత సమస్యలు వస్తున్నాయి. పారిశ్రామిక ప్రమాదాలు అనగా కంటిలో కెమికల్స్ పడటం, అగ్ని యంత్ర, రోడ్డు ప్రమాదాలతో కూడా పలు దృష్టి లోపాలు ఏర్పడతాయి. దూమపానం, మద్యపానం, గుట్కా, పాస్పరాగ్ వల్ల కంటి సమస్యలు వస్తాయి. కంటిలోని కటకం ద్వారా వస్తువులను గుర్తిస్తాం. ఆ కటకం మసకబారడం వల్ల కేటరాక్టు సంభవిస్తుంది. భారతదేశంలో 24 మిలియన్లకు పైగా కేటరాక్ట్ సమస్యతో బాధపడుతున్నారు. వయసు ప్రభావం, మధుమేహం, గాయాలు, ఇన్ఫెక్షన్లు, కొన్ని రకాల మందుల వల్ల శుక్లాలు ఏర్పడతాయి. దీంతో చూపు మసకబారడం, వాహన వెలుతురు వల్ల మిరిమిట్లు గొలపడం వంటి సమస్యలు తలెత్తుతాయి. దీనికి శస్త్ర చికిత్సే మార్గం. మసకబారిన సహజ లెన్స్‌ను తొలగించి కృత్రిమ ఐఒఎల్‌ను కంటిలో అమర్చుతారు. ఈ శస్త్ర చికిత్సకు 2.8 ఎంఎం సైజు గల చిన్న రంధ్రాన్ని చేసి దాని ద్వారా సూక్ష్మ పరికరాన్ని ఉపయోగించి అల్ట్రా సౌండ్ కంపనాల ద్వారా శుక్రాన్ని చిన్న ముక్కలుగా చేసి సున్నితంగా బయటకు తీస్తారు. ఆ తరువాత కొత్త లెన్స్‌ను కంటిలో అమర్చుతారు. కుట్లు వేయాల్సిన అవసరం లేదు.

శస్త్ర చికిత్సలో కొత్త విధానం : కంటి శుక్లాల ఆపరేషన్లు ఫేకో (phaco) సర్జరీ ద్వారా అత్యాధునిక పద్ధతిలో చేస్తారు. ఈ సూక్ష్మ చికిత్సతో ఆసుపత్రిలో ఉండాల్సిన పని లేదు.

డయాబెటిక్ రేటినోఫతి : డయాబెటిస్ నిర్ధారణ అయిన వాళ్ళు తప్పనిసరిగా ఈ పరీక్ష చేయించుకోవాలి. తర్వాత ప్రతి సంవత్సరం ఈ పరీక్ష చేయించుకుంటూ ఉండాలి.

గ్లకోమా (నీటి కాసులు)కు ప్రత్యేక పరీక్షలు : కంటి లోపల ఒత్తిడి తగ్గి పక్కచూపు తగ్గుతుంది. రోగం ముదిరే వరకు రోగి ఈ సమస్య తెలుసుకోలేరు. గ్లకోమా ఎక్కువగా 40 ఏళ్లు పైబడిన, కుటుంబీకుల్లో గ్లకోమా ఉన్నవారికి వచ్చే అవకాశం ఉంది. స్టెరైడ్ మందుల వాడకం, మధుమేహం, హైపర్ టెన్షన్‌లు ఉన్నవారు, లైట్ చుట్టూ రంగుల వలయాలు కనిపించేవారికి ఈ వ్యాధి వచ్చే అవకాశముంది. గ్లకోమాతో పోయిన రూపు తిరిగి రాదు. కాబట్టి ప్రాథమిక దశలో

గుర్తించడం ఎంతో ముఖ్యం. ఉన్న చూపును మందులతో లేదా శస్త్ర చికిత్సతో లేదా లేజర్ చికిత్సతో నిలబెట్టవచ్చు. అందువల్ల 40 సంవత్సరాలు దాటిన వారు గ్లకోమా స్క్రీనింగ్ టెస్ట్ చేయించుకుంటే మంచిది. చిన్న పిల్లల్లో దృష్టి లోపాలను సకాలంలో గుర్తించి సరిచేసుకోవాలని డాక్టర్ జి.జ్యోతి సూచించారు.

24 గంటలు చూడబడును.

డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, ఏజెంట్లకు,
శ్రేయోభిలాషులకు, మిత్రులకు,
డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
డా॥ ఎ.శంకరరావు
M.D.
AMMA HOSPITAL
Near By Union Bank Upstair
Old Busstand, Paderu, Alluri Dist.

డాక్టర్స్‌డే సందర్భంగా
సహ వైద్యులకు,
సిబ్బందికి, ప్రజలకు,
ఏజెంట్లకు, మిత్రులకు,
డాక్టర్స్‌డే
శుభాకాంక్షలు
డా॥ సుబ్రమణ్యం
లక్ష్మి ప్రసన్న క్లినిక్
పాత ఏరియా హాస్పటల్ ఎదురుగా,
మెయిన్‌బజార్, విశాఖరోడ్, పాడేరు

డాక్టర్స్‌డే సందర్భంగా
సహ వైద్యులకు,
సిబ్బందికి, ప్రజలకు,
ఏజెంట్లకు,
మిత్రులకు,
డాక్టర్స్‌డే
శుభాకాంక్షలు
డా॥ జి.శ్రీనివాస్ పట్నాయిక్
ఆర్ఎంపి, లక్ష్మి క్లినిక్, పాతబస్టాండు
వద్ద మెయిన్‌రోడ్డు, పాడేరు
సెల్ : 94416 62835

డాక్టర్స్‌డే సందర్భంగా
సహ వైద్యులకు,
సిబ్బందికి, ప్రజలకు,
ఏజెంట్లకు, మిత్రులకు,
డాక్టర్స్‌డే
శుభాకాంక్షలు
డా॥ డి.ప్రసాద్
శ్రీ మోదమహాలక్ష్మి క్లినిక్
శ్రీనివాస్‌లాడ్జి మరియు ఎస్.బి.ఐ.ప్రక్కన
విశాఖరోడ్, పాడేరు. సెల్ :9491073599

డాక్టర్స్‌డే సందర్భంగా సహ వైద్యులకు,
సిబ్బందికి, ప్రజలకు, మిత్రులకు,
డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...
Dr.Biswas (RMP)
BISWAS MEDICAL &
GENERAL STORES
మెయిన్ రోడ్, పెదబయలు మండలం, అల్లూరి జిల్లా

డాక్టర్స్‌డే సందర్భంగా
సహ వైద్యులకు,
సిబ్బందికి, ప్రజలకు,
మిత్రులకు,
డాక్టర్స్‌డే
శుభాకాంక్షలతో...
B.Biswas (RMP)
మెయిన్ రోడ్, అరకు సంతబయలు
డుంబ్రిగుడ (మం), అల్లూరి జిల్లా

డాక్టర్స్‌డే సందర్భంగా
సహ వైద్యులకు,
సిబ్బందికి, ప్రజలకు,
మిత్రులకు, డాక్టర్స్‌డే
శుభాకాంక్షలతో...
డా॥ కె.పద్మారావు (యం.డి)
సాయిరాం క్లీనిక్
కామయ్యపేట రోడ్ ఎదురుగా
మెయిన్ రోడ్, హుకుంపేట (మం), అల్లూరి జిల్లా

డాక్టర్స్‌డే సందర్భంగా సహ వైద్యులకు,
సిబ్బందికి, ప్రజలకు, ఏజెంట్లకు,
మిత్రులకు, డాక్టర్స్‌డే
శుభాకాంక్షలు
ప్రొ॥ కె.మోహన్
శ్రీ వాసవి కె.వి.ఆర్. మెడికల్
అండ్ జనరల్ స్టోర్
మెయిన్‌రోడ్, హుకుంపేట, అల్లూరిజిల్లా.

డాక్టర్స్‌డే సందర్భంగా
సహ వైద్యులకు,
సిబ్బందికి, ప్రజలకు,
మిత్రులకు, డాక్టర్స్‌డే
శుభాకాంక్షలతో...
డా॥ పాంగి రాంబాబు, MBBS
మెడికల్ ఆఫీసర్
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (PHC)
డుంబ్రిగుడ, డుంబ్రిగుడ (మం), అల్లూరి జిల్లా

డాక్టర్స్‌డే
శుభాకాంక్షలు

మన్య ప్రాంతంలో గిరిజన ప్రజలందరికీ
నిరంతర వైద్య ఆరోగ్య సేవలందించేందుకు
కృషి చేస్తున్న వైద్య నిపుణులు,
వైద్యాధికారులందరికీ శుభాభినందనలు...
డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి
YSRCP ST సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు,
జెడ్.పి.టి.సి., జి.మాడుగులు, అల్లూరి జిల్లా.

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు

డా॥ కె.చరణ్
పశువైద్యాధికారి
B.V.Sc & AH, PGDAW

డా॥ కె.వి.వరప్రసాద్
(వైద్యాధికారి)
బాకూరు
పశువైద్యశాల హుకుంపేట
హుకుంపేట (మం), అల్లూరి జిల్లా

డాక్టర్స్‌డే సందర్భంగా సహ వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...
దొడ్డి అమిత్‌కుమార్
ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జోనల్ జాయింట్ సెక్రటరీ
విజయరామరాజుపేట, బుచ్చయ్యపేట మండలం, అనకాపల్లి జిల్లా.

డాక్టర్స్‌డే సందర్భంగా సహ వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...
Dr.Biswas Alip (RMP)
గౌరి క్లీనిక్
మెయిన్ రోడ్, పెదబయలు మండలం, అల్లూరి జిల్లా

గిరిజనులకు అండగా 'జీవన రేఖ'

- తల్లులు కోల్పోయిన చిన్నారులకు పాల డబ్బాలు పంపిణీ - విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహం - టైలరింగ్, కంప్యూటర్‌లో ఉచిత శిక్షణ

పాల డబ్బాలు అందజేస్తున్న సంస్థ ప్రతినిధులు

ప్రజాశక్తి-డుంబ్రిగుడ

మండలంలోని అరకు సంత బయలు గ్రామంలో ఉన్న లైఫ్ లైన్ జీవన్ రేఖ హాస్పిటల్, యూనిటీ ఫర్ చారిటీ సంయుక్తంగా నిరుపేద గిరిజన విద్యార్థులకు, యువతకు, చిన్నారులకు పలు సేవలు అందిస్తూ వారికి అండగా ఉంటున్నాయి. అనంతగిరి, అరకులోయ, డుంబ్రిగుడ, హుక్కుంపేట, పెదబయలు, ముంచంగిపుట్టు మండలాలతో పాటు ఏజెన్సీ వ్యాప్తంగా తల్లులు కోల్పోయిన ఆర్థిక స్థోమత లేని చిన్నారులకు ఉచితంగా పాల డబ్బాలను పంపిణీ చేస్తున్నారు. ఇప్పటివరకు సుమారు 70 మంది చిన్నారులకు ఉచితంగా పాల డబ్బాలు పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆర్థికంగా వెనుకబడి, చదువుకోవాలనే ఆసక్తి కలిగిన నిరుపేద చిన్నారులకు, తల్లిదండ్రులు కోల్పోయిన చిన్నారులకు ప్రైవేట్ పాఠశాలల్లోనూ, కళాశాలల్లోనూ ఫీజులను చెల్లించి ఆర్థిక సాయం అందిస్తూ వారి చదువుకు ప్రోత్సాహాన్ని అందిస్తున్నారు. గిరిజన యువత స్వతసిద్ధంగా జీవనోపాధి పొందాలన్న ఉద్దేశంతో లైఫ్ లైన్ జీవన రేఖ హాస్పిటల్, యూనిట్ ఫర్ చారిటీ సంయుక్తంగా పివిటిజి యువతీ, యువకులకు ఉచితంగా కంప్యూటర్, టైలరింగ్‌లో శిక్షణ ఇస్తున్నారు. ఈ సమయంలో వారికి భోజన సౌకర్యాన్ని వారే కల్పిస్తున్నారు. సేవ దృక్పథంతో గిరిజనులకు అందుబాటులో వైద్య సేవలను కూడా అందిస్తున్నారు.

B. Srinivasa Rao
Proprietor
94918 01779
VISHNU SAI MEDICALS
Main Road, Pedabayalu, Alluri Seetha Rama Raju District-40

డాక్టర్స్‌డే సందర్భంగా వైద్యులకు, సహాయకులకు, తోటి సిబ్బందికి ప్రజలకు, మిత్రులకు హృదయపూర్వక శుభాకాంక్షలు
డా॥ కె.కరుణ
మెడికల్ ఆఫీసర్,
ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, కిల్లోగూడ
డుంబ్రిగుడ మండలం, అల్లూరిసీతారామరాజు జిల్లా.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, మెడికల్ సిబ్బందికి, ప్రజలకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
డా॥ గణేశ్వరరావు సాగరి
వైద్యాధికారి, పశువైద్యశాల, కాశీపట్నం.
అనంతగిరి మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లా.

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, సహాయకులకు, ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
డాక్టర్స్ డే శుభాకాంక్షలు
డా॥ కె.వెంకటకృష్ణ
M.B.B.S., M.D.,
మెడికల్ ఆఫీసర్, బుచ్చయ్యపేట
మరియు
పి.హెచ్.సి. సిబ్బంది
బుచ్చయ్యపేట మండలం, అనకాపల్లి జిల్లా.

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
Abhay Arogya Hospital
అత్యుత్తమ వైద్యం మీ చేరువలో...
డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, మెడికల్ సిబ్బందికి, ప్రజలకు, తోటి మిత్రులకు, అధికారులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
Dr. LAKKARAJU HARI BABU
MBBS, PGC (Clinical Neurology), BLS, ACLS, ATLS
Medical Office at Chodavaram Cooperative Sugar Factory Ltd.
Ex Jr. Consultant (Neurology) Indus Hospital, Vizag
Ex. Medical Officer NTPC (PSU)
General Physician & Civil Assistant Surgeon & Clinical Neurologist
D.No. 18-127, Co-operative Colony, Besides Mahati Public School, Chodavaram
అపాయింట్‌మెంట్ కొరకు సంప్రదించండి.
8074288865 / 6302456995
e-mail : hariprince104@gmail.com

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, సిబ్బందికి, ప్రజలకు, ఏజెంట్లకు, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...
నీలి నారాయణ
వైద్యాధికారి (రిటైర్డ్ పార మెడికల్ ఆఫీసర్)
లైఫ్‌లైన్ జీవనరేఖ హాస్పిటల్
మెయిన్‌రోడ్, అరుకు సంతబయలు
డుంబ్రిగుడ మండలం, అల్లూరి జిల్లా.

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు, సిబ్బందికి, ఏజెంట్లకు, మిత్రులకు, డాక్టర్స్‌డే శుభాకాంక్షలతో...
Happy National Doctor's Day! July-1
డా॥ వి.సునీల్‌కుమార్ MBBS మెడికల్ ఆఫీసర్
డా॥ బి.శ్రీనివాసరావు MBBS
మరియు పి.హెచ్.సి. సిబ్బంది
చీడికాడ, చీడికాడ మండలం, అనకాపల్లి జిల్లా

అనకాపల్లిలో అత్యాధునిక పరికరాలతో
పండూరి డెంటల్
చిగుళ్ళ వాపును సరిచేయుట
యాక్సిడెంటల్ దవడ ఎముకలు సరిచేయుట
డిజిటల్ డెంటల్ ఎక్స్‌రే
గణేష్‌స్కాన్ సెంటర్ ఎదురుగా, ఆర్టీసీ కాంప్లెక్స్ ఇన్‌గేట్ ఎదురుగా, అనకాపల్లి, విశాఖ జిల్లా.
సెల్ : 9390355143
డా॥ పి.హెచ్.గణేష్‌బాబు
BDS
కాస్మోటిక్ డెంటల్ సర్జన్
Regd.No. A-10774
మా ప్రత్యేకతలు
యాక్సిడెంట్ దవడ ఎముకలు సరి చేయుట
రూట్ కెనాల్ చికిత్స
చిగుళ్ళ వాపును సరిచేయుట (ఫ్లాప్ సర్జరీ)
ఫిక్స్‌డ్ డెంచర్స్ మరియు పళ్ళసెట్లు కట్టుట
క్లీనింగ్ మరియు బ్లీచింగ్ చికిత్స

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
డా॥ యక్కల రామకృష్ణ M.B.B.S., D.C.H., పిల్లల వైద్య నిపుణులు
డా॥ యక్కల కృష్ణ మనోజ్ M.D., (Pediatrics) పిల్లల వైద్య నిపుణులు
డా॥ పూసర్ల మౌనిక M.D., Pulmonology (Chest) ఊపిరితిత్తులు & జనరల్ వైద్య నిపుణులు
KRISHNA GUPTA CHILDREN & CHEST HOSPITAL
కృష్ణ గుప్త
పిల్లలు & ఛాతీ ఆసుపత్రి
రామారావుపేట, నర్సీపట్నం. ఫోన్: 08932-226064, సెల్: 8500637754

సమతుల ఆహారంతో మధుమేహం అదుపు

ప్రజాశక్తి - గాజువాక

నిరంతర వ్యాయామం, మంచి ఆహారపు అలవాట్లతోనే మధుమేహం (సుగర్ వ్యాధి)ని నియంత్రించవచ్చని ఎంవిఆర్ డయాబెటిస్ ఫుడ్‌కేర్ ఆసుపత్రి ప్రముఖ సుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ ఎం.రమేష్‌కుమార్ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా మధుమేహం (సుగర్)వ్యాధిపై ప్రజలపై అవగాహనకు పలు అంశాలను వివరించారు. వివరాలు ఆయన మాటల్లోనే... సుగర్ వ్యాధి రెండు రకాలుగా ఉంటుంది. టైప్-1, టైప్-2 డయాబెటిస్. ఇప్పుడు టైప్-2 డయాబెటిస్ ఎక్కువగా ఉంది.

సుగర్ వ్యాధికి కారణాలు

వంశపారంపర్యం, స్థూలకాయం, మానసిక ఒత్తిడి, శారీరక శ్రమ లోపించడం

ఆహారపు అలవాట్లులో మార్పు వల్ల సుగర్ వ్యాధి వచ్చే అవకాశాలున్నాయి.

వేగంగా వ్యాధి విస్తరణ

1970లో 50ఏళ్ల పైబడిన వారికి మాత్రమే వచ్చే మధుమేహ వ్యాధి, ఇప్పుడు 30, 40 ఏళ్ల మధ్య ఉన్న వారికి ఎక్కువగా వస్తుంది.

నివారణకు సూచనలు

1. మొలకెత్తిన గింజలను ఆహారంగా తీసుకోవాలి
2. శారీరక శ్రమ ఎక్కువగా చేయాలి
3. స్థూలకాయాన్ని నివారించాలి
4. పప్పు, పులుసు, ఇగురు కూరలు తీసుకోవాలి
5. ఉప్పు, నూనె వాడకాన్ని బాగా తగ్గించాలి

దీంతో వ్యాధిపీడితుడు శక్తి సామర్థ్యాలు తగ్గి ఆర్థిక, ఆరోగ్య సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్నారు. దేశంలో 1990 నుంచి 2013 సంవత్సరం వరకూ సుగర్ వ్యాధి బాధితులు విపరీతంగా పెరిగారు. 1990 వరకూ సుగర్ వ్యాధి ప్రపంచ గణాంకాల్లో చూస్తే అప్పట్లో 10వ స్థానంలో కూడా లేని వ్యాధి, 2013 లెక్కల ప్రకారం చూస్తే 8వ స్థానానికి చేరుకుంది.

సుగర్ వ్యాధి రావడానికి అనుకూలమైన ప్రదేశాన్ని మనుషులే సృష్టిస్తున్నారు. దీనికి ఉదాహరణ.. ఒక తుపాకీలో బులెట్ ట్రిగ్గర్ నొక్కితే గాని బయటకు రాదు. అదే విధంగా సుగర్ వ్యాధి రాకుండా ట్రిగ్గర్ నొక్కాల్సిన బాధ్యత ప్రజలపై ఉంది. విత్తనాలు అనేవి మంచి భూముల్లో మాత్రమే మొలకెత్తుతాయి. బీడు భూముల్లో మొలకెత్తవు. ఇది ఎంత సత్యమో సుగర్ వ్యాధి రావడానికి శరీరంలో ఆ అవకాశాలను మనుషులే కల్పిస్తున్నారు. శుభకార్యాల్లోనూ, పర్వదినాల్లోనూ, పుట్టినరోజుల్లో, శుభాకాంక్షలు తెలిపే సమయాల్లోనూ విపరీతమైన ఖర్చు చేసి స్వీట్లు, కూల్‌డ్రింక్లు సేవిస్తున్నారు. దీంతో, ఈ వ్యాధి వేగంగా వస్తుంది. ఇలాంటి సమయాల్లో పండ్లు, మజ్జిగ, కొబ్బరినీళ్ల వంటివి తీసుకుంటే మంచిది. వీటి ద్వారా సుగర్ వ్యాధి రాదు. పెళ్లిళ్ల చేసేటప్పుడు అతిథులకు బాగా మర్యాద

ప్రముఖ మధుమేహ వ్యాధి నిపుణులు రమేష్‌కుమార్
ఎంవిఆర్ డయాబెటిస్ ఫుడ్‌కేర్ సెంటర్

చేయాలనే తపనలో అధికంగా వంటకాలతో భోజనం ఏర్పాటు చేస్తున్నాం. ఇది ఎంత మాత్రం మంచిది కాదు. ఆ భోజనాలు

చేయడంతో సుగర్, బిపి, గుండె పోటు, పక్షవాతం వంటి అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. సంప్రదాయ బద్ధంగా ఉండే పండ్లు, కాయగూరలతోనే భోజనం చేయడం మంచిది.

మంచి ఆహారపు అలవాట్లతో సంపూర్ణ ఆరోగ్యం

సుగర్ వచ్చింది కదా అని నిరుత్సాహపడాల్సిన పని లేదు. జాగ్రత్త పడి ఆహారపు అలవాట్లు మార్చుకుంటే ఆరోగ్యవంతంగా జీవిస్తారు. ప్రధానంగా పాలిష్ పట్టిన బియ్యం తినకూడదు. ముడి బియ్యం తినాలి. పీచుతో ఉన్న గోదుమపిండిని తినాలి. కొవ్వు ఎక్కువగా ఉన్న తీపి పదార్థాలను తినరాదు. సంప్రదాయబద్ధమైన స్వీట్లు అంటే బూరెలు తదితరాలు తినాలి.

శారీరక శ్రమ ఉత్తమమార్గం

శారీరక శ్రమను నిత్య జీవితంలో ఒక భాగం చేయాలి. అవకాశమున్నప్పుడు సైకిల్ తొక్కేందుకు ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రతిఒక్కరూ ఎవరి పనులు వారే చేసుకోవాలి. టీవీ చూసేటప్పుడు రిమోట్ సంస్కృతి విడనాడాలి. ప్రతి రోజూ వ్యాయామంలో మొదట యోగా అత్యుత్తమమైనది. తర్వాత సైకిల్ తొక్కడం, ఈత, డ్రిల్లు, నడక తదితరాలు వీలును బట్టి చేస్తే మంచిది. అవకాశమున్న వారు ఇంట్లో మొక్కలు, కాయగూరలు పెంచే కార్యక్రమం చేపట్టాలి. దీంతో శారీరక శ్రమ లభించడంతోపాటు మంచి కూరగాయల్ని కూడా తినవచ్చు.

మానసిక ఒత్తిడి ఒద్దు

పిల్లలు మంచి మార్కులు తెచ్చుకోవాలని తల్లిదండ్రులు ఒత్తిడి చేస్తుంటారు. దీంతో వారు మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ఇటీవల కాలంలో 20 నుంచి

30 ఏళ్ల మధ్య ఉన్న వారు కూడా సుగర్ వ్యాధికి గురవుతున్నారు. పెద్దవాళ్ల విషయానికొస్తే కుటుంబ అవసరాలకు సరిపడా డబ్బులు సంపాదించాలన్న ఉద్దేశంతో ఆదాయం పెరగడానికి విశ్రాంతి లేకుండా ఒత్తిడికి గురవుతున్నారు. ఆ ఒత్తిడిలో వారు ఎక్కువగా తినడంతో ఈ వ్యాధి సంభవిస్తుంది. ఒత్తిడిని తగ్గించుకుంటే సుగర్ వ్యాధి దరిచేరకుండా చేయొచ్చు. మనిషి ఎత్తును బట్టి వారి బరువును ఎప్పటికప్పుడు సరి చేసుకోవాలి. స్థూలకాయాన్ని తగ్గించుకుంటే ఈ వ్యాధి బారిన పడకుండా చూసుకోవచ్చు. అధిక బరువు అత్యంత ప్రమాదకరం. దీన్ని తగ్గించుకోవాలి. ఇలా కొన్ని జాగ్రత్తలు పాటిస్తే ఈ వ్యాధి వల్ల పెద్ద ప్రమాదమేమీ లేదు

ఆపద్బాంధవి..నర్సీపట్నం ఆసుపత్రి

ప్రజాశక్తి నర్సీపట్నం టౌన్

అనకాపల్లి జిల్లాలో ప్రధాన పట్టణం, ఏజెన్సీ ముఖద్వారమైన నర్సీపట్నం వైద్య పరంగా ఎంతో అభివృద్ధి సాధించింది. గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతంలోని 10 మండలాల ప్రజల వైద్య అవసరాలు తీర్చే విధంగా ఇక్కడి ఏరియా ఆసుపత్రిని తీర్చిదిద్దారు. నిత్యం వందలాది మంది అవుట్‌పేషెంట్, వందల సంఖ్యలో ఇన్‌పేషెంట్ సేవలు ఇక్కడ అందుతున్నాయి. నాలుగు అంతస్తుల్లో విశాలమైన వసతి, అత్యాధునిక వైద్యపరికరాలు, కార్డియాలజీ మినహా, మిగిలిన స్పెషలిస్ట్ వైద్యులు నిరంతర పర్యవేక్షణలో మెరుగైన వైద్యసేవలతో గ్రామీణ, ఏజెన్సీ ప్రాంత ప్రజలకు పెద్దదిక్కుగా ఉంది. రికార్డుస్థాయి ప్రసవాలతో సత్తా చాటిన ఈ ఆసుపత్రిలో గర్భిణులతోపాటు, నవజాత శిశువులకు, అంగవికలురు, డయాలసిస్ వంటి రోగులకు సేవలు అందిస్తూ మిన్నగా ఉంటోంది.

నర్సీపట్నంలో ప్రాంతీయ ఆసుపత్రి ఈ ప్రాంత ప్రజలతో పాటు సమీప ఏజెన్సీ గిరిజన రోగులకు పెద్దదిక్కుగా ఉంది. 150 పడకల గల ఈ ఆసుపత్రికి పది మండలాల నుంచి నిత్యం వందలాది మంది రోగులు వైద్యసేవలకు వస్తుంటారు. అవుట్ పేషెంట్ విభాగానికి రోజుకు సగటున 600 నుంచి 800 వరకు రోగులు వస్తున్నారు. ఆసుపత్రికి నాలుగు అంతస్తుల విశాలమైన భవనాన్ని నిర్మించి, అందులో అధునాతన వైద్యపరికరాలను సమకూర్చడంతోటు అవసరమైన అన్నివిభాగాల వైద్యనిపుణులను నియమించారు. దీంతో కార్పొరేట్ ఆసుపత్రిని మించిపోయేలా ఇక్కడ వైద్యసేవలు అందుతున్నాయంటే అతిశయోక్తి కాదు.

అధునాతన వైద్య పరికరాలతో

కిడ్నీ బాధితుల కోసం డయాలసిస్ వార్డు, అప్పుడే పుట్టిన బిడ్డకు కామెర్లు సోకితే తగిన వైద్యసేవలు అందించేందుకు ఐదు పడకలతో ఎస్ఎంసియు వార్డు, అంగవైకల్య లోపాలతో ఉన్న ఆరు నెలల నుంచి ఏడాది వయస్సు లోపున్న పిల్లలకు ఆర్‌బిఎస్‌కె బాలల సత్వర చికిత్స కేంద్రాన్ని ఇక్కడ ఏర్పాటు చేశారు. అంగవైకల్యంతో పుట్టిన పిల్లలకు లోపాలను సరిదిద్ది, వైకల్యం రూపుమాపేలా అవసరమైన వైద్యం అందించేందుకు ఇక్కడ అవసరమైన ఏర్పాట్లు, సౌకర్యాలున్నాయి. క్షయవ్యాధి రోగులకు ప్రత్యేక వార్డును ఏర్పాటుతో పాటు వీరి నుంచి సేకరించిన వ్యాధినిర్ధారణ నమూనాలను నిల్వ ఉంచే సౌకర్యం కూడా అందుబాటులో ఉంచారు.

కార్డియాలజీ మినహా అన్ని స్పెషలిస్ట్ వైద్యసేవలు

ఒక్క కార్డియాలజీ మినహా అన్ని వ్యాధులకు సంబంధించి వైద్యనిపుణులు, సిబ్బంది ఇక్కడ అందుబాటులో ఉన్నారు. గైనకాలజీ, ఇఎన్ఇ, డెంటల్, ఆర్థోపెడిక్, డెర్మటాలజీ, రేడియాలజీ, ఎనస్థీషియా ఇలా అన్ని విభాగాలకు సంబంధించిన వైద్యనిపుణులు, సిబ్బంది ఇక్కడ అందుబాటులో ఉన్నారు. ప్రస్తుతం 150 పడకలతో వైద్యసేవలు అందిస్తున్నప్పటికీ, ఇక్కడ అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ఇక్కడి వచ్చే రోగుల అవసరాలను బట్టి ఈ ఆసుపత్రి స్థాయిని 200 పడకల వరకు పెంచేందుకు అవకాశం కూడా ఉంది.

గ్రామీణ, ఏజెన్సీ ప్రాంత ప్రజలకు పెద్ద దిక్కు
అధునాతన వైద్య పరికరాలతో సేవలు

సగటున నెలకు 300 ప్రసవాలతో రికార్డు

ఒక ప్రాంతీయ ఆసుపత్రిలో నెలకు సగటున 300 వరకు ప్రసవాలు జరుగుతున్నాయంటే అదొక రికార్డుగానే చెప్పొచ్చు. ప్రస్తుతం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో అది జరుగుతోంది. వీటిలో దాదాపు 80 వరకు సిజేరియన్ ప్రసవాలు ఉంటాయి. ఇటు అల్లూరి జిల్లాతోపాటు అనకాపల్లి జిల్లా వాసులకు నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి వైద్యపరంగా తల్లిగా ఆదుకుంటోంది.

సిటీ స్కాన్ ఏర్పాటు అవసరం

వివిధ విభాగాల్లో అత్యున్నతస్థాయి వైద్యసేవలు అందుతున్న నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో కొన్ని సదుపాయాల కొరత ఉండనే ఉంది. వాటిలో ప్రధానమైనది సిటీ స్కాన్ ఏర్పాటు. రోడ్డు, ఇతరత్రా ప్రమాదాల సమయంలో క్షతగాత్రులను ఈ ఆసుపత్రికి తరలించే క్రమంలో గాయాల తీవ్రతను అంచనా వేసేందుకు సిటీ స్కాన్ అవసరమైతే ఉంది. తలకు దెబ్బ తగిలే పరిస్థితుల్లో గాయం తీవ్రతను నిర్ధారించేందుకు సిటీ స్కాన్ అవసరమని, అది లేకపోవడంతో రోగుల ప్రాణాలతో రిస్క్ చేయలేని పరిస్థితుల్లో అటువంటి క్షతగాత్రులను విశాఖ కెజిహెచ్, ఇతర పెద్దాసుపత్రులకు రిఫర్ చేస్తున్నారు. అక్కడే అసలైన సమస్య ఉంది. అత్యవసర పరిస్థితుల్లో దాదాపు వంద కిలోమీటర్ల దూరం రోగులను అంబులెన్స్‌లో వేరే ప్రాంత ఆసుపత్రికి తరలించడమంటే అది ప్రాణాలను గాల్లో పెట్టడమేనని స్థానికులు అంటున్నారు. ఇంత పెద్ద ఆసుపత్రికి సిటీస్కాన్ కూడా ఏర్పాటు చేస్తే పరిపూర్ణత చేకూరుతుందని స్థానికులు అంటున్నారు.

పేదలకు అండగా వైద్యసేవలు

వైద్యపరంగా నర్సీపట్నం ఏరియా ఆస్పత్రి పేదరోగులకు ఆరోగ్యప్రదాయినిగా ఉంటోంది. ఒకప్పుడు డయాలసిస్ చేయించుకోవాలంటే విశాఖపట్నం వెళ్లేందుకు వ్యయ ప్రయాసలతోపాటు రోగి శారీరకంగా, మానసికంగా ఎంతో ఇబ్బందులకు గురికావాల్సి వచ్చేది. చింతకాయల అయ్యన్నపాత్రుడు మంత్రిగా ఉన్న సయమంలో ఆయన చొరవ, కృషితో ఇక్కడ డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించారు. రక్తం నిల్వ కేంద్రాన్ని ఏర్పాటు చేసి, అవసరమైన వారికి రక్తం అందించే సదుపాయం కల్పించారు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితులు, ధరలు మోత వంటి ఇబ్బందుల్లో కుటుంబపోషణ భారమౌతున్న పరిస్థితుల్లో, అనారోగ్యం చేస్తే అవసరమైన వైద్యం చేయించుకునే స్థోమత లేని అనేక పేదరోగుల పాలిట ఆపద్బాంధవిగా నర్సీపట్నం ఏరియా ఆస్పత్రి అలరారుతుండడం విశేషం.

వందేళ్ల ఘన చరిత్ర ఆంధ్ర మెడికల్ కాలేజీ సొంతం

ఆంధ్ర మెడికల్ కళాశాల

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ

వైద్యరంగంలో కాకలు తీరిన డాక్టర్లు చదివింది విశాఖలోని ఈ కాలేజీలోనే. తెలుగు ప్రజల కోసం ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కాకముందే తెలుగు వారికోసం ప్రత్యేకంగా ఒక వైద్య కళాశాల ఏర్పాటు అయింది. అదే ఆంధ్ర వైద్య కళాశాల (ఎఎంసి). ఈ కళాశాలకు ఈ ఏడాది జులైతో వందేళ్లు పూర్తవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆంధ్ర వైద్య కళాశాల శతాబ్ది ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించాలని, సన్నాహాలు చేస్తున్నారు. శతాబ్ది ఉత్సవాలకు గుర్తింపుగా రూ. 45 కోట్లతో సెంచినరీ అకడమిక్ బ్లాక్‌ను అన్ని సౌకర్యాలతో నిర్మిస్తున్నారు. ఆంధ్ర వైద్య కళాశాలలో చదువుకొని ప్రపంచ నలుమూలల సేవలందిస్తున్న పూర్వ విద్యార్థులు, తమ కళాశాలకు వందేళ్లు పూర్తయిన సందర్భంగా బహుమతిగా సెంచినరీ అకాడమిక్ బ్లాక్ నిర్మిస్తున్నారు.

దేశంలోనే పురాతన వైద్య కళాశాలలో ఒకటైన ఆంధ్ర మెడికల్ కళాశాల చరిత్ర తెలుసుకోవాలంటే 120 సంవత్సరాలు వెనక్కు వెళ్ళాలి. మద్రాసు యూనివర్సిటీకి అనుబంధంగా పనిచేసిన ఈ వైద్య కళాశాలకు ముందుగా 'వైజాగపటం వైద్య కళాశాల' అని పేరు పెట్టారు. అప్పట్లో విశాఖపట్నాన్ని ఆంగ్లేయులు వైజాగపటం అని పిలిచేవారు. 1926లో ఆంధ్ర యూనివర్సిటీ ప్రారంభమైన తర్వాత వైజాగపటం వైద్య కళాశాల, ఎయుకి అనుబంధ కళాశాలగా మారింది. ఆ సమయంలో వైస్ చాన్సలర్‌గా ఉన్న సి.ఆర్ రెడ్డి దీని పేరును ఆంధ్రా మెడికల్ కాలేజీగా మార్చాలని మద్రాసు ప్రభుత్వాన్ని కోరడంతో, 1940లో పేరు మారుస్తూ గెజిట్ విడుదల చేశారు. ఆ తర్వాత నుంచి ఈ కళాశాల ఆంధ్రా మెడికల్ కాలేజీగా ప్రసిద్ధి చెందింది.

32 మంది విద్యార్థులతో ప్రారంభమైన ఈ మెడికల్ కళాశాల.... ప్రస్తుతం ఏటా 250 మంది వైద్య విద్యార్థులకు ప్రవేశాలు కల్పించే స్థాయికి చేరిందని ఆంధ్రా మెడికల్ కళాశాల పూర్వ విద్యార్థి, నెఫ్రాలజిస్ట్ డాక్టర్ రవి రాజ్ తెలిపారు.

ప్రారంభంలో మహిళల దరఖాస్తులు తిరస్కరణ

అనాటమీ, ఫిజియాలజీ, బయోలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్ విభాగాలతో ప్రారంభమైన ఈ కళాశాలలో తొలి సంవత్సరంలో 50 మంది విద్యార్థులకు అవకాశం కల్పిస్తే.... 32 మందే ప్రవేశాలు పొందారు. ఇందులో తెలుగు జిల్లాలకు చెందిన విద్యార్థులకే ప్రాధాన్యం ఇచ్చారు. ప్రవేశాలు పొందిన వారిలో తొలి ఏడాది 59 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎఎంసి రికార్డులు చెబుతున్నాయి. రెండో ఏడాది ఒక మహిళ దరఖాస్తు చేసుకున్నారు. కానీ ఉమెన్ కోసం ప్రత్యేక గదులు, బాత్రూం వంటి సదుపాయాలు లేకపోవడంతో ఆమె దరఖాస్తును తిరస్కరించారు. ఆ తర్వాత కూడా సౌకర్యాల లేమి కారణంగా,ఇక్కడ మహిళలకు ప్రవేశాలు కల్పించేవారు కాదని పూర్వ విద్యార్థిని డాక్టర్ రాధా కుమారి తెలిపారు.

1942లో మహిళలకు హాస్టల్ నిర్మాణం

1942లో 175 మందికి సరిపడే విధంగా, విద్యార్థుల కోసం ఉమెన్ హాస్టల్ నిర్మించారు. ప్రస్తుతం ఏటా ప్రవేశాలు పొందుతున్న వారిలో అబ్బాయిల కంటే అమ్మాయిలే అధికంగా ఉంటారని ఎఎంసి పూర్వ విద్యార్థిని, అనాటమీ విభాగంలో పనిచేస్తున్న డాక్టర్ సురేఖ తెలిపారు. 202 మందికి సరిపడే విధంగా బాయ్స్ హాస్టల్ కూడా ఆ తర్వాత అందుబాటులోకి వచ్చింది. ప్రస్తుతం ఎఎంసిలో ఉద్యోగులుగా ఉన్నవారిలో అనేకమంది ఇదే కాలేజీలో చదువుకున్న వారే కావటం విశేషం.

వందేళ్ళ ఉత్సవాలు జరుపుకుంటున్న ఈ కళాశాలలో, వైద్యరంగంలో ఎంతో పేరు ప్రఖ్యాతలు పొందిన డాక్టర్ కాకర్ల సుబ్బారావు, డాక్టర్ ఉలిమిరి రామలింగస్వామి, డాక్టర్ శ్రీపాద పినాకపాణి, డాక్టర్ వ్యాఘ్రే శ్వరుడు, డాక్టర్ బ్రహ్మయ్య శాస్త్రి, డాక్టర్ రాజా రామ్మోహన్ రెడ్డి, డాక్టర్ రామలింగస్వామి వంటి వైద్యులు చదువుకున్న చోటే తాము చదువుకోవటం, ఇక్కడే ఉద్యోగాలు పొందడం, ఇప్పుడు వందేళ్ళ సంబరాల్లో పాలు పంచుకోవడం చాలా సంతోషంగా ఉందని డాక్టర్ సురేఖ చెప్పారు. డాక్టర్ పినాకపాణి వంటి వారు వైద్యరంగంలోనే కాకుండా సంగీతంలో కూడా నిష్ణాతులుగా పేరుపొందారు.

అనాటమీ, బయో కెమిస్ట్రీ, కార్డియాలజీ.... ఇలా 34 విభాగాల్లో ఆంధ్రా మెడికల్ కాలేజీ ప్రస్తుతం వైద్య విద్యను అందిస్తోంది.

ఆంధ్రా మెడికల్ కళాశాల దేశవ్యాప్తంగా పేరు పొందిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.బుచ్చిరాజు తెలిపారు. అందుకే దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి, ఇక్కడ విద్యార్థులుగా ప్రవేశాలు పొందాలని తాపత్రయపడతారని తెలిపారు. ముఖ్యంగా ఈశాన్య రాష్ట్రాలు, పొరుగున ఉన్న తమిళనాడు, కేరళ రాజస్థాన్.. ఇలా అన్ని ప్రాంతాలకు చెందిన వైద్య విద్యార్థులు ఈ కళాశాలలో ఉన్నారని తెలిపారు. అందుకే దేశంలో ఆంధ్ర మెడికల్ కాలేజీకి విశిష్టత ఉందన్నారు. రూ. కోటి వ్యయంతో స్కిల్ ల్యాబ్‌ను నిర్మించినట్లు తెలిపారు. ఎంఆర్‌యు (మోడ్రన్ రీసెర్చ్ యూనిట్) ఆధ్వర్యాన ప్రస్తుతం 12 ప్రాజెక్టులపై పరిశోధనలు సాగుతున్నాయని చెప్పారు. ఇవి కాకుండా ఎన్ఎంసి ఆదేశాలకు అనుగుణంగా యూజీ, పీజీ స్థాయిలో కూడా పరిశోధనలు జరుగుతున్నాయన్నారు. ఎనస్తీషియా విభాగం ఆధ్వర్యాన ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన స్కిల్ ల్యాబ్‌లో పరికరాలు, మ్యాన్ కిన్స్, ఇతర వసతులు కల్పించినట్లు తెలిపారు. ఇక్కడ పీజీలకు కృత్రిమ అవయవాల ఆధారంగా, వివిధ అంశాలపై అవగాహన కల్పించవచ్చన్నారు.

శతాబ్ది ఉత్సవాలకు భారీ సన్నాహాలు
రూ.45 కోట్లతో సెంచినరీ అకాడమిక్ బ్లాక్ నిర్మాణం

ప్రారంభంలో 32, 2017 నాటికి 250

ప్రారంభంలో మెడికల్ స్కూల్ భవనంలో ప్రారంభమైన వైద్య కళాశాలకు క్రమంగా అనుబంధ బోధన ఆసుపత్రులు వచ్చాయి. తొలి రోజుల్లో ఈ కళాశాలకు అనుబంధంగా ఉన్న ఆరోగ్య కేంద్రం కింగ్ జార్జ్ ఆసుపత్రి (కెజిహెచ్)గా మారింది.132 పడకలతో ఏర్పాటైన కెజిహెచ్, ప్రస్తుతం 1600 పడకల ఆసుపత్రి స్థాయికి ఎదిగింది. విశాఖలో ఉన్న విక్టోరియా ఆసుపత్రి, మానసిక ఆరోగ్య వైద్యశాల, చాతి, అంటువ్యాధుల ఆసుపత్రి, ప్రాంతీయ కంటి ఆసుపత్రి, ఇఎన్‌టి ఆసుపత్రి వంటివి, ఆంధ్రా వైద్య కళాశాలకు అనుబంధ బోధనాసుపత్రులుగా వచ్చాయి. వీటన్నింటిలో 2500 వరకు పడకలు ఉన్నాయి.

1923లో 32 మంది విద్యార్థులతో ప్రారంభమైన వైద్య కళాశాల, 1990 సమయానికి 150 మందికి, 2017 నాటికి 250 మంది విద్యార్థులకు ప్రవేశాలు కల్పించే స్థాయికి పెరిగింది. ఇక్కడ అనాటమీ, ఫిజియాలజీ, ఫార్మా కాలేజీ, వంటి విభాగాలలో పురాతన మ్యూజియాలు ఉన్నాయి. అవయవ దానం చేయాలంటూ ఎఎంసి చాలా కాలంగా ప్రజల్లో అవగాహన తెచ్చే కార్యక్రమాలను విస్తృతంగా చేస్తోంది.

పూర్వ విద్యార్థుల' వందేళ్ల' కానుక

తొలి రోజుల్లో పెద్ద సౌకర్యాలు కూడా ఉండేవి కాదని పూర్వ విద్యార్థులు తెలిపారు. 1938 సమయంలో రూ.3కే హాస్టల్ అద్దె ఉండేదని, మెస్ చార్జీలు నెలకు రూ.18 ఉండేవని, తమకు పాఠాలు చెప్పిన ప్రొఫెసర్ చెప్పేవారిని డాక్టర్ రవిరాజ్ తెలిపారు. తాము చదువుకునే సమయానికి హాస్టల్ వసతి వంటివి ఏర్పడ్డాయని, ఇక్కడ చదువుకొని వైద్యరంగంలో ఎదిగిన తాము చదువుకున్న కళాశాలకు 100 ఏళ్ళు నిండుతున్న సందర్భంగా, ఒక భవనాన్ని నిర్మించి, ఆంధ్ర మెడికల్ కాలేజీకి బహుమతిగా అందించబోతున్నామని ఆయన చెప్పారు. భవన నిర్మాణాలు ప్రస్తుతం జరుగుతున్నాన్నారు. 1.2 ఎకరాల్లో కళాశాల సమీపంలోనే ఈ భవన నిర్మాణం జరుగుతుందన్నారు. అందులో స్టూడెంట్ సెంటర్, లెక్చర్ హాల్, లైబ్రరీ, రీడింగ్ రూమ్, రిక్రియేషన్ రూమ్, ఇండోర్ గేమ్స్ వంటి సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దీనికోసం పూర్వ విద్యార్థులంతా రూ.45 కోట్లను విరాళాలుగా వేసుకొని నిర్మిస్తున్నామన్నారు. ముఖ్యంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఎఎంసి పూర్వ విద్యార్థులు తమ కళాశాలకు ఏదో ఒకటి చేయాలనే తపనతో, వందేళ్ళ సందర్భంగా ఈ భవనాన్ని నిర్మించి కళాశాలకు అందిస్తున్నామన్నారు. దీని మెయింటినెన్స్ ఖర్చులను పూర్వ విద్యార్థుల సంఘమే చెల్లించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

ఆంధ్ర వైద్య కళాశాల గొప్పతనాన్ని చాటి చెప్పాలా శతాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు, పూర్వ విద్యార్థిని గైనకాలజిస్ట్ డాక్టర్ రాధాకుమారి చెప్పారు. పూర్వ విద్యార్థులు నిర్మించే భవనంలో ఏడాది పొడవునా విద్య, వైజ్ఞానిక కార్యక్రమాలు క్రమం తప్పకుండా చేపట్టేలా ఏర్పాట్లు చేస్తున్నామని ఆమె తెలిపారు.

రక్త, అవయవ దానాలు చేయాలి

చీడికాడ పిహెచ్‌సి డాక్టర్ సునీల్ కుమార్

డాక్టర్ వి.సునీల్‌కుమార్

ప్రజాశక్తి- చీడికాడ

రక్తదానం, అవయవం దానం చేయడం వల్ల ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చని, అందువల్ల రక్త, అవయవ దానాలు చేయాలని చీడికాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వి.సునీల్ కుమార్ పిలుపునిచ్చారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ... నేడు ప్రజలు గజిబిజి జీవితాన్ని గడుపుతున్న తరుణంలో నిత్యం ప్రయాణాలు చేస్తూ అనేక మంది ప్రమాదాలకు గురవుతున్న సంఘటనలు మన కళ్ళ ముందు కనిపిస్తున్నాయని తెలిపారు. అలాంటి సందర్భంలో క్షత గాత్రులకు రక్తం, అవయవాలు అవసరమవుతున్నాయని చెప్పారు. వారికి అవసరమైన రక్తం, అవయవాలు అందిస్తే వారికి మరో జన్మ ప్రసాదించినట్లుగా అవుతుందని పేర్కొన్నారు. కాబట్టి ప్రజలు మంచి మనసుతో ఆలోచించి రక్తదానాలు, అవయవ దానాలు చేయాలని డాక్టర్ సునీల్ కుమార్ కోరారు.

అందమైన చిరునవ్వుకు అసలైన చిరునామా 'వీ డెంటల్'

ప్రజాశక్తి - విశాఖపట్నం

ప్రపంచ స్థాయి దంత వైద్య విధానాలతో ఉత్తరాంధ్రలో అత్యుత్తమ దంత వైద్యం అందిస్తోంది.. వీ డెంటల్ హాస్పిటల్స్. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళంలలో అనతి కాలంలోనే దంత వైద్య సేవలు విస్తరింపజేసి ప్రజల మన్ననలు అందుకుంటోంది. దంత వైద్య రంగంలో 14 సంవత్సరాల విశేష అనుభవం కలిగిన కాస్మోటిక్ డెంటల్ సర్జన్ డాక్టర్ జాన్ మాడుగుల, ఇంప్లాంటాలజిస్ట్ డాక్టర్ అనిత మాడుగుల, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ కెఎంకె.రమేష్‌ల సారథ్యంలో నెలకొల్పిన వీ డెంటల్ సాధించిన విజయాలు అనేకమనే చెప్పాలి.

పూర్తి స్థాయి ప్రత్యేక నైపుణ్యం కలిగిన 20 మంది వైద్య బృందం వివిధ రకాల దంత చికిత్సలు అందిస్తున్నారు. నోటిలో పూర్తిగా పళ్ళు లేని వారికి సైతం బేసల్ ఇంప్లాంట్స్ ప్రక్రియ ద్వారా శాశ్వత దంతాల అమర్చడం వీ డెంటల్ ప్రత్యేకత. ఎత్తు పళ్ళు, వంకర పళ్ళు, పళ్ల మధ్య ఖాళీలు కలిగిన వారికి పంటి వరుసను ఆర్థో ట్రీట్మెంట్ ద్వారా అందంగా తీర్చిదిద్దడంలో నూరు శాతం ఫలితాలు సాధ్యమని హాస్పిటల్ ఎమ్‌డి డాక్టర్ జాన్ తెలిపారు. చిగుళ్ల సమస్యతో బాధ పడే వారికి లేజర్ ఫ్లాప్ ట్రీట్మెంట్ ద్వారా పూర్తిగా నయం చేయవచ్చన్నారు. దంత సంరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహించడంలో వీ డెంటల్ హాస్పిటల్ ప్రత్యేకతను సంతరిం చుకుంది.

వీ డెంటల్ హాస్పిటల్ అందిస్తున్న విశేష సేవలను గుర్తించి జెసిఐ సంస్థ పురస్కారం అందించింది.

సీజనల్ పశు వ్యాధులపై అప్రమత్తత

బాకూరు పశు వైద్యాధికారి డాక్టర్ కెవి.వరప్రసాద్

ప్రజాశక్తి -హుకుంపేట: పశువులకు సీజనల్‌గా వచ్చే వ్యాధుల పట్ల అవగాహన కలిగి, అప్రమత్తతతో తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందనిబాకూరు పశువైద్యాధికారి డాక్టర్ కెవి.వరప్రసాద్ అన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో పశువులకు సోకే వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించాలన్నారు. డాక్టర్స్‌డే సందర్భంగా పశువులకు వచ్చే వ్యాధులు, అవి రాకుండా తీసుకోవాల్సిన రెగ్యులర్ వ్యాక్సినేషన్, ఇతర జాగ్రత్తలు, నివారణ, నిర్మూలన చర్యలపై వివరించారు. వివరాలు ఆయన మాటల్లోనే...

డాక్టర్ కెవి.వరప్రసాద్

పశువులకు వర్షాకాలంలో సోకే వివిధ వ్యాధుల పట్ల రైతులు జాగ్రత్త వహించాలి. వర్షకాలంలో పశువులకు వచ్చే వ్యాధులు వల్ల వాటిలో పనిచేసే సామర్థ్యం తగ్గిపోవడంతోపాటు పాడి పశువులైతే పాల ఉత్పత్తి తగ్గిపోతుంది. నీరు కలుషితం కావడం వల్ల పశువులలో గొంతువాపు, జబ్బవాపు వంటి వ్యాధులు వర్షాకాలంలో ప్రధానంగా వస్తాయి. వర్షాలకు కొత్తగా మొలిచే పచ్చిక తినడం వల్ల ఈ వ్యాధులు సోకే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్త చర్యగా ప్రభుత్వ పశువుల ఆసుపత్రుల్లో లభించే వ్యాధి నివారణ టీకాలను రైతులు తమ పశువులకు వేయించుకోవాలి. పశువులు ఉంచే శాలలను శుభ్రంగా, నీరు చేరకుండ ఉంచాలి.పశుశాలలో పిడుదుల నివారణకు అవసరమయ్యే రసాయనాలు పశు వైద్యశాలలో అందుబాటులో ఉంటాయి. అన్ని పశువులకు నట్టాల నివారణ మందు తాగించాలి. వర్షాకాలంలో కొత్తనీటిని, కలుషిత నీటిని తాగడం వల్ల పశువులు నట్టల బారిన పడే ప్రమాదం ఎక్కువగా ఉంది. పశువులు వ్యాధి బారిన పడి అస్వస్థతగా ఉన్నప్పుడు , వెంటనే దగ్గరలో ఉన్న పశువైద్యశాలలో గాని లేదా రైతు భరోసా కేంద్రాల వద్ద ఉన్న వెటర్నరీ సిబ్బందినిగానీ సంప్రదించి తగు వైద్యం అందించాలి.

ఫ్యామిలీ ఫిజీషియన్‌తో ఇంటి వద్దే వైద్యం

- 14 రకాల వైద్య పరీక్షలు - డుంబ్రిగుడ పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ పాంగి రాంబాబు

ప్రజాశక్తి-డుంబ్రిగుడ : ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ఇంటి వద్దే 14 రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, అక్కడే మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు డుంబ్రిగుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పాంగి రాంబాబు తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆయన ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే...

ఫ్యామిటీ ఫిజీషియన్ కార్యక్రమం ద్వారా నెలలో పంచాయతీలో మూడు రోజులు, మండలానికి 26 రోజులు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నాం. వైద్య శిబిరంలో ఈసీజీ, బిపి, షుగర్, మలేరియా, టైఫాయిడ్, జాండీస్, యూరిన్ వంటి వైద్య పరీక్షలతో పాటు గర్భిణులకు ప్రత్యేకంగా టెస్టులు నిర్వహించడం జరుగుతోంది. మరో ఆరు రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తున్నాం. 69 రకాల మందులు అందుబాటులో ఉంటున్నాయి. వైద్య పరీక్షల్లో వచ్చిన రిజల్ట్ ఆధారంగా వెంటనే ట్రీట్మెంట్ అందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలి. ప్రస్తుతం ఏజెన్సీ ప్రాంతంలో ఎపిడమిక్ సీజన్ ప్రారంభం కానుండడంతో మలేరియా, డయేరియాతో పాటు అధికంగా వైరల్ జ్వరాలు వచ్చే అవకాశం ఉంది. వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నాం. వ్యాధులు వ్యాప్తి చెందే హైరిస్క్ గ్రామాలను గుర్తించి అక్కడ ఎసిఎం మలాథియన్ స్ప్రేయింగ్ చేయిస్తున్నాం. ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమం ద్వారా వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బందితో శానిటేషన్ పనులు చేయిస్తున్నాం.

ఎపిడమిక్ సీజన్‌లో ప్రజలు వ్యాధులకు గురికాకుండా ప్రతి ఒక్కరు తమ గృహ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. కాచి చల్లార్చిన నీటినే తాగాలి. నిల్వ ఉన్న భోజనం, ఇతర ఆహార పదార్థాలు తినకూడదు. నిల్వ ఉన్న పదార్థాలు తినడం వల్ల వ్యాధులకు గురయ్యే అవకాశం ఉంది. కాబట్టి ప్రతి ఒక్కరూ ఎపిడమిక్ సీజన్‌లో జాగ్రత్తలు తీసుకొని వ్యాధులకు గురి కాకుండా అప్రమత్తంగా ఉండాలి.